ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 153 పేజీలు: 12 వెల: 6.50

మేథా పాట్కర్‌కు ఐదేళ్ల జైలు, జరిమానా
4లో

పార్లమెంటు ఆవరణలో కూటమి ఎంపీల నిరసన

## తొలిరోజు 94% పెన్షన్ల పంపిణీ

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సోమవారం గంటన్నర పాటు నిలిచిపోయింది.నేటి నుంచి ఏపీలో పెంచిన సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమం పెనుమాకలో సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు.పెన్షన్ల పంపిణీ జరుగుతుండగా ఉన్నట్లుండి సర్వర్‌లో సాంకేతిక లోపం ఏర్పడింది. పెన్షనర్ల ఐరిస్, థంబ్ పడకపోవడంతో పంపిణీ నిలిచింది.ఈ లోపం ఎందుకు ఏర్పడిందనే అంశంపై ఆరా తీస్తున్నారు.సర్వర్‌లోపం ఏర్పడటానికి కారణాన్ని అన్వేషించారు.మొదట ఇందుకు పలు కారణాలను ఊహించారు.మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా! అనే విషయంలో అధికారులు ఆరా తీసారు.చివరికి సాంకేతిక లోపంగా గుర్తించారు.

ఇందుకు గంటన్నర వరకు సమయం పట్టింది.సాంకేతిక లోపాన్ని సరిదిద్ది ఈ సాయంత్రానికి కల్లా 61లక్షలమందికి పెన్షన్‌ను పంపిణీ చేసారు. మొత్తం 65లక్ష పైచిలుకు పెన్షన్ పంపిణీ దారులున్నారు. మిగిలిన నాలుగు లక్షల మందిపై లబ్దిదారులకు రేపు నెన్షన్‌ను అందిస్తారు. ముందే ప్రకటించినట్లు పెన్షన్ల పంపిణీ మంగళవారం కూడా కొనసాగుతుంది.





సోమవారం పెనుమాకలో లబ్ధిదారుకు పెన్షన్ అందిస్తున్న చంద్రబాబు, అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్, అధికారులు తదితరులు

# మీకు..నేనున్నాను

ప్రజలకు సిఎం చంద్రబాబు భరోసా
వారికి ఇక ఎలాంటి కష్టాలు రానివ్వనని హామీ
పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందించిన సిఎం చంద్రబాబు
నులకమంచంపై కూర్చొని వారిచ్చిన టీ తాగిన సిఎం

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** "నేనుండగా మీకు కష్టం రానివ్వను, ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటా,ఎన్నికల్లో గెలిచింది నేను కాదు,మీరు" అంటూ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం పెనుమాకలో ఇంటింటికి తిరుగుతూ స్వయంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి పెన్షన్లు అందించేందుకు.తమ బాగోగులు తెలుసుకునేందుకు నేరుగా తమ ఇంటికే తన కుమారుడు,మంత్రి లోకేష్‌తో కలిసిరావడంతో లబ్ది దారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్‌భరోసా కార్యక్రమం పండుగ వాతావరణంలో ఆరంభమైంది. 65లక్షల 18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్లు పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.మంగళగిరి నియోజకవర్గం పెనుమాక ఎస్టీకాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఆయన నేరుగా తమ కాలనీలోకి రావడం అక్కడి నివాశితులను ఆశ్చర్య చకితులను చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్,ఇతర అధికారులతో కలిపి పూరిగుడిసెలో ఉన్న లబ్దిదారు బాణావత్
>>2



లబ్ధిదారు ఇచ్చిన టీ తాగుతున్న చంద్రబాబు

## ఈ పెన్షన్ పండుగ చరిత్రాత్మకం

ఒకే నెలలో పింఛన్లకు రూ.4408 కోట్లు ఖర్చు చేస్తున్నాం: సిఎం

**అమరావతి,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ వచ్చిందని సిఎం నారా చంద్రబాబునాయుడు సంతోషం వ్యక్తంచేశారు.ఒకేనెలలో పెన్షన్లకు రూ. 4,408 కోట్లు ఖర్చుచేయటం చారిత్రాత్మకమని, ఇంత కంటే శుభదినం మరొకటిలేదని అన్నారు. సోమవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలోని ఎస్టీ కాలనీలో లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో
>>2

## వడివడిగా అమరావతి

గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరానికి రూ.70వేల కోట్ల నష్టం: సిఎం

**విజయవాడ, జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం వారి జీవన ప్రమాణాలు పెంపులో మొదటి అడుగుపడిందన్నారు.సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని మహానేత ఎన్టీఆర్ చెపారు. ఆయన స్పూర్తితో మా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మహిళల మీద అత్యాచారాలకు పాల్పడే వారికి ఇదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.గత ప్రభుత్వ అయిదేళ్ళు ప్రజలను అణచివేయాలని చేసింది. చివరికి ప్రజలే ఆ ప్రభుత్వాన్ని తరిమికొట్టారు. మా ప్రభుత్వంలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. పెనుమాకలో ఫించన్లు పంపిణీని ప్రారంభించిన అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులు, అబ్దిదారులతో ఆయన మాట్లాడారు.కొత్త ప్రభుత్వంలో మొదటగా ఫించన్లు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు.రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు.ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్ళాలన్నారు.రెండున్నర నుంచి మూడేళ్ళలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు.ఇందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు.కీలక కార్యాచరణ చేపట్టామన్నారు. రాజధాని పునర్మిణాం కూడా మనకు ఒక పెద్ద సవాలు లాంటిది. ఇం
>>2

# 100% గ్రామాలకు రక్షితమంచినీరు అందిస్తాం



సోమవారం గొల్లప్రోలులో ఎన్టీఆర్‌భరోసా పింఛన్ల చెక్కును ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

పంచాయితీరాజ్‌లో అప్పులు చూసి జీతం వద్దని చెప్పేశా..
కాకినాడ మాఫియా స్వరూపం బయటపడుతోంది
గొల్లప్రోలులో పింఛన్లు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి.. ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను.. ప్రజలంతా జనసేనను వందశాతం విశ్వసించారు. వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే.. ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇప్పుడు పాలనలోనూ అదే బలమైన సంకల్పాన్ని చేసుకుంటున్నాను.. వంద దశాతం గ్రామాలకు పూర్తిస్థాయి రక్షిత మంచినీటి పథకం అమలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయాలి.. ప్రతీ గ్రామం గొంతు తడవాలి .. ప్రతీ ఇంటికి లోటు లేకుండా నీరు అందాలి.. కాలుష్యపు నీరు లేకుండా ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి అన్నదే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. మొన్నటి వరకు ఎన్నికల సమయంలో విమర్శలు, ప్రతి విమర్శలు అయిపోయాయి. ఇప్పుడు పూర్తిగా పాలన పరమైన సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసిందనీ, వాటిని గాడిలో పెట్టేందుకు పూర్తిస్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రూ.3వేల పింఛనును రూ.4వేలకు పెంచి ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీమేరకు గత మూడు నెలలకు సంబంధించిన రూ.3వేలు కలిపి మొత్తంగా రూ.7వేలు పింఛను పంపిణీ చేశారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు మేడిశెట్టి నాగమణికి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాధక బాధకాలు తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడారు. నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు వేలవేల ధన్యవాదాలు. గెలవగానే పెద్ద ఊరేగింపు నిర్వహించాలని చాలా మంది చెప్పారు. అయితే నియోజకవర్గానికి ఏదైనా మేలు కలిగించే విషయంతోనే వారి ముందుకు వచ్చి కృతజ్ఞతలు చెప్పుకోవాలని తలంపుతో ఈరోజు పింఛన్ల పంపిణీ
>>2



## పెన్షన్ల పంపిణి అతి పెద్ద విజయం

సమాచార మంత్రి పార్థసారథి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై1:** రాష్ట్రంలో దిగ్విజయంగా సాగిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా అందరూ భావిస్తున్నారని సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి డాక్టర్ కొలుసు పార్థసారధి వెల్లడించారు. సోమవారం విజయవాడ తాడిగడప లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ పెన్షన్ల పంపిణీ ప్రక్రియపై మంత్రి మాట్లాడారు. దాదాపు రాష్ట్రంలో 61.76లక్షల మందికి ఎన్నడూ లేనివిధంగా ఒకే రోజు 12గంటల సమయంలో దాదాపు రూ. 4,170 కోట్లు పెన్షన్లుగా పంపిణీ చేశామని మంత్రి తెలిపారు.ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఒక రికార్డు అనిపేర్కొన్నారు. ఉదయం 6గంటల
>>2

# 4న హస్తినకు సిఎం


కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల, మరికొందరితో భేటీ అయ్యేఅవకాశం

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జులై4న ఢిల్లీకి వెళ్ళనున్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు.చంద్రబాబు అక్కడ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలతో సమావేశం అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్రం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు.కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి గతంలో రావాల్సిన నిధులు, కొత్తగా తెచ్చుకోవాల్సిన పథకాలపై నిర్మలా సీతారామన్‌తో చర్చించే అవకాశం ఉంది.గత ప్రభుత్వం తీసుకున్న రుణాలు నుంచి తేరుకొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన మద్దతును కోరడంతో పాటు రాష్ట్రానికి విరివిగా నిధులు అందించి అమరావతి.పోలవరం నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరనున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా సీఎంగా తొలిసారి ఢిల్లీ వెళ్తున్నందున ప్రధాని నరేంద్రమోడీని సైతం కలిసే అవకాశం ఉందంటున్నారు.ఆయన అప్పాయింట్‌మెంట్‌కు చంద్రబాబు ఇప్పటికి తమ పార్లమెంటరీ పార్టీ నేత ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమికి చెందిన కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మలతో సీఎం చంద్రాబు బేటీ కావడంతో పాటు వారితో కలిసి ప్రధాని నరేంద్రమోడీని కలిసే అవకాశం ఉందుంటున్నారు. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌పై కసరత్తు కొనసాగుతుంది.శాఖల వారిగా సమీక్షలు,వివిధ రంగాల నిపుణులు ద్వారా బడ్జెట్ కేటాయింపు అంశాలపై చర్చలు జరుగుతొన్న నేపథ్యంలో చంద్రబాబు పర్యటనకు కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పోలవరానికి సంబంధించి అంతర్జాతీయ నిపుణులు పరిశీలించి రెండు రోజుల్లో నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబు, కేంద్రానికి సమర్పించే అవకాశం ఉంది.చంద్రబాబు ఇటీవల పోలవరంపై శ్వేత్రం విడుదల చేసారు.ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తదుపరి కార్యచరణ ఎలా ఉండాలనే విషయంపై కేంద్ర జలశక్తి అధికారులతోను చర్చించే అవకాశం ఉందంటున్నారు. గత ప్రభుత్వ అలసత్వం వలన గత ప్రభుత్వం డయాఫ్రమ్‌వాల్ దెబ్బతింటే రెండేళ్ళ వరకు గుర్తించక లేకపోయిందని పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేత పత్రం విడుదల చేసే సందర్భంలో చంద్రబాబు అభియోగించారు. డయాఫ్రమ్ నిర్మాణానికి రూ.990కోట్లు అవుతుందన్నారు.రిపేర్లు చేసిన ఎంత వరకు ఆగుతుందో చెప్పలేమన్నారు.ఇప్పటికే రిపేర్లు చేసినా సీఫేజ్ ఎంతపోతుందో చెప్పలేక పోతున్నామన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు
>>2

# 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

విభజన సమస్యలపై చర్చిద్దామని తెలంగాణ సిఎం రేవంత్‌కు సిఎం చంద్రబాబు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం లేఖ రాశారు. రాష్ట్ర విభజన అంశాలపై ఈ లేఖ రాశారు. ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన సమస్యలను పరిష్కారించుకుందామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు ఈనెల 6న మధ్యాహ్నం హైదరాబాద్‌లో సమావేశమవుదామని ప్రతిపాదన చేశారు. పరస్పర సహకారం తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయని, పలు అంశాలు పరిష్కారం కాలేదని చంద్ర బాబు పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారం అవుతాయని ఏపీ సిఎం ఆ లేఖలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఉమ్మడి అంశాల సామరస్య పరిష్కారానికి ఎదురు చూసున్నట్లు లేఖలో వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను ఆ లేఖలో ప్రస్తావించారు. ఇచ్చిన విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిదన్నారు.పరస్పర సహకారం
>>2



# ప్రధానికి మీరు తలవంచడమా?

స్పీకర్‌ను ప్రశ్నించిన రాహుల్

## లేదు..గౌరవించా

రాహుల్‌కు జవాబిచ్చిన స్పీకర్ ఓంబిర్లా

లోక్‌సభలో స్పీకర్, ప్రతిపక్షనేత మధ్య ఆసక్తికర సంవాదం



**న్యూఢిల్లీ, జులై 1:** ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచినట్లు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ స్పీకర్ ఎన్నిక జరిగిన రోజున ఆ ఘటన జరిగినట్లు చెప్పారు. పోడియం వద్ద షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో మోడీ ముందు బిర్లా తలవంచినట్లు రాహుల్ ఆరోపించారు. కానీ తాను షేక్ హ్యాండ్ ఇచ్చిన సమయంలో బిర్లా నిటారుగా నిలుచున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, స్పీకర్ ఓం బిర్లా మధ్య లోక్‌సభలో వాగ్వాదం జరిగింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడారు. ప్రధాని మోడీ ముందు స్పీకర్ ఓంబిర్లా తలవంచి నమస్కరించినట్లు రాహుల్ ఆరోపించారు. దానికి స్పీకర్ ఓం బిర్లా బదులిస్తూ పెద్దలను గౌరవించే సంస్కృతిని తాను పాటిస్తున్నట్లు తెలిపారు. 18వ లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నుకున్న సమయంలో.. ప్రధాని మోడీతో కలిసి తాను కూడా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లానని, షేక్‌హ్యాండ్ ఇస్తున్న సమయంలో తాను ఓ విషయాన్ని గమనించినట్లు రాహుల్ తెలిపారు. తాను చేయి ఇచ్చి షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు నిటారుగా నిలబడ్డారని, కానీ ప్రధాని మోడీ షేక్‌హ్యాండ్ ఇచ్చినప్పుడు మీరు ఆయన ముందు తలవంచారని రాహుల్ ఆరోపించారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఓం బిర్లా స్పందించారు.పెద్దలను గౌరవించాలన్న సంప్రదయాన్ని తాను పాటిస్తున్నట్లు బిర్లా పేర్కొన్నారు. ప్రధాని మోడీ.. సభా నేత అని, సంస్కృతీ సంప్రదాయాల ప్రకారంతో పాటు వ్యక్తిగతంగా.. పెద్దలను గౌరవించడం తన ఉద్దేశం అని, సమ ఉజ్జీలను సమానంగా చూస్తానని, అదే తాను నేర్చుకున్నట్లు బిర్లా తెలిపారు. చైర్‌లో ఉండి కూడా ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, పెద్దల ముందు తలవంచడం తన సంస్కృతి అని, అవసరం అయితే వారి పాదాలను తాక నున్నట్లు కూడా బిర్లా వెల్లడించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ సభలో స్పీకర్ కన్నా ఎవరూ పెద్ద కాదు అని, ఆయన ముందు అందరూ తల వంచాలన్నారు. నేను మీ ముందు తల వంచుతానని, యావత్ ప్రతిపక్షం కూడా అలాగే చేస్తుందని రాహుల్ పేర్కొన్నారు. స్పీకరే కస్టోడియన్ అని, ఆయన మాటే లోక్‌సభలో తుది అంశమన్నారు. లోక్‌సభ సభ్యులుగా తాము స్పీకర్ సేవలో ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మీరు ఏం చెప్పినా వింటామని,కానీ సభలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాహుల్ కోరారు. తొలుత రాహుల్ తన ప్రసంగంలో మాట్లాడుతూ శివుడి ఫొటోను చూపించారు. అయితే రూల్స్ ప్రకారం ఫొటోలను చూపించడం కుదరదు అని స్పీకర్ పేర్కొన్నారు.



సోమవారం పెనుమాక గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

# మీకు..నేనున్నాను

>> పాములు నాయక్ ఇంటికి వెళ్ళారు. పాములు నాయక్‌కు వృద్ధాప్య.ఆయన కుమార్తె ఇస్లావతి బాయికి వితంతు,భార్య సీతాబాయికి రాజధానిలో భూమిలేని పేదలకు ఇచ్చే పెన్షన్ లభిస్తుంది.వారు ముగ్గురు లబ్దిదారులకు స్వయంగా ఫించను అందజేసారు.లబ్దిదారుల కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు.వారి స్దితిగతులు తెలుసుకుని తీవ్రంగా చలించారు. నవారు మంచెంపైనే ఆయన కూర్చుని,వారిచ్చిన టీని ఎంతో ఆత్రతగా తాగారు. అయిదేళ్ళ మీరు ఎన్ని కష్టాలు అనుభవించారో,స్వయంగా చూస్తున్నానంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఇక మీకు సమస్యలుంవడవు., మీకు ఇల్లు నిర్మించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వారికి చెప్పారు.కొందరు పేదరికంలోనే పుట్టి అందులోనే చనిపోతున్నారు.వారి జీవితాలు మారాలన్నారు.దానికి ఏం చేయాలో అనే అంశంపై ఆలోచన చేస్తానన్నారు.పిల్లల్ని బాగా చదివిస్తే మీ జీవితాలు బాగుపడతాయన్నారు. ఇస్లావతి బాయి పిల్లలను చదువుకోవాలని చంద్రబాబు సూచించారు.వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.నేను మీ జీవితాల్లో వెలుగులు నింపడానికే ఉన్నానన్నారు.మీరు నాతో అన్ని విషయాలు చెప్పుకొండి,లోకేష్ ప్రజాదర్బర్‌లో అన్ని విషయాలు తెలియజేయండన్నారు.నేను సామాన్యగానే ఉంటాను.మీరు నన్ను కలుసుకోవచ్చు.తనతో ఉన్న అధికారుతో ఆయన ఎస్టీ కాలనీ వెంటనే అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇక కూటమి ప్రభుత్వం ఫించన్ల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదన్న ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది.తొలి రోజే 100శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు కార్యచరణ పూర్తి చేసారు. మొదటి రోజే 100శాతం పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఒక్కో సచివాలయ ఉద్యోగి 50 మంది పింఛనుదారులను కేటాయించారు.కొన్ని చోట్ల అంగన్‌వాడీ, ఆశా సిబ్బందిని వినియోగిస్తున్నారు.తొలిరోజు ఎవ్వరైనా పెన్షన్ తీసుకోక పోతేవారు రెండవ రోజు తీసుకునేలా ఏర్పాట్లు చేసింది.సీఎం చంద్రబాబు పెనుమాకకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు స్వయంగా రావడం ఆ గ్రామస్తులను ఉత్సాహపరిచింది.వారు ఆయనతో ఎంతో సన్నిహితంగా మెసులుతూ తమ గోడు విన్పించుకున్నారు.సీఎం చంద్రబాబు వారితో చాలా సామాన్యంగా ఉంటూ,వారి మాటలు వింటూ ముందుకు సాగారు.సీఎం చంద్రబాబు రక్షణ సిబ్బంది ప్రజల విషయంలో చాలా సమన్వయంతో ,సమయస్పూర్తితో వ్యవహరించింది.

## పెన్షనర్ కాళ్లు కడిగిన మంత్రి రామానాయుడు

**ప్రభాతవార్త: పాలకొల్లు (నరసాపురం):** రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పెన్షన్ల పంపిణీని తన నియోజకవర్గంలో నిజంగా పెద్ద పండుగలాగా జరిపారు. పాలకొల్లు నియోజక వర్గంలో అడివిపాలెం గ్రామంలో మహిళ పెన్సనర్ కాళ్ళుకడిగి ఆమెకు రూ.7వేలు పెన్సన్ అందజేసారు.పలువురు దివ్యాంగులకు ఆయన రూ.15వేలు పెన్సన్ పంపిణీ చేసారు పాలకొల్లు నియోజకవర్గంలో మొత్తం పెన్సన్ దారులకు పెన్సన్ పంపిణి చేయడం జరిగిందన్నారు.

ఎన్‌టిఆర్‌భరోసా పెన్సన్ క్రింద జిల్లాలో 2,32,885 మందికి రూ.97.69కోట్లు ఇంటింటికి వెళ్ళి ఇవ్వడం జరిగిందన్నారు.

# చరిత్రాత్మకం

>>సిఎం పాల్గొన్నారు. ఎస్టీవాడలోనే తిరిగి స్థానిక యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులు, ప్రజలతో సిఎం చంద్రబాబు ముచ్చటించారు.

**ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయనిర్ణేతలు:** 'మీ అందరి దయ, ఆశీస్సులతో 4వసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేశానని సిఎం చంద్రబాబు అన్నారు. టిడిపిని ఆదరించిన గ్రామంలో పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మంగళగిరిలో గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి చెందారని, అయినా పట్టువదలకుండా మళ్లీ ఇదే నియోజకవర్గంలో పట్టు సాదించి మీ అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. గాజువాక, భీమిలి తర్వాత భారీ మోజరిటీ వచ్చిన నియోజకవర్గం మంగళగిరి అని అన్నారు. మిమ్మలినన గౌరవించే బాధ్యత మాపై ఉందన్నారు తాను 10 ఎన్నికలు చూశానని, ఎపుడూ చూడని విజయం మాకు దక్కిందన్నారు. గత ఐదేళ్లలో ఇలా సంతోషంగా కూర్చుని మాట్లాడుకుంది ఒక్క రోజు కూడా లేదన్నారు. పోలీసులు ఎపుడు గోడ దూకివస్తారో, భయంకర వాతావరణంలో ప్రజలు, నాయకులు బతికారని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు ప్రజలే అని అన్నారు. ఐదేళ్లు అణచివేతకు గురయ్యారని అన్నారు. అలాంటి వేల మంది తనను కలవటానికి వస్తున్నారని అన్నారు. నాకు సమస్యలు చెప్పుకోవటానికి వస్తున్నారని అన్నారు. ప్రజలకు మాపై చాలా ఆశలు ఉన్నాయని తెలిపారు. కానీ అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవని అన్నారు. రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో అర్థం కావటం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే భయపడుతున్నారని చంద్రబాబు ప్రజలకు తెలిపారు. ఐదేళ్ల వికృత చేష్టలతో రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీశారన్నారు. గత సిఎం ఎక్కడికి వెళ్లినా పరదాలు కట్టుకుని వెళ్లారని, మురికి కాల్వ కూడా కనబడకుండా తెరలు కట్టారన్నారు. సమస్యలు దాస్తే దాగవని చెప్పారు.

# వడివడిగా అమరావతి

>>దుకు ప్రజా సహకారం ఎంతో అవసరం ఉందన్నారు.ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్ళలో వ్యూహాత్మకంగా,వడి.వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి.భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి,ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది.గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారుల,సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్ళ నీటిలో నానుతున్నాయి.ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి.ఈ అయిదేళ్ళఓ వీటిని పూర్తయేలా చూడాలన్నారు.ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు,గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్ళీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు.

సీఎం వస్తున్నాడంటే హడావిడి వద్దు, పరదాలు కట్టొద్దు అని సూచించారు.పరదాలు కడితే,కట్టిన అధికారికి సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు.షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి నేను సిద్దంగా ఉన్నా,రాబోయేది చంద్రబాబు 4.0 పాలన, 95 సీబీఎన్ చూస్తారన్నారు.దానికి నేను సిద్దంగా ఉన్నా ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నాను. ఇక స్పీడ్ పెంచాలన్నారు.ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని గుర్తు పెట్టుకోవాలన్నారు. నువ్వు కుడా అప్పట్లో కుర్రాడివి,నీకు కుడా ఐడియా లేదు.అప్పట్లో హైదారాబాద్ నుంచి బయలుదేరుతున్నామంటే రాష్ట్రం మొత్తం రెడ్ అలర్ట్‌గా ఉండేదన్నారు.ఇప్పుడు అంతలా ఉండదు,కానీ తప్పు చేస్తే మాత్రం ఎవర్ని వదిలిపెట్టను. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరు దీన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు.సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ నడుమ సంభాషణ సరదా.,సరదాగా ప్రజలను నవ్విస్తూ సాగింది.నేను ముందే చెప్పాను, ఏపీలో ప్రజలకు పాలనా స్వేచ్ఛ ఉంటుందన్నారు.ఇందుకు మీకో విషయం చెబుతాను. పోలవరంపై మనంఒ శ్వేత పత్రం విడుదల చేసామన్నారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతుండగానే ఓ మహిళ ఆయనను ప్రశ్నించింది. పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసారు. పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేదని ఆమె ఆయనను అడిగింది,అందుకు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు గురించి ప్రజలంతా తెలుసుకోవా లన్నారు,చాలా మంచి ప్రశ్న వేసావన్నారు. ఓ దుర్మార్గుడు తన దుర్మార్గపు ఆలోచనలతో నిపుణులు చెప్పిన మాటలను పెడచెవిన పెట్టి పనిచేస్తే ఎలా ఉంటుందనే దానికి నిదర్శనంగా పోలవరం ప్రాజెక్టు మిగిలిపోయిందన్నారు.గత ప్రభుత్వం నిర్వాకరంతో ప్రాజెక్టుకు జరిగిన నష్టం ఇప్పటి వరకు రూ.70వేల కోట్లుగా నిపుణులు లెక్కించారని తెలిపారు.ఇది రూ. లక్షకోట్లు చేరినా ఆశ్చర్యం లేదన్నారు.పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏం చేయాలో తమకే అర్దం కావడం లేదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏం చేయాలనే దానిపై అమెరికా,కెనడా ఇంజినీర్లును రప్పించి వారితో చర్చిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు కచ్చితంగా తమ ప్రభుత్వం నిర్మించి తీరుతుందన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:01/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 469280
2nd Prize Rs.7000/- 73728
3rd Prize Rs.3500/-
20357 29609 33697 50922 56463
67028 70245 81052 93074 96461
4th Prize Rs.200/-
0667 1136 2028 2960 3430
3574 7578 8593 8625 9735
5th Prize Rs.100/-
0525 0829 1451 1780 5483
5574 5578 7089 7845 9106
6th Prize Rs.50/-
012 022 050 051 095
383 589 693 796 996

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 775291
2nd Prize Rs.7000/- 09030
3rd Prize Rs.3500/-
02183 28815 35249 46725 52746
86260 93213 95962 97519 98630
4th Prize Rs.200/-
0534 0553 4193 4583 4784
5680 7435 7604 8489 9863
5th Prize Rs.100/-
0777 1257 1659 1698 2168
5621 6611 6683 7308 9327
6th Prize Rs.50/-
068 161 380 522 530
639 882 909 953 984

DrawDate on:01/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 982643
2nd Prize Rs.7000/- 67321
3rd Prize Rs.3500/-
00571 01274 11802 19334 43726
45790 53631 64507 78994 89970
4th Prize Rs.200/-
0842 1917 2343 2571 5943
6583 7695 8560 9395 9595
5th Prize Rs.100/-
1003 1191 2068 2414 3120
3289 5635 7572 7957 8547
6th Prize Rs.50/-
035 305 335 380 456
465 484 687 852 897

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 546608
2nd Prize Rs.7000/- 38420
3rd Prize Rs.3500/-
18693 20096 22893 33051 43161
45171 57599 58271 74846 80353
4th Prize Rs.200/-
0049 0365 0466 0760 1727
5054 6538 6898 7462 9274
5th Prize Rs.100/-
0141 0622 2059 5387 5892
7347 8190 8468 9223 9888
6th Prize Rs.50/-
136 140 303 376 379
469 501 653 912 935

DrawDate on:01/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 929203
2nd Prize Rs.7000/- 31581
3rd Prize Rs.3500/-
18411 31225 42814 53412 64166
64686 75641 86193 86530 97440
4th Prize Rs.200/-
1464 2117 2158 4232 4564
6065 6493 7327 7860 9332
5th Prize Rs.100/-
0386 0579 1101 2048 3071
4089 4249 5799 8401 9376
6th Prize Rs.50/-
037 074 176 270 278
488 492 640 700 987

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 139174
2nd Prize Rs.7000/- 74202
3rd Prize Rs.3500/-
17546 28707 39528 41533 52364
63233 74321 85231 85820 96821
4th Prize Rs.200/-
0535 0643 3037 3164 3304
4127 5031 5091 5897 6607
5th Prize Rs.100/-
3043 3432 3860 4149 4189
4810 5245 5550 6759 9760
6th Prize Rs.50/-
428 558 617 624 777
880 932 957 969 977

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:01/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- ND 821783
2nd Prize Rs.1000000/- 177544
3rd Prize Rs.7000/- 58194
4th Prize Rs.3500/-
02254 20956 27392 63115 63582
70827 72445 77062 88835 96677
5th Prize Rs.200/-
1893 2004 3434 3870 4490
5620 6420 6545 7524 8905
6th Prize Rs.100/-
0035 0686 0911 2335 5022
7881 8371 9253 9295 9714
7th Prize Rs.50/-
000 060 162 275 314
501 688 841 939 988
8st Prize Rs.100000/- 821783
9st Prize Rs. 50000/- 21783
10st Prize Rs. 30000/- 1783
11st Prize Rs. 1000/- 783
12st Prize Rs. 100/- 83
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SE 119904
2nd Prize Rs.1000000/- 358897
3rd Prize Rs.7000/- 85194
4th Prize Rs.3500/-
04644 25645 40854 47879 63877
64365 70731 71005 77492 82087
5th Prize Rs.200/-
0379 1045 1049 1269 4622
5998 7440 7541 8869 9025
6th Prize Rs.100/-
1163 2022 3036 3445 3501
4670 7403 7849 8236 8665
7th Prize Rs.50/-
119 317 410 447 652
703 816 820 821 961
8st Prize Rs.100000/- 119904
9st Prize Rs. 50000/- 19904
10st Prize Rs. 30000/- 9904
11st Prize Rs. 1000/- 904
12st Prize Rs. 100/- 04
13st Prize Rs. 10/- 4

DrawDate on:01/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KB 233533
2nd Prize Rs.1000000/- 825615
3rd Prize Rs.7000/- 75841
4th Prize Rs.3500/-
06094 06333 08529 14676 16556
20120 25515 30722 92711 99209
5th Prize Rs.200/-
0121 0866 1063 1217 1352
2232 2308 3697 4137 4191
6th Prize Rs.100/-
0219 1836 2304 2632 4868
5437 6305 6361 6558 8581
7th Prize Rs.50/-
176 344 345 444 679
746 782 840 902 920
8st Prize Rs.100000/- 233533
9st Prize Rs. 50000/- 33533
10st Prize Rs. 30000/- 3533
11st Prize Rs. 1000/- 533
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TE 935800
2nd Prize Rs.1000000/- 273773
3rd Prize Rs.7000/- 63673
4th Prize Rs.3500/-
12158 16002 27552 43404 48975
52480 61503 66990 68343 76991
5th Prize Rs.200/-
1088 1846 2070 2554 3600
5423 5777 6399 8831 9416
6th Prize Rs.100/-
0431 0555 0781 0836 1068
1534 2501 4480 6453 9980
7th Prize Rs.50/-
047 181 260 279 283
303 505 752 802 971
8st Prize Rs.100000/- 935800
9st Prize Rs. 50000/- 35800
10st Prize Rs. 30000/- 5800
11st Prize Rs. 1000/- 800
12st Prize Rs. 100/- 00
13st Prize Rs. 10/- 0

DrawDate on:01/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 259194
2nd Prize Rs.1000000/- 762396
3rd Prize Rs.7000/- 42132
4th Prize Rs.3500/-
07117 09492 20915 29723 34399
42959 74450 76784 84701 84717
5th Prize Rs.200/-
0975 1812 3089 3090 3880
4133 4654 5168 6223 9705
6th Prize Rs.100/-
0103 1406 3699 4457 5774
6400 6826 7244 8581 9450
7th Prize Rs.50/-
035 186 334 355 514
625 636 724 891 944
8st Prize Rs.100000/- 259194
9st Prize Rs. 50000/- 59194
10st Prize Rs. 30000/- 9194
11st Prize Rs. 1000/- 194
12st Prize Rs. 100/- 94
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- CG 063818
2nd Prize Rs.1000000/- 653672
3rd Prize Rs.7000/- 45632
4th Prize Rs.3500/-
11232 31518 41848 55364 78800
79878 80671 82043 89492 98602
5th Prize Rs.200/-
0473 2017 4342 5094 6380
6819 7222 7751 8980 9267
6th Prize Rs.100/-
0130 0834 1012 1265 3660
6305 7735 7935 8596 9104
7th Prize Rs.50/-
328 335 407 568 631
752 861 891 911 961
8st Prize Rs.100000/- 063818
9st Prize Rs. 50000/- 63818
10st Prize Rs. 30000/- 3818
11st Prize Rs. 1000/- 818
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

## నన్ను బహిష్కరించినందుకు భారీమూల్యం చెల్లించుకున్న బిజెపి

**టిఎంసి ఎంపి మహువా మొయిత్రా**

**న్యూఢిల్లీ, జులై 1:** పార్లమెంటులోప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే అభియోగాలపై తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను గత లోక్‌సభలో బహిష్కరణకు గురయిన సంగతి తెలిసిందే. మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి సభలో ప్రవేశించిన ఆమె నాటి విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపిపై విరుచుకుపడ్డారు. తన గొంతును అణిచివేసినందుకు ఆపార్టీ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఎంపి మహువా మొయిత్రా సోమవారం స్పందించారు. గత లోక్‌సభలో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, నా గళాన్ని అణిచివేసేందుకే అధికారపార్టీప్రయత్నించిందని, సభ్యత్వాన్ని రద్దుచేసి బహిష్కరణవేటు వేయించిందని కానీ ఒక ఎంపిని అణగదొక్కినందుకు బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందని వారికిప్రజలు సరైన సమాధానం ఇచ్చారన్నారు.ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన 63 మంది ఎంపిలను ప్రజలు ఇంటికి పంపించారని దుయ్యబట్టారు. ప్రస్తుత ప్రభుత్వంలో బిజెపికి స్పష్టమైన మెజార్టీలేదని మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థిత తలెత్తిందని ఎద్దేవాచేసారు. ఏదో ఒకరోజు సంకీర్ణ ప్రభుత్వం కూలిపోతుందని మహువా జోస్యం చెప్పారు. లోక్‌సభలోప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందానినుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్‌నుంచి యాక్సెస్ చేసారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తుచేపట్టిన ఎథిక్స్ కమిటీ మహువా మొయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదుచేసిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబే న్యాయవాది జై అనంత్ దెహ్రాయ్‌ను కమిటీ విచారించింది.



సోమవారం గొల్లప్రోలులో లబ్ధిదారులకు పెన్షన్లు అందచేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## 100% గ్రామాలకు రక్షితమంచినీరు అందిస్తాం

>> కోసం నియోజకవర్గానికి వచ్చాను. రక్షిత మంచినీరు, ఉపాధి అవకాశాలు, సాగునీటి కాలువల పూడిక తీతలు వంటివి చేసి ప్రజలకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష అన్నారు.

**'పంచాయతీరాజ్ వ్యవస్థను నాశనం చేశారు':** కీలకమైన పంచాయతీరాజ్ శాఖను తీసుకొని ఆ శాఖలో జరిగిన ముఖ్య విషయాలను అధికారులను అడిగి తెలుసుకుంటుంటే గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు బయటపడుతున్నాయి. పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో, ఎలా దారి మళ్లించారో కూడా అంతు పట్టడం లేదు. లోతుల్లోకి వెళ్లి సమీక్షిస్తుంటే అధికారులు చెబుతున్న విషయాలు విస్తుగొలిపేలా ఉంటున్నాయి. రాష్ట్రంలోని ఏ పరిశ్రమల నుంచి ఎంత మేర కాలుష్యం విడుదల అవుతుందనే ఆడిట్ లెక్కలు తీయిస్తున్నాం. పరిశ్రమల నిర్వాహకులే కాలుష్య నియంత్రణ చర్యలు అవలంభించేలా చేయాలి. అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో రూ.600 కోట్లు ఖర్చు పెట్టి రుషి కొండను తవ్వేసి మరీ రాజమహల్ కట్టారు. ఇప్పుడు అది ఎందుకు పనికి రాకుండా అయ్యింది. ఖర్చు పెట్టిన డబ్బంతా బూడిదలో పోసిన పన్నీరే అయ్యింది. విశాఖలో కట్టిన రాజ ప్రసాదం డబ్బుతో ఓ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది.ఇలాంటివి రాష్ట్రంలో ఎన్నో జరిగాయి. వాటిని తవ్వి బయటకు తీస్తుంటే విస్తుపోవడం మొదట మా వంతు అవుతుంటే తర్వాత ప్రజల వంతు అన్నట్లు ఉంది. భారతదేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని నిలపాలనేదే నా కోరిక. దీనికి పూర్తి స్థాయిలో పనిచేస్తాను. పరిశ్రమలు ఉపాధి కల్పన కోసం ఎన్‌ఆర్‌ఐలతోనూ మాట్లాడుతున్నాను. నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి ఫోకస్‌తో పని చేస్తానన్నారు. తాము నియమించిన వాలంటీర్లు లేకపోతే అసలు పింఛన్ల పంపిణీ అసాధ్యం అని గత ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పారు. అలాంటిది సోమవారం సాయంత్రంలోగా పింఛన్ల పంపిణీ అయిపోతుంది. అరకొర మిగిలితే రేపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. కూటమికి ఓటు వేసిన ప్రతీ ఒక్కరూ గర్వించేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, పిఠాపురం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బిజెపి ఇంచార్జి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణి అతి పెద్ద విజయం

>> కు ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ ప్రక్రియ రాత్రి 8 గంటల వరకు రికార్డు స్థాయిలో పంపిణీ చేశామన్నారు. ఒకేరోజు 95శాతంకు పైగా పెన్షన్లు పంపిణీ జరగడం ఒక చరిత్రగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో 2.65 లక్షల మంది వాలంటీర్లు ఉన్నప్పటికీ ఒక్కరోజులో కేవలం 85శాతం మాత్రమే పంపిణీ ప్రక్రియ ఏనాడూ జరగలేదన్నారు. కేవలం 1.35లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో, కేవలం 12 గంటల వ్యవధిలో ఈ రికార్డ్ సాధించామన్నారు. ఒక సమర్ధ నాయకత్వం, ఆదర్శవంతమైన నాయకుడు ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు ఎంత స్ఫూర్తిదాయకంగా పని చేస్తారు. దిగ్విజయంగా పూర్తి చేస్తారు అనడానికి సోమవారం జరిగిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ నిదర్శనమన్నారు. ఇంత చక్కగా పనిచేయగలిగిన వ్యవస్థ ఉన్నప్పటికీ కూడా ఏప్రిల్ మాసంలో ఉద్దేశ్యపూర్వకంగా రాజకీయంగా బురద జల్లడం కోసం వాలంటీర్ లేకపోతే పెన్షన్లు పంపిణీ చేయడం అసాధ్యమన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది ప్రాణాలు పోవడానికి కారణం కూడా అయ్యారని ఆయన గుర్తు చేశారు. పెన్షన్లు పంపిణీ ప్రక్రియలో పాల్గొన్న సచివాలయ,ప్రభుత్వ ఉద్యోగులకు అభినందిస్తున్నామన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పండుగ వాతావరణంలో జరిగేందుకు కారణమైన ప్రతి ఒక్కరికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెలలో మొదటి రోజునే రూ.3000కు తోడు ఏప్రిల్,మే,జూన్ నెలకు సంబంధించిన బకాయిలతో కలిపి రూ.7000 లబ్దిదారులకు ఇంటి వద్దనే అందజేశామన్నారు.రాష్ట్రంలోని మొత్తం 65.18 లక్షల లబ్దిదారులకు 28 కేటగిరిలో దాదాపు రూ.4408 కోట్ల పెన్షన్ల పంపిణీకి గాను రికార్డు స్థాయిలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల గడువు తీసుకుందని, తమ కూటమి ప్రభుత్వం కేవలం 16 రోజుల్లో రూ.1000 పెన్షన్ పెచిందన్నారు. రూ.35లతో నందమూరి తారక రామారావు పెన్షన్ ప్రారంభిస్తే రూ.1000కి, రూ.2000కి తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. మళ్లీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 15 రోజుల్లో రూ.3000 నుంచి రూ.4000 వరకు పెంచిందన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అనేక విజయాలు సాధించబోతుందన్నారు.

## 4న హాస్తినకు సిఎం

>> ఆర్థిక మంత్రికి ప్రాజెక్టుపై స్పష్టతను ఇచ్చి. విదేశీ నిపుణుల కమిటీ నివేదికను అనుసరించి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించాలని కోరే అవకాశం ఉంది.ఇదే సందర్భంలో అమరావతి రాజధాని అభివృద్ధి అంశాన్ని ఆయన ప్రస్తావించే అవకాశం ఉంది.

# 6న ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

>> తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు(రేవంత్‌రెడ్డి) చేస్తున్న విశేషమైన కృషికి నా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం, మీ నాయకత్వం తెలంగాణ ప్రగతికి,అభివృద్ధికి గణనీయంగా తోడ్పడుతున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తెలుగు మాట్లాడే రాష్ట్రాల సిఎంలుగా, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల సుస్థిరమైన పురోగతి,శ్రేయస్సు కోసం పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, పురోగతికి మన నిబద్దత,సహకారం ఎంతో కీలకం కూడా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దకాలం పూర్తియ్యింది. పునర్వ్యవస్థీకరణ చట్టం నుంచి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి చాలా చర్చలు జరిగాయి, అవన్నీ ఒక ఎత్తయితే, ఇప్పుడు జరగబోయే మన మీటింగ్ మరో ఎత్తు, రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం,పురోగతికి సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది' అని చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు. మరి చంద్రబాబు లేఖపై తెలంగాణ సర్కార్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేదే ఆసక్తికరంగా మారింది,

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి ఉ.8.43
కృత్తిక తె.4.39
వర్జ్యం సా.5.03-6.36
దు.సా.ఉ.8.23-9.16,
2) రా.12.10-1.03
రాహుకాలం - సా.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకు వేస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత పొందుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రగా వుంటుంది. శ్రమాధికంగా ఉంటుంది.

**సింహం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**కన్య :** ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**ధనుస్సు:** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మకరం:** రుణ వత్తిడుల నుండి బయట పడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కుంభం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు అభివృద్ధి చెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

02-7-Pg3exHMNWJQE.qxdO/P:02-7-Pg3exHMNWJQE.qxd 1/1/02 8:21 AM Page 1



## డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్‌డే సందర్భంగా తన హృదయపూర్వక శుభాకాంక్షలనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన ట్వీట్‌లో ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళిపై విరుచుకుపడ్డప్పుడు డాక్టర్లుక చేసిన సేవలు విస్మరించలేనివి. మన దేశంలో దాదాపు 1600మంది వైద్యులు కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలి. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలి. అదే విధంగా రోగులు సైతం వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి, అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసు పత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయి. ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణలు విన్నవించారు. వైద్యులకు రక్షణ కల్పించాల్సిన అంశాన్ని, వైద్య వృత్తిలో ఉన్న వారికి రక్షణ ఇస్తున్న చట్టం అమలు విషయాన్ని రాష్ట్ర కేబినెట్ ముందుకు తీసుకువెళ్తాను.

## ఎపికి చెందిన ముగ్గురు జవాన్లు మృతికి మంత్రి లోకేష్ సంతాపం

**అమరావతి. జులై 1, ప్రభాతవార్త ప్రతినిధి:** లద్దాఖ్ ప్రామంలో సాదరబోయిన నాగరాజు, సుభానా ఖాన్, ఎం.ఆర్కేరెడినడ మృతిచెందటం బాధాకరమని రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతిని చేకూరాలని , వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేష్ ప్రకటన చేశారు. మృతుల కుటుంబ సభ్యులు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేష్ తెలిపారు.



## లోకేష్ ఇలాకాలో పించన్ల పండుగకు శ్రీకారం

### - లోకేష్, చంద్రబాబులకు పెనుమాక వాసుల ఆత్మీయ స్వాగతం

**మంగళగిరి,జులై 1,ప్రభాతవార్త:** యువనేత నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో సోమవారం ఉదయం పండుగ వాతావరణం నెలకొంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వా,తాతల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... 3నెలల ఏరియర్స్ కలిపి రూ.7వేలు పంపిణీ చేశారు.రాష్ట్రమంత్రి, యువనేత నారా లోకేష్ ఇలాకాలో పెంచిన పెన్షన్ల అందజేత కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడంతో ఇక్కడి అవ్వా,తాతల్లో ఆనందం వెల్లివిరిసింది.పెనుమాక కూడలి నుంచి నేతలిద్దరూ కాలినడకన గ్రామస్తులందర్ని ఆప్యాయంగా పలకరిస్తూ పాములు నాయక్ ఇంటివద్దకు చేరుకున్నారు.పెనుమాక ఎస్టీ కాలనీకి చెందిన పాములు నాయక్‌కు వృద్ధాప్య పెన్షన్, ఆయన కుమార్తెకు వితంతు పెన్షన్‌ను మంత్రి లోకేష్ సమక్షంలో చంద్రబాబు అందజేశారు. ఈ సందర్భంగా పాములు నాయక్ కుటుంబ సభ్యులు తమకు ఇల్లులేదని చెప్పగా,అక్కడికక్కడే ముఖ్యమంత్రి ఇంటి మంజూరు పత్రం అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.ఈ సందర్భంగా నాయక్ కుటుంబ సభ్యులు ఇచ్చిన తేనీరు సేవించిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ 1985లో మంగళగిరిలో గెలిచింది.ఆ తర్వాత గెలవలేదు,..2019లో 5350ఓట్లతో నేను ఓడిపోయాను, అయినా నియోజకవర్గాన్ని వీడకుండా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మంగళగిరి ప్రజలకు అండగా నిలిచానన్నారు.అందువల్లే తనను ఇక్కడి ప్రజలు రికార్డుస్థాయి మెజార్టీతో గెలిపించారన్నారు.మీ సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. అనంతరం యువనేత లోకేష్ స్థానికులను కలసి వినతులు స్వీకరించి ఫోటోలు దిగారు.స్థానికంగా ఓ మహిళ నడుపుతున్న షాపుకు వెళ్ళి లోకేష్ పెన్ కొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివ్యాంగుడు ముకేష్ రాజధాని నిర్మాణానికి రూ.10వేల సాయాన్ని అందజేశారు.

## ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన తరువాతే టిటిడి ధర్మకర్తలమండలి కూర్పు!

### - చైర్మన్ పదవికోసం ఆశావహులు చూపు

**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి, రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులతో సమాన హోదా కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి చైర్మన్ పదవి కోసం పలువురు ఆశావహులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే పలువురి పేర్లు వినిపిస్తున్నా ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మదిలో ఎవరికి స్థానం ఉందనేది మాత్రం బేరీజు వేయలేకపోతున్నారు. ఈ దఫా టిటిడి బోర్డును పూర్తిగా ఆధ్యాత్మిక,సేవాభావం కలిగిన వ్యక్తులకే కట్టబెట్టి, పూర్తిగా స్వామివారి ఖ్యాతిని ఆధ్యాత్మిక, ధార్మిక రీతిలో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రబాబునాయుడు కూడా టిటిడి బోర్డులో రాజకీయనేతలకు గాకుండా పూర్తిగా సేవాభావం, ఆధ్యాత్మిక చింతన కలిగిన వారికే ఇవ్వాలనేది ఆలోచన. గతంలో 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో టిటిడి బోర్డు చైర్మన్‌లుగా తిరుపతి,కడపజిల్లా వాసులకు అప్పగించారు. అయితే వారిద్దరూ పూర్తిస్థాయిలో భక్తులకు సేవలందించినా, పార్టీ ఉనికిని చాటుకోలేకపోయారు. దీంతో ఈ సారి ఆధ్యాత్మిక చింతన ఉన్న వ్యక్తులకే కట్టబెట్టాలనే ఆలోచనలో ఉన్నారనేది తెలుస్తోంది. గత ప్రభుత్వానికంటే భిన్నంగా ఇప్పుడు భక్తివాతావరణంతో బోర్డును ఏర్పాటు చేయనున్నారు. టిటిడి చైర్మన్ పదవికోసం మురళీమోహన్, రాఘవేంద్రరావు, అశ్వనీదత్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నా ఖరారుకాలేదు. ఇంకా బోర్డులో సభ్యులుగా 17మంది వరకు అదృష్టం ఎవరిని వరిస్తుందోననేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక తోబాటు మహారాష్ట్ర, ఢిల్లీకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలకు అవకాశం ఉంటుంది. ఈ సారి రాష్ట్రంలోనూ టిడిపి, జనేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆ పార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించనున్నారు. 4వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనలో టిటిడి బోర్డు కూర్పుపై కూడా చర్చజరిపే అవకాశంఉంది. ఇక స్థానిక కోటాలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్(తుడ)కు సభ్యుడుగా స్థానం దక్కనుంది. రాజ్యాంగహోదాలోని ప్రముఖులతో సమానంగా టిటిడి బోర్డు చైర్మన్ పదవి ఉంటుంది.

# తిరుమల సమాచారం

## తిరుమలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత

### - ఆకస్మిక తనిఖీల్లో పొరబాట్లు గుర్తిస్తే చర్యలు :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 1ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రత పాటించడంలో ప్రపంచంలోనే స్వచ్ఛతిరుమల అవార్డు అందుకున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆరోగ్యవిభాగం అదే స్ఫూర్తితో మరింత పటిష్టంగా పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే భక్తుల్లో సంస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు. ఆరోగ్యవిభాగం బలోపేతం చేయడానికి అన్ని అవసరాలను యాజమాన్యం చూసుకుంటుందన్నారు. అయితే యావత్తు సిబ్బంది పరిసరాల పరిశుభ్రత విషయంలో ,యాత్రికుల రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో సమర్థవంతంగా పనిచేయాలని, పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, ఎప్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ 2జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ ఆరోగ్యం హరికృష్ణ, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవితో కలసి ఆయన సమీక్షించారు. తిరుమలలో ప్రాంతాల వారీగా, షిఫ్టుల వారీగా అవసరమైన కార్మికుల జాబితా,

అంచనా వేసి సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఇఒ శ్యామలరావు ఆదే శించారు. భక్తుల క్యూలు విస్తరించిన ప్రాంతాల్లో సిబ్బంది లేకపోవడం వల్లపారిశుధ్య పనితీరులో లోపం ఉందని గుర్తించారు.

దీన్ని అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో జూన్‌లో ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించిన పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు విడు దలయ్యాయి. ఓపెన్ టెన్త్ పరీక్షలు 15,058 మంది రాయగా 9,531(63. 30శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ పరీక్షలకు 27,279 మంది విద్యార్దులు హాజరయ్యారు.వారిలో 18,842(69.07శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ విడుదల చేసినట్లు ఏపీ సార్వత్రిక విద్యాపీఠం అధికారులు తెలిపారు.ఇందుకు సంబంధించిన వెబ్‌సెట్‌లో చూసి తెలుసుకోవచ్చని అధికారులు సూచిం చారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మానవ వనరుల మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితం చేస్తాం: బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు



**విజయవాడ,జులై 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు.అన్ని జిల్లాల జాయింట్ యెక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రంలో అన్ని శాఖల విభాగాల సమన్వయం భాగస్వామ్యంతో ఈ కార్యచరణ చేపడతామన్నారు. జాతీయ బాలల హక్కు కమిషన్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వారు సంయుక్తంగా డిల్లి విజ్ఞాన భవన్‌లో బాలలు మత్తు పదార్థాలు,మారక ద్రవ్యాలు గురించి సదస్సు నిర్వహించింది.ఈ విషయాలను బాలల హక్కుల కమీషన్ చైర్మన్ కేసలి సోమవారం మీడియాకు తెలిపారు.నియంత్రణ చర్యలు గురించి మన దేశానికి సంబంధించిన అన్ని రాష్ట్రాల కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి బాలలుతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలగు బాలల హక్కుల కమిషన్ పోలీసు శాఖ విద్యా శాఖ ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయత్‌రాజ్ మున్సిపల్ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆరోగ్య శాఖ మొదలగు శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల రక్షణ సంరక్షణ భద్రత విషయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో ఆయా రాష్ట్రానికి చెందిన ఒక జిల్లా కలెక్టర్‌ను ఎంపిక చేసి పురస్కారాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో డ్రగ్స నియంత్రణ కోసము చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాలల హక్కుల కమిషన్ వివరించినట్లు తెలిపారు.మెడికల్ షాప్స్. మద్యం షాపులతో తప్పని సరిగా సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో చర్యలు తీసుకుంటున్నారని,

ఇప్పటికే కొంతమంది రాష్ట్ర మంత్రులతో కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసము మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు, రీ ఎడిక్షన్ కేంద్రాలను ఏర్పాటుతో పాటు పాఠశాలలు, కళాశాలలు పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది.

## పలువురు పోలీస్ ఉన్నతాధికారులు మాతృశాఖకు బదిలీ

**విజయవాడ,జులై1,ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణ పరిపాలనా శాఖలో భాగంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులను వారి మాతృ శాఖకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ విజిలెన్స్,ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా సోమ వారం ఈ ఉత్తర్వులు జారీ చేసారు. తిరుపతిలో రీజనల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె, ఈశ్వర్‌రెడ్డిని మంగళగిరిలో డీజీపీ కార్యాల యానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. కర్నూలు రీజినల్ విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ ఎన్. పూజితకు కడప, అనంతపురం జిల్లాల అదనపు బాధ్యతల తప్పించమే కాకుండా,డీజీపీ కార్యాల యంలో రిపోర్టు చేయాలనని స్పష్టం చేసారు.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 05.07.2024 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, #22-10-18/3 , 1st floor Tatvarthi Vari Street , Opp. IDBI Bank, Bhimavaram- 534201 West Godavari (A.P) వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

BHIMAVARAM FINCARE : BHIM-79818, BHIM-58063, BHIM-12286. TADEPALLIGUDEM : TADE-87968

For More Details, Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 05.07.2024 వ సమయం 10 గంటలకు AUGMONT Gold Tech Pvt. Ltd. # 19-1-13 Kapileswarapuram Road, Mandapeta Town, Andhrapradesh - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

MANDATPETA : MAND-39230, MAND-78693, MAND-21945, MAND-08187, MAND-46373, MAND-20095, MAND-22395, MAND-53438.

More Details, Contact: VEERA BHADRARAO, Mob. : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)


## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు సిఎం చంద్రబాబు నాయుడు నివాళి

**విజయవాడ,జులై1.ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. లద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొట్టుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల ఆయన సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.లద్దాఖ్‌లో నది దాటే ప్రయత్నంలో సైనికులు చనిపోయారన్న ఘటన తనను కలచివేసిందన్నారు.లద్దాఖ్‌లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు జవాన్ల మృతి పట్ల మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.జవాన్ల కుటుంబాలకు మనో ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**జవాన్ల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహా రం ఇవ్వాలి:మాజీ సిఎం జగన్**

ద్దాఖ్‌లోటీ-72 యుద్ధ ట్యాంకు కొట్టుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల మాజీ సీఎం వైఎస్ జగన్"ఎక్స్"తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు.ఈ ఘటన తనను ఎంతగానో బాధించిందన్నారు.జవాన్ల కుటుంబానికి రూ.కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.వారి కుటుంబ సభ్యులకు ఉపాధి,ఉద్యోగం,విద్యా.వైద్యసహకారాలు అందివ్వాలన్నారు.

## ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్ రాజీనామా



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై 1,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ సోమవారం తన పదవికి రాజీనామా చేసి ఆ లేఖను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలేకు అందజేశారు.వైస్ చాన్సలర్ తన విధులకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేశారు. విశ్వవిద్యాలయానికి ఏ ప్లస్ గ్రేడ్ తెచ్చేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఉందని అకడమిక్‌గా విశ్వవిద్యాలయం మరో మెట్టుకు ఎదిగేలా చేయాలన్నారు.విశ్వవిద్యాలయానికి సెంట్రల్ యూనివర్సిటీ స్థాయిని కల్పిస్తే విస్తృత అభివృద్ధి సాధ్యమవుతుందని,రాజధానిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ప్రత్యేకత ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆయన తన చాంబర్ నుంచి ఇంగ్లీష్ విభాగానికి వెళ్ళారు.

**- రెక్టార్ రాజీనామా:** ఏఎన్యూ రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి తన పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలేకు అందజేశారు. సోమవారం ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్యకోలే మాట్లాడుతూ గౌరవ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి రాజీనామా లేఖలను ఉన్నతవిద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి పంపినట్లు పేర్కొన్నారు.

**- పదవుల నుంచి రిలీవ్ కోరిన అధికారులు:** విశ్వవిద్యాలయంలో పాలనాపరమైన పదవులు నుంచి తమను రిలీవ్ చేయాలని కోరుతూ వర్సిటీలోని డైరెక్టర్లు,కోఆర్డినేటర్‌లు మూకు మ్మడిగా తమ రిలీవింగ్ ఆర్డర్లను సోమవారం ఉదయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజ శేఖర్‌కు అందజేశారు.

## బిసి కులగణన చేపట్టి.. 34శాతం రిజర్వేషన్ కొనసాగించాలి

### - బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

**అమరావతి, జులై 1, ప్రభావార్త ప్రతినిధి:** దేశంలో గత 75 ఏళ్లుగా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బిసిలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదని, ఉద్యోగ, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. సోమవారం గుంటూరులోని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం వివిధ రంగాల్లో వాటా ఇవ్వాలన్నారు. కానీ 70 సంవత్సరాలు గడిచినా వాటా ఇవ్వటం లేదన్నారు. బిసిలంటే ఉత్పత్తి కులాలని దేశ సంపదను సృష్టిస్తారని అన్నారు. కానీ సంపద అనుభవించే హక్కు లేదన్నారు. అవకాశం లేదన్నారు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారని అన్నారు. కానీ బడ్జెట్లు కనీస వాటా లేదన్నారు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారని, కానీ అధికారులు బిసిలకు వాటా ఇవ్వటం లేదన్నారు. ఈ దేశంలో బిసిలకు ఇలా అన్యాయం జరుగుతోందన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం అని అన్నికులాలకు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అపుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుందన్నారు. అందుకోసం బిసిలకు రావల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలని పేర్కొన్నారు. బిసిలకు రాజ్యంగ బద్ధమైన హక్కులు-వాటా కల్పిం చాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56శాతం జనాభా ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో 14శాతం , ఉద్యోగ రంగంలో 9శాతం, పారిశ్రామిక రంగంలో ఒకశాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో 5శాతం ప్రాతినిధ్యం లేదంటే బిసిలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలసిన ఆవశ్యకతను తెలుపుతోందన్నారు.

## స్టాప్ డయేరియా రెండో దశ కార్యక్రమం ప్రారంభం

**విజయవాడ,జులై1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం స్టాప్ డయేరియా రెండో దశ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఇవి రెండు నెలల పాటు జరుగుతాయి.,అంటే నేటి నుంచి ఆగస్టు 31వరకు వీటిని నిర్వహిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ తెలిపింది. దీనిపై అన్ని స్థాయిల ఆసుపత్రులతో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రాణాంతకంగా మారుతున్న అతిసారాన్ని నిరోధించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్టాప్ డయేరియా పేరుతో ప్రచార కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో భాగంగా పిల్లలకు రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు 14 రోజులకు సరిపడా జింక్ మాత్రలు ఇస్తారు. అతిసారం నివారణపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమాలు చేపడతారు.

## యేడాదిలో ఒక్కసారైనా విశేషపూజ జరిపించాలి

### -పురాతన సంప్రదాయాలు పరిరక్షించాలి -వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించాలి : టిటిడి ఇఒ శ్యామలరావు

**1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పురాతన సంప్రదాయాలు పరిరక్షించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆలయ అర్చకులు, వైఖానస ఆగమ పండి తులకు సూచించారు. ఆచారాలకు విఘాతం కలగకుండా చూసుకోవడంలో తమ పాత్రను ఇఒకు వివరించారు. ప్రతిసోమవారం స్వామి వారికి నిర్వహించే ఆర్జితసేవ విశేషసేవ కనీసం సంవత్సరంలో ఒకసారైనా నిర్వహించాలని ఇఒను కోరారు. తిరుమల ఆలయంతోబాటు టిటిడి ఆలయాల్లో వైకానస ఆగమాలను పరిరక్షణ, నిత్యకైంకర్యాలు, సంప్రదాయాలు అమలుచేయడంపై సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, శ్రీనివాసదీక్షితులు, గోవిందరాజ దీక్షితులు,ఆగమసలహాదారులు మోహనరంగా చార్యులు, సీతారామాచార్యులు, రామకృష్ణదీక్షి తులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పోటు పేష్కార్ శ్రీనివాసులుతోకలసి ఆలయంలో నిత్య కైంకర్యాలు, సేవలపై ఇఒ సుదీర్ఘంగా చర్చించారు.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 05.07.2024 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, D. no . 4-4-6 , Beside Vijaya Ganpati Temple , Near Income tax Office, Palakonda Road Srikakulam - 532001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

SRIKAKULAM VIZAG : SRIK-06827, SRIK-64227, SRIK-26890, SRIK-44329.

For More Details, Please Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 05.07.2024 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

RAJAHMUNDRY DOOR STEP : RAJA-03130. DWARAKANAGAR VIZAG : DWAR-12092. VIJAYANAGARAM VIZAG : VIJA-72314. VIZAG : VIZA-89783, VIZA-45252, VIZA-05937, VIZA-03961, VIZA-52443, VIZA-86387, VIZA-96406, VIZA-83166, VIZA-28777.

For More Details, Please Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

2-7pg5.qxd:2-7pg5.qxd 1/1/02 9:14 AM Page 1





# కొత్త నేర చట్టాలపై విపక్షాలది అనవసర ఆరోపణే

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, జులై1:** కొత్త నేర,న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటీష్ కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని గుర్తుచేశారు. మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీలేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్ర తలకు భంగం కలిగించే చర్యలుశిక్షార్హమైనవి అని వెల్లడించారు. కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్రవాహన దొంగతనానికి సంబంధించినది హోంమంత్రి తెలిపారు. దీనికి ముందు ఢిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దీనిపై మంత్రి స్పష్టత ఇచ్చారు. కొత్త న్యాయచట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో తొమ్మిదిన్నరగంటలు, రాజ్యసభలో ఆరుగంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపిలకు కూడా లేఖ రాశాం అన్నారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే తాము న్యాయానికి పెద్ద పీట వేశామని మరోసారి గుర్తుచేశారు. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి.




# పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ,జులై 1:** ప్రతిపక్షాల గొంతు నొక్కడమే లక్ష్యంగాచేసుకుని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీల ఎంపిలు ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈప్రభుత్వం దుర్వినియోగంచేస్తోందని వారు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలపై మోడీప్రభుత్వ వ్యవహార శైలికి నిరసనగా సోమవారం పార్లమెంటుప్రాంగణంలో ఇండియా కూటమికి చెందిన ఎంపిలు ఆందోళనకు దిగారు. ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కోసం వారిపై కేంద్ర దర్యాప్తుసంస్థలను ప్రయోగించడం ఆపాలని ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. అయితే అవినీతిచేసిన వారు బిజెపిలో చేరితే వారికి అవినీతి చేసుకునేందుకు లైసెన్సు ఇస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ఆందోళనల్లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతోపాటు ఆమ్ ఆద్మీపార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపిలు హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం ఆప్ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల ఆయనకు ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనితో కేజ్రీవాల్ బెయిల్ రద్దుచేయాలంటూ ఢిల్లీ హైకోర్టును ఈడీ ఆశ్రయించింది. ఆయన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టేవిధించింది. ఇంకోవైపు అరవింద్‌కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టుచేసింది. జులై 12వ తేదీవరకూ కేజ్రీవాల్‌కు ఢిల్లీకోర్టుజ్యుడిషియల్ కస్టడీ విధించింది. మరోవైపు ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ గతవారం అరెస్టుచేసిన సంగతి తెలిసిందే.

# 90 శాతం కాపీ పేస్ట్.. ఎంపిలను సస్పెండ్ చేసి తీసుకొచ్చారు

## కొత్త న్యాయ చట్టాలపై ప్రతిపక్షాలు



**న్యూఢిల్లీ, జులై 1:** గతేడాది పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. ఫలితంగా భారత న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అధికార పక్షం చెబుతోంది. ప్రతిపక్షాలు మాత్రం కొత్త చట్టాలను బలవంతంగా అమల్లోకి తెచ్చారని ఆరోపిస్తున్నాయి. ఎన్నికల్లో రాజకీయంగా, నైతికంగా దెబ్బతిన్న ప్రధాని మోడీ, బిజెపి రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నటిస్తున్నారు. అయితే నేటి నుంచి అమలవుతున్న మూడు నేర న్యాయ చట్టాలను 146 మంది ఎంపిలను బలవంతంగా సస్పెండ్ చేసి ఆమోదించారనేది అసలు వాస్తవం. కానీ, భారత పార్లమెంటరీ ఈ బుల్డోజర్ న్యాయం ఆధిపత్యాన్ని ఇండియా కూటమి ఆమోదించబోదు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గత శీతాకాల సమావేశాలనుద్దేశించి ఖర్గే పై వ్యాఖ్యలు చేశారు. రెండు సభల్లో చాలామంది విపక్ష ఎంపిలను అప్పట్లో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యానికి సంబంధించి విపక్షాలు చేపట్టిన నిరసన మధ్య అప్పటి సస్పెన్షన్‌లు కొనసాగాయి. ఆ సమయంలోనే కొత్త న్యాయచట్టాలు పార్లమెంట్ ఆమోదం పొందాయి. మరోవైపు కొత్త న్యాయచట్టాల్లో 90,00 శాతం పాత వాటి నుంచి కాపీ కొట్టారని సీనియర్ కాంగ్రెస నేత పిచిదంబరం తెలిపారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న చట్టాల్లో కొన్ని సవరణలు చేస్తే సరిపోయేదని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాల్లో మెరుగులు దిద్దినప్పటికీ వాటిని సవరణల రూంపలో తీసుకురావాల్సిందన్నారు. అయితే కొన్ని మార్పులు మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొన్ని విషయాల్లో స్థాయి సంఘాలు సైతం తమ అభ్యంతరాలు తెలియజేశాయని పేర్కొన్నారు. న్యాయ నిపుణులు, బార్ అసోసియేషన్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలు వేదికలపై కొత్త చట్టాల్లోని లోపాలను ఎత్తి చూపినట్లు చెప్పారు. వీటిని రాజ్యాంగబద్ధంగా అమలు చేసేందుకు దీర్ఘ కాలంలో ఇంకా చాలా మార్పులు చేయాల్సి రావొచ్చని తెలిపారు. కొత్త చట్టాలను తృణ మూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రియన్ రాజ్యాంగ విరుద్ధమైన, క్రూరమైనవిగా అభివర్ణించారు. ఇండియా కూటమి నుంచి కొంతమంది వీటిపై పార్లమెంట్ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేశామన్నారు. చట్టాలపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సవివరమైన లేఖను కూడా అందించినట్లు వెల్లడించారు. మరోవైపు వీటిని తేవడంలో కీలకపాత్ర పోషించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్ద పీట వేశామని చెప్పారు. భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారన్నారు. దీంతో ఇక వలసపాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగు కానున్నాయని తెలిపారు. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని పేర్కొన్నారు.

# సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్‌కు ఐదేళ్ల జైలు, రూ.10 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ,జులై1:** హక్కుల కార్యకర్త ఉద్యమ నాయకురాలు మేధా పాట్కర్‌కు పాతికేళ్లనాటి క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ఐదు నెలల సాధారణ జైలు శిక్ష చెపుతూ ఢిల్లీలోని సాకేత్‌కోర్టు న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా మేధా పాట్కర్ తన పరువుకు భంగం కలిగించారని పేర్కొంటూ ఆమెపై క్రిమినల్ పరువునష్టంకేసు దాఖలుచేసారు. తనప్రతిష్టను ప్రజల్లో కించపరిచే విధంగా ఆమె వ్యవహరించారని పేర్కొంటూ ఈ కేసు దాఖలయింది. దిగువకోర్టు ఐదేళ్ల జైలుతోపాటు లెఫ్టినెంట్ గవర్నర్‌కు రూ.10 లక్షలు పరిహారంగా కూడా చెల్లించాలని, ఆయన ప్రతిష్టకుభంగం కలిగించినందుకు ఈ జరిమానా చెల్లించాలని అన్నారు. అయితే ఆమె అప్పీలు చేసుకునేందుకు వీలుగా కోర్టు సిఆర్‌పిసి 389(3) ప్రకారం ఆమెకు విధించిన శిక్షను ఆగస్టు ఒకటవ తేదీ వరకూ సస్పెన్షన్‌లో ఉంచింది. ఢిల్లీలోని సాకేత్ మెట్రోపాలిటన్ కోర్టు మేజిస్ట్రేట్ రాఘవ్‌శర్మ ఈ ఏడాది మేనెలలోనే శిక్షార్హురాలిగా పేర్కొంటూ తీర్పును రిజర్వు చేసారు. 2000వ సంవత్సరంనుంచి సక్సేనాతో మేధాపాట్కర్ ఈకేసును ఎదుర్కొంటున్నారు. తనపైనా, నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా సక్సేనా వాణిజ్య ప్రకటనలు ఇవ్వడంపై ఆమె కేసుదాఖలుచేసారు. అప్పటికి సక్సేనా అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు చీఫ్ గా వ్యవహరిస్తున్నారు. దీనిపై సక్సేనా కూడా రెండుకేసులు దాఖలుచేసారు. తనపై ఒక టివిచానల్ చర్చలో తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలుచేసారని ఆరోపించారు. కేసు విచారణలో భాగంగా మేజిస్ట్రేట్ తన తీర్పులు మేధాపాట్కర్ సక్సేనాపై చేసిన వ్యాఖ్యలు ఆయన పరువుకు భంగం కలిగించేవే కాకుండా ప్రజల్లో ఆయనపట్ల వ్యతిరేకభావం పెంపొందించేవిగా ఉన్నాయన్న వాదనతో ఏకీభవించారు.

# ధన్‌ఖడ్, ఖర్గే సంభాషణ.. సభలో నవ్వులే నవ్వులు!






**న్యూఢిల్లీ, జులై1:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు కొనసాగుతున్నాయి. అధికార, విపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగడం సాధారణంగా చూస్తుంటాం. ఈ క్రమంలో రాజ్యసభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేల మధ్య వాడివేడి సంభాషణ జరిగిన రెండు రోజులకే వారి మధ్య చోటుచేసుకున్న సరదా సంభాషణతో సభలో నవ్వులు విరిసాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించేందుకు విపక్ష నేత మల్లిఖార్జునఖర్గే లేచి నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మోకాళ్ల నొప్పుల కారణంగా ఎక్కువ సేపు నిలబడి ఉండలేకపోతున్నానని ఛైర్మన్ అనుమతిస్తే కూర్చొని మాట్లాడతానని విజప్తి చేశారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ సభలో ప్రసంగించేటప్పుడు మీరు సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోండి. ఒకవేళ ఇబ్బందిగా ఉంటే మీరు కూర్చున్న చోట నుంచే మాట్లాడవచ్చు. ఆ నిర్ణయం మీదే అని బదులిచ్చారు. కూర్చొని చేసే ప్రసంగం, నిలబడి మాట్లాడి చేసేంత ఉద్రేకంగా ఉండదని ఖర్గే నవ్వుతు చెప్పారు. విపక్ష నేత మాటలతో ఛైర్మన్ కూడా ఏకీభవించడంతో ఇద్దరూ నవ్వులు చిందించారు. ఈ విషయంలో నేను మీకు సాయం చేస్తాను అని ఛైర్మన్ ధన్‌ఖడ్ అన్నారు. ఛైర్మన్ కూడా కొన్ని సందర్భాల్లో తమకు సాయం చేశారని దాన్ని తాము ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని ఖర్గే పేర్కొనడంతో సభ మొత్తం నవ్వులతో నిండిపోయింది. తమ నవ్వులతో సభ్యులు నన్ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఛైర్మన్ కూడా తోడయ్యారు అని ఖర్గే మళ్లీ వ్యాఖ్యానించారు. తాను కూడా ఒక్కోసారి అలాగే మాట్లాడతానంటూ ధన్‌ఖడ్ చమత్కరించారు. ఇలా ధన్‌ఖడ్, ఖర్గేల మధ్య కొనసాగిన సంభాషణలతో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ కూడా చిరునవ్వులు చిందించారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతంపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా సభలో వాతావరణం వేడెక్కింది. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం దేశానికి ప్రమాదకరమని ఆరోపించారు. యూనివర్సిటీలు, ఎన్‌సిఇఆర్‌టీతోపాటు ఇతర విద్యా సంస్థల్లో వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్ల నియామకాలపై ఆర్‌ఎస్‌ఎస్ ప్రమేయం ఉంటోందన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఈ సంస్థ దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. దేశ ప్రగతి కోసం శ్రమిస్తున్న ఎంతో మంది గొప్పవారు దీనిలో ఉన్నారు. అలాంటివారు ఆర్‌ఎస్‌ఎస్‌లో భాగమవడం నేరమా? అని ప్రశ్నించారు.

# ఇయు అధ్యక్షస్థానంలోకి హంగెరీ..!

## రష్యాతో అంటకాగడంపై ఇయులో ఆందోళన



**బుడాపెస్ట్,జులై 1:** రొటేషన్ పద్ధతిలో కొనసాగుతున్న ఐరోపాకూటమి అధ్యక్ష స్థానం ఈసారి హంగేరి చేపడుతోంది. రష్యాకు స్నేహపూర్వకంగా ఉండే హంగేరీ ఈసారి యూరోపియన్ యూనియన్ (ఈయూ) సారథ్యం చేపడుతుండటంపై కూటమి దేశాల్లో ఆందోళన వ్యక్తం అవోతంది. నేషనలిస్టు ప్రధాని విక్టర్ ఓర్బాన్ 2010నుంచి నేటివరకూ ఈ మధ్య ఐరోపా దేశానికి ప్రధానిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. సరళీకృత ప్రజాస్వామ్యం నుంచి కఠిన తరహా ప్రజాస్వామ్యవ్యవస్థవైపు తన పాలన సాగించారన్న భావన కూటమి దేశాల్లో ఉంది. అంతేకాకుండా మానవహక్కుల హననం, శాంతిభద్రతలపరంగా తరచూ బ్రస్సెల్స్‌తో వివాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్న వేళ ఐరోపా కూటమిలో రష్యాతో స్నేహంచేస్తున్న ఏకైక దేశంగా హంగరీ నిలిచింది. గత ఏడాది యూరోపియన్ పార్లమెంటు హంగెరీదేశం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తోందని ఒక తీరాక్మనంకూడాచేసింది. ఇలాంటిపరిణామాల నేపథ్యంలో ఆరునెలలపాటు యూరోపియన్ కూటమికి ఎలా అధ్యక్ష స్థానంతీసుకుంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. 27 దేశాల కూటమికి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు తాము సిద్ధమేనని వెంటనే విధుల్లోకి వస్తామనిహంగేరి చెపుతోంది. అన్ని సభ్యదేశాలతోను మంచి సబంధాలు కొనసాగిస్తామని హంగేరియన్ యూరోపియన్‌యూనియన్ వ్యవహారాల మంత్రి జానోస్ బోకా చెప్పారు. జూన్ మధ్యస్తంలోనే ఆయన ఈయూ అధ్యక్ష బాధ్యతల్లో నిర్వర్తించే ప్రణాళికలను విడుదలచేసారు. ఈసారి హంగేరి తన అధ్యక్ష హోదాలో ఐరోపాను మరోసారి గొప్ప కూటమిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఇదే మా నినాదం అని ప్రకటించింది. 2011లో హంగేరి ఈయూ అధ్యక్షస్థానంలో కొనసాగింది. ఈయూ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు వీలుగా హంగేరి ప్రధాని ఓర్బాన్ కీలకయూరోపియన్ దేశాలన్నింటిలోను గత వారంలోనే పర్యటించారు. అక్రమ వలసలు అరికట్టడం, పాశ్చాత్య బాల్కన్స్ దేశాలపరంగా మరో అడుగు ముందుకువెళ్లి ఈయూ సభ్యత్వం కల్పించడం వంటి కీలక అంశాలున్నాయి. ఇందుకు సం బంధించి ఈయూ అధ్యక్ష స్థానంలో ఏడు ప్రాధాన్యతలను సిద్ధంచేసుకున్నట్లు ఓర్బాన్ తెలిపారు. ప్రభుత్వకొనుగోళ్లు, శరణార్థులుగా వచ్చి ఆశ్రయం తీసుకునే వారిపట్ల అనుసరించే విధానం, ఎల్జీబిటిక్యూ హక్కులు వంటి వాటి ఈయూ స్తంభింపచేసిన నిధులను విడుదల చేయాలన్న ప్రధాన లక్ష్యంతోకూడా హంగేరీ ఉంది.

# ఇప్పటికీ ప్రజల వద్దే 7581 కోట్ల రెండువేల రూపాయల కరెన్సీనోట్లు

## రిజర్వుబ్యాంకు తాజా నివేదిక వెల్లడి



**ముంబయి,జులై1:** రెండువేలరూపాయల కరెన్సీ నోట్ల చెలామణీని ఉపసంహరించిన తర్వాత 97.87శాతం నోట్లు తిరిగి వచ్చేసాయని, కేవలం 7581 కోట్లు మాత్రమే ఇంకా ప్రజలవద్ద ఉన్నట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. 2023 మే 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 3.56 లక్షలకోట్ల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఆనాటినుంచి ఈ ఏడాది జూన్ 28వ తేదీవరకూ చూస్తే 7581 కోట్లు మాత్రమే ఇప్పటికీ ప్రజలవద్ద ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. దీన్నిబట్టిచూస్తే 97.87శాతం నోట్లు చెలామణినుంచి వెనక్కి వచ్చేసాయని ఆర్బీఐ ప్రకటన విడుదలచేసింది. 2023 అక్టోబరు ఏడో తేదీవరకూ అన్ని వాణిజ్య బ్యాంకుల శాఖల్లోను వీటిని ఉపసంహారించుకునేందుకు అవకాశం కల్పించింది. అలాగే రిజర్వుబ్యాంకు 19 ప్రాంతీయ కార్యాలయాల వద్ద కూడా ఈ ఉపసంహరణ సౌకర్యం ఏర్పాటుచేసింది. అన్ని రిజర్వుబ్యాంకు కార్యాలయాల్లో కూడా రెండువేల రూపాయల కరెన్సీనోట్లను జమచేసుకునేందుకు అనుమతించారు. అలాగే పోస్టాఫీసుల ద్వారా కూడా రెండువేల రూపాయల నోట్లను ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపిస్తూ తమ ఖాతాల్లో జమచేయాలని కోరుకుంటున్నారు. దేశంలో అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీఘర్, గువాహతి, హైదరాబాద్, జైపూర్, జమ్ము, కాన్పూర్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం నగరాల్లో రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలున్నాయి. రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను 2016 నవంబరులో రిజర్వుబ్యాంకు చెలామణిలోకి తెచ్చింది. వెయ్యిరూపాయల నోట్లు, 500 రూపాయల నోట్ల స్థానంలో వీటిని అమలుకు తెచ్చిన సంగతి తెలిసిందే.

# చోప్రా సంఘటనపై నివేదిక కోరిన బెంగాల్ గవర్నర్

## జంటను రోడ్డుపై కొట్టిన జెసిబి తాజిముల్ అరెస్ట్



**కోల్‌కత్తా,జులై 1:**బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో బహిరంగంగానే ఎమ్మెల్యే అనుచరుడు ఒకజంటపై చేసిన దారుణ దాడిపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ సివి ఆనందబోస్ మమతా బెనర్జీని కోరారు. ఈ సంఘటన వైరల్ విడియోలుచేసి ఎంతో షాక్ అయ్యానని, ఇది అత్యంత దారుణమైన సంఘటన అని పేర్కొంటూ తక్షణమే ఇందుకు సంబంధించి సమగ్ర నివేదిక అందచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదుచేసి ఎమ్మెల్యే అనుచరుడుగా భావిస్తున్న తాజ్‌ముల్‌ను అరెస్టుచేసారు. ఆతడిని స్థానిక టిఎంసి నేత అని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ఈ జంట అక్రమ సంబంధం నెరపుతున్నట్లు వివాదం రేగడంతో వెంటే కంగారూ కోర్టు నిర్వహించి ఇద్దరినీ కర్రతో చితకబాదిన సంగతి తెలిసిందే. ఆదివారమే పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు ప్రకటించారు. ఆతడు తనంత తాను ఆప్రాంతంలో డాన్‌గా చెప్పుకుంటుంటాడని, అయితే టిఎంసి నాయకులు మాత్రం తాజిముల్‌కు పార్టీలో ఎలాంటి పదవిలేదని చెపుతున్నారు. విడియో ఆధారంగానే పోలీసులు కేసునమోఎదుచేసారు. ఉత్తరదినాజ్‌పూర్ జిల్లాలోనే దిఘల్‌గాంవ్ గ్రామానికి చెందిన తాజిముల్ ఇలా వీధిపంచాయితీలు నిర్వహిస్తూ ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. తనకు చెందినఅన్ని ప్రాంతాల్లోను ఇలాగే కంగారూ కోర్టులు నిర్వహించి వివాదాలు పరిష్కరిస్తుంటాడని, స్థిరాస్థి లావాదేవీలనుంచి సహజీవనం కేసుల వరకూ అన్నీ ఆయనే పరిష్కరిస్తుంటాడని, భౌతికంగా దాడులుచేయడంతోపాటు ఆతడు జరిమానాలు కూడా విధిస్తుంటాడని స్థానిక నాయకులు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యేకు సన్నిహితుడని ఆతడిని జెసిబి అని కూడా పిలుస్తారన్నారు. ప్రతిపక్షం లేకుండా చేసుకున్నాడని అందుకే ఆతడిని ప్రత్యర్థులందరినీ పతనంచేసిన నేతగా జెసిబి అని పిలుస్తారన్నారు. ఈ సంఘటనలో బాధితులు, వారి కుటుంబాలుకూడా ఫిర్యాదులుచేసేందుకు భయపడుతున్నట్లు తేలింది. మొత్తం లఖిపూర్ పంచాయితీ ప్రాంతం ఆతడు, ఆతని టీమ్ కంట్రోల్‌లో ఉంటుందని, ఆప్రాంతాన్ని ఏలుతున్నాడని, ఎమ్మెల్యే మద్దతు ఉన్నందున ఎవ్వరూ ఏమీ చెప్పలేకపోతున్నారని సిపిఎంజిల్లా అధ్యక్షుడు అనారుల్ హక్ అన్నారు. చోప్రా టిఎంసి ఎమ్మెల్యే హమిదుల్ ఇస్లామ్ మాట్లాడుతూ పోలీసులు చర్యలు తీసుకున్నారని, ఈసంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఈసంఘటనను తీవ్రంగా ఖండించారు. నడిరోడ్డుపై బహిరంగంగా ఒక జంటను ఇలా కొట్టడం దారుణమన్నారు.



# యుద్ధం చేస్తామంటే విడుదల చేస్తాం

## ఖైదీలకు ఉక్రెయిన్ అవకాశం

**కీవ్, జులై 1:** దాదాపు రెండున్నరేళ్లుగా రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్.. యుద్ధ భూమిలో తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. సైన్యాన్ని పటిష్టం చేసేందుకు ముమ్మరంగా నియామకాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే తొలిసారిగా జైలులోని ఖైదీలను కూడా సైన్యంలోకి తీసుకొనేందుకు సిద్ధమైంది. ఇందుకోసం వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు చేస్తోంది. మాస్కోకు వ్యతిరేకంగా యుద్ధంలో చేరుతామనే వారిపై కేసులో కొట్టేసి జైలు నుంచి విడుదల చేస్తామని ఉక్రెయిన్ ఆర్మీ ఖైదీలకు ఆఫర్ ఇచ్చింది. 'ఈ నిర్బంధ జీవితానికి ముగింపు పలకండి. కొత్త జీవితాన్ని ప్రారంభించండి. ఇందుకోసం మీరు చేయాల్సింది ఒకటే..! మీ మాతృభూమిని కాపాడుకునేందుకు ఫ్రంట్‌లైన్‌లో పోరాడాలి' అని ఆర్మీ రిక్రూటర్లు ఖైదీల్లో ప్రేరణ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఖైదీలను విడుదల చేసి వారిని సైన్యంలో తీసుకునేందుకు ఉక్రెయిన్ గత నెల పార్లమెంట్‌లో ప్రత్యేక బిల్లును ఆమోదించింది. ఇప్పటికే 3000 మంది ఖైదీలను పైలట్ ప్రోగ్రామ్ కింద మిలిటరీ యూనిట్లలోకి తీసుకోగా ఇప్పుడు మరో 27 వేల మంది కోసం కొత్త రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది. ఖైదీలకు పడిన శిక్షను సమీక్షించి.. వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించిన తర్వాతే వారిని ఇంటర్వ్యూ చేస్తోంది. అత్యాచారం, హత్య వంటి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారిని అనర్హులుగా ప్రకటించింది. ఇంటర్వ్యూలో ఎం పికైన వారికి ఆర్మీ క్యాంపుల్లో సాధారణ శిక్షణ ఇవ్వనుంది. ఆయుధాలను ఎలాపట్టుకోవాలి, యుద్ధ పరికరాలను ఎలా ఉపయోగించాలి అన్నది నేర్పించిన తర్వాత యుద్ధ విధుల్లోకి పంపించనుంది. ఈ ప్రోగ్రామ్‌కు ఖైదీల నుంచి మంచి స్పందన వస్తోంది. రష్యాతో యుద్ధం కారణంగా ఉక్రెయిన్ సైన్యంలో ప్రాణనష్టం భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు ఎంతమంది సిబ్బంది మరణించారనే విషయాన్ని కీవ్ అధి కారికంగా ప్రకటించినప్పటికీ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని ఫ్రంట్‌లైన్ కమాండర్లు చెబుతున్నారు.

# పారిస్‌లో నడిరోడ్డుపై కూలిన విమానం..ముగ్గురు మృతి



**పారిస్, జులై 1:** ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఓ చిన్న విమానం నడిరోడ్డుపై కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయ పడ్డారు. పారిస్‌కు తూర్పున నోఇయసిల్‌లో గల ఎ4 మోటర్ వేపపై విమానం కూలిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న ఈ తేలికపాటి విమానం విద్యుత్ వైర్లను తాకడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పేర్కొంది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. గాయాల పాలైన వారిని ఎయిర్ అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈప్రమాదంలో ఏ4 మోటార్‌వే ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# కూటమి, వైసిపి నేతల పోటాపోటీ పింఛన్ల పంపిణీ

## పాలాభిషేకాలు, అన్నసంతర్పణలు.. గ్రామాల్లో లబ్ధిదారుల సందడి



కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పధకానికి సంబంధించి సోమ వారం మండలంలోని 33 పంచాయితీల్లో ఎంపిడిఒ లాలం సీతయ్య నేతృత్వంలో గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు టెన్షన్‌గా ఇంటింటికీవెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేయగా, స్థానిక కూటమి, వైసిపి నేతలు ఎవరికివారుగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని పంపిణీ చేసేందుకు పోటీపడ్డారు. రూ.4వేలకు పెంచిన పింఛన్‌తోపాటు గత మూడునెలల బకాయితోపాటు రూ.7వేలు వితంతువులకు, వృద్ధులకు, అలాగే వికలాంగులకు రూ.6వేలు చొప్పున పింఛన్లు అందించడంతో లబ్ధిదారులు అమితా నందానికి గురయ్యారు. కాగా టిడిపి నేతలు ఎంవివిప్రసాద్, గొలిసింగి సత్యనారాయణ, అనిశెట్టి చిరంజీవి, తోట దొరబాబు, మేడిబోయిన సత్తిబాబు, కురుజు శ్రీను, కొర్రు రామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, కొర్రుపుల్లయ్య, చాపాప్రసాద్, జంపావెంకటరమణ, బంటు లక్ష్మణ్, చినతాతీలు, శ్యామల వరలక్ష్మి తదితరులు, అలాగే బిజెపినేతలు మురుకుర్తిఅప్పలరాజు, మేడిబోయిన చిన్నా, అరిమెలరాజు, రీమెలచంద్రరావు అలాగే జనసేననేతలు సాగినబుజ్జిబాబు, గూడెం లక్ష్మణ్ తదితరులు స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలతో కలిసి పలుపంచాయితీల్లో పంపిణీలో పాల్గొన్నారు. అలాగే ఎంపిపి బడుగు రమేష్ పలుచోట్ల పంపిణీచేసారు. ఎంపిపి సూచనమేరకు వైసిపి సర్పంచులు, ఎంపిటిసిలు పంపిణీలో చురుగ్గా పాల్గొన్నారు. అంతాడలో వైసిపి సర్పంచ్ సుర్లచంద్రరావు, స్థానిక సిపిఐ ఎంపిటిసి ఇరువాడ సత్యవేణి, సిపిఐనేత ఇరువాడదేముడుతో కలిసి పింఛన్లు పంపిణీ చేయగా, ఆడాకులలో వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, బూదరాళ్లలో సర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డు మెంబరు సాగినసంజీవ్ పంపిణీలో పాల్గొన్నారు. మండలకేంద్రమైన రాజేంద్రపాలెం, కొయ్యూరులలో సర్పంచులు పీటా సింహాచలం, మాకాడబాలరాజు తమశ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. రాజేంద్రపాలెంలో అన్నసంతర్పణ నిర్వహించగా, పలుగ్రామాల్లో సిఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, పిఎంమోడీ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసారు. మొత్తంమీద సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో పించన్ల పంపిణీతో పండగ వాతావరణం చోటుచేసుకుంది.

# జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు కెజిబివి విద్యార్థినులు

కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త



జాతీయస్థాయి రెజ్లింగ్‌పోటీలకు కొయ్యూరు కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయానికి చెందిన ఏడుగురు విద్యార్థినులు ఎంపికైనట్టు స్థానిక కెజిబివి ప్రత్యేకాధికారిణి పరిమిళ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన రెజ్లింగ్‌పోటీల్లో ఉత్తమప్రతిభ కనబర్చడంతోనే ఈ ఏడుగురు విద్యార్థినులకు అరుదైన అవకాశం వచ్చినట్టు తెలిపారు. కెజిబివి నుండి ఎంపికైన వారిలో ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సర విద్యార్ధినిలు కె.లావణ్య, కె.కేశియా, కె.తబిత, బి,భార్గవి, అలాగే ప్రధమ సంవత్సరానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థినులు కె.నిర్మల, కె.రాణి ఉన్నట్టు వివరించారు. కాగా ఎంపికైన విద్యార్థినులను కెజిబివి ప్రత్యేకాధికారిణి పరిమిళ, అభినందిస్తున్నారు.

# రాజకీయాలకతీతం..అర్హులందరికీ సంక్షేమం

## బాబు, పవన్, మోదీ చిత్రపటాలకు నేతల పాలాభిషేకం



కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త

ఇకపై రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందించడమే ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ సందర్భంగా మర్రివాడలో గ్రామసచివాలయ సిబ్బంది, లబ్దిదారులతో కలిసి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, ప్రధానిమోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గొలిసింగి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం రాజకీయ వివక్షతతో కూడిన పాలన సాగించిందన్నారు. కాని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా పేదరికమే అర్హతగా పథకాలు అందించనుందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలగూర్చి వివరించారు. పంచాయితీ కార్యదర్శి ఆగూరుఅశోక్, గ్రామ సచివాలయ సిబ్బందితోపాటు టిడిపి,బిజెపి, జనసేనశ్రేణులు కంకిపాటి బాబూరావు, నవరంగి, సంపరి రామకృష్ణ, అబ్బులు, సుర్ల సోమరాజు, జోరంగివెంకటేష్ పాల్గొన్నారు. అటుపై గ్రామసచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి...

మాకవరపాలెం జూలై 1 ప్రభాతవార్త



సమాజంలో అతిక్లిష్టమైన పరిస్థిలను సైతం లెక్క చేయక ప్రజలు వైద్యసేవలు అం దించిడంతో వైద్యులు చేస్తున్న కృషి విలువ కట్టలేనిదని అవంతి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.వి.హరికిరణ్ కొనియాడారు. ఈమేరకు జాతీయ వైద్యులు దినోత్సవం పురస్కరించుకొని మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.వి.ఎస్.సీతారామలక్ష్మిని శాలువతో సత్కరించిని జ్ఞాపికను అందజేశారు. కరోనా మహమ్మారి విజృంభించిన తరుణంలో వైద్యులు తన ప్రాణాలకు లెక్కచేయకుండా పనిచేసి ఎందరో ప్రాణాలు కాపాడిన వైద్యులు ఎందరో సేవలు మరువలేనివని హరికిరణ్ కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యులను గుర్తించి వారిని సత్కరించడం మనల్ని మనం సత్కరించుకున్నట్లు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సీనియర్ ఆరోగ్య విస్తరణాధికారి సీనియర్ పరిపాలనాధికారి చినబాబు ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణానికి పింఛను సొమ్ము విరాళం



మాకవరపాలెం, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజధాని అమరాతి నిర్మాణానికి తనవంతు ఉడతా సహాయంగా తాను తీసుకున్న పింఛను సొమ్ము రూ.5వేలు విరాళం అందజేశారు. ఈమేరకు మాకవరపాలెం చెందిన కట్టారామారావు అనే పింఛనుదారుడు సోమవారం ప్రభుత్వం నూతనంగా అందించిన పింఛను సొమ్ములో రూ.5వేల తనవంతు విరాళంగా అందజేశారు. మాకవరపాలెం సర్పంచ్ ఉపసర్పంచ్‌లు అల్లంపల్లిశిరీషా లాలంరాము సమక్షంలో పంచాయితీ కార్యదర్శి బాలదొరకు నగదును అందజేశారు. నిరంతర కృషితలుడు రాజధాని నిర్మాణానికి కంకణం కట్టిన చంద్రబాబునాయుడుకు ప్రతీ ఒక్కరూ తనవంతు రీతిలో సహకారం అందించాలన్న ఉద్దేశంతోనే తాను విరాళం అందజేసినట్లు రామారావు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రుత్తల శేషుకుమార్ అల్లంపల్లి వెంకటరమణ రుత్తల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయచోరీ కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు

## మానభంగం కేసులో వైఎస్ పాకలు వ్యక్తికి పదేళ్ల జైలు

కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త

2012వ సంవత్సరంలో ఆలయచోరీకి పాల్పడిన వ్యక్తికి జైలుశిక్ష ఖరారైన సంఘటనపై కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొరపాడుకు చెందిన వేములపూడి ఉపాశిరణ్ అనే యువకుడు గ్రామంలోని వినాయకగుడిలో అప్పట్లో చోరీ పాల్పడిన సంఘటనపై కొయ్యూరు పోలీసులు కేసునమోదుచేసి 2015లో చింతపల్లికోర్టుకు తరలించగా విచారణానంతరం మూడేళ్లజైలుశిక్ష రూ.5వేల జరిమానా విధించడం జరిగింది. దీనిపై ముద్దాయి జిల్లాకోర్టుకు అప్పీలుచేసుకోగా, దీనిపై సోమవారం వాదపరంకోర్టులో విచారణజరిపించి, ముద్దాయి అప్పీలును కొట్టేసి, క్రిందికోర్టు విధించిన శిక్షను ఖరారు చేయడంతో ముద్దాయిని సెంట్రల్‌జైలుకు తరలించడం జరిగిందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## మానభంగం కేసులో ముద్దాయికి పదేళ్లజైలుశిక్ష..

కొయ్యూరు పోలీసుస్టేషన్‌లో 2021సం.లో నమోదుకాబడిన మానభంగం కేసులో నేరం నిర్ధారణజరిగిందన కేసులో ఎ1ముద్దాయిగా ఉన్న మండలంలోని వైఎస్‌పాకలు గ్రామానికి చెందిన సర్కారపుగణేష్‌కు విశాఖపట్నం ఎస్సీఎస్టీ ప్రత్యేకకోర్టు 10సంవత్సరాల జైలుశిక్ష, 9వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ రామకృష్ణ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. కాగా కేసులో రెండోముద్దాయిగా ఉన్న సుర్ల విజయజ్యోతికి ఆరునెలల జైలు, లేదా 6వేల జరిమానా, మిగతా ముద్దాయిలైన సుర్లకొండమ్మ, రేగు తలుపులమ్మ, సుర్లపుష్ప అనువార్నికు మూడునెలల జైలుశిక్షలేదా, మూడువేల జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా విచారణ సక్రమంగా జరిపించిన స్పెషల్ పిపి బి.వెంకటరమణమూర్తి, మరియు పోలీసుసిబ్బందిని జిల్లాఎస్పీ ప్రత్యేకాభినందనలు తెలిపినట్లు ఎస్ఐ రామకృష్ణ ఈ ప్రకటనలో తెలిపారు.

# మాకవరపాలెం మండలంలో తొలిరోజే 90శాతం పింఛన్ల పంపిణీ



మాకవరపాలెం జూలై 1, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో ఫింఛన్లు పంఫిణి కార్యక్రమం పండుగ వాతావరణంగా జరిగింది. ఈమేరకు సోమవారం తెల్లవారు 6గం.కే ఫింఛునుదారులు తన ఫించును తీసుకునేందుకు సిద్దమయ్యారు. అధికారులు ముందు ప్రతీ గ్రామానికి ఫింఛును సొమ్ము పట్టుకొని సిద్ధంగా ఉన్నప్పటికి సాంకేతిక కారణాలు దృష్ట్యా ఉదయం 8గంటలకు పంపిణిలో జాప్యం ఏర్పడింది. తదనందరం సాంకేతిలోపం సరిచేయడంతో ఒక్కసారి పంపిణి పక్రియ జోరందుకుంటుంది. గత నెల మూడువేలు తీసుకున్న వృద్దుడు ఒక్కసారిగా రూ,7వేలు సొమ్ము చేతికి అందడంతో వారి కళ్ళల్లో అనందం చెప్పలేనిది. మండలంలోని పింఛను పంపిణి కార్యక్రమం నేరుగా పరిశీలించిన తహాశీల్దార్ మురళిమెహన్‌రావు సిబ్బందికి పలుసూనలు అందజేశారు. ఫించన్లు పంపిణి విషయమై ఎంపిడిఓ చంద్రరావు మాట్లాడుతూ మండలంలో 10,261మంది వివిద కేటగిరిలో ఫించనుదారులకు గాను 6కోట్ల 77లక్షల 20వేల 500నందు పంపిణి చేయవలసి ఉందన్నారు. దీనిలో సోమవారం సాయింత్రానికి సుమారు 90శాతం పంపిణి పక్రియ పూర్తిచేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.

# ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు సన్మానం

రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త



బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఒక రోజు విధులను నిర్వహించి ఉద్యోగ విరమణ చేసినఅడ్డాల ఇమ్మానియేలు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఆశ్రమ పాఠశాలలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఇమ్మానియేలు మాట్లాడుతూ 39సం.లు పాటు గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో ఉపాధ్యాయుడుగా పనిచేయడం జరిగిందన్నారు. కాకవాడ, అమ్మిరేకుల, బోర్నగూడెం, అమీనాబాద్, సింగంపల్లి, రాజవొమ్మంగి, బోర్నగూడెంల్లో పనిచేసానన్నారు. జూన్ 29న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధుల్లో చేరి 30న ఉద్యోగ విరమణ చేయడం జరిగిందన్నారు. మాపాఠశాలలో ఉద్యోగ విరమణ చేయడంపై ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో విజయబాబు, వరప్రసాద్, బొడారపు కృష్ణ, ఎస్.వి.కోటేశ్వరరావు, సత్యనారాయణ, ధర్మరాజు, పాండు శివ, సతీష్, రాజబాబు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలంటూ అర్జీ



రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్రంలో గల అన్ని గిరిజన సంక్షేమ గురుకుల ప్రాథమికోన్నత పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న అద్యాపకేతర కాంట్రాక్ట్ 471 మంది రెగ్యులర్ చేయాలంటూ సోమవారం రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి యల్.యాదగిరేశ్వరరావుకు రాజవొమ్మంగి గురుకుల కాంట్రాక్ట్ సిబ్బంది నోరి దత్తాత్రేయ,కనిగిరి దుర్గాప్రసాదరావులు అర్జీని ఇచ్చారు, గత 22 సం.లుగా కాంట్రాక్ట్ పద్ధతిపై జూనియర్ అసిస్టెంట్లు, రికార్డుఅసిస్టెంట్లు, అటెండరు, వివిధ విభాగ సేవల్లో పనిచేయడం జరుగుతుందని అర్జీలో వెల్లడించారు. 2014..19సం.లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ సమస్యను గుర్తించి టైమ్‌స్కేల్ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. నెలకు రూ.12 వేలు, రూ.15 వేలు వేతనంతో కుటుంబపోషణ సాగుతుందని, రెగ్యులర్ చేసి తమను ఆదుకోవాలని అర్జీ వివరించారు. ఈఅర్జీ జిల్లాకలెక్టర్‌కు పంపించడం జరుగుతుందని యంపిడిఓ తెలిపారు.

# జాతీయ రహదారి పనులు.. వరదనీటిలో తంటికొండ

రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి పనుల్లో భాగంగా తంటికొండ గ్రామం వద్ద తూరలను ఏర్పాటు చేయకపోవడంతో వరద నీటి ముంపులో తంటికొండ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, వార్డు మెంబరు బారంగి సత్తిబాబు, దబ్బా మనోహర్‌రాజు తెలిపారు. తూరలు ఏర్పాటుకు ఎస్టిమేట్‌లో లేదని అంటున్నారని మనోహర్‌రాజు ఆరోపించారు. 150 గిరిజన కుటుంబాల వారువర్షం వస్తే వరదనీటితో బాటు వచ్చే విషజంతువులు పట్ల ఆందోళన చెందుతున్నారు. ప్రజల ఇబ్బందులు గమనించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సర్పంచ్ సుబ్బలక్ష్మి, మాజీ యంపిటిసి కొంగర సావిత్రి ఐటిడిఏ పిఓ, రంపచోడవరం సబ్‌కలెక్టర్‌ను కోరుతున్నారు.

# అక్షయపాత్ర అధికారులతో ఎపిఎస్‌సిఆర్‌పిసి కమిషన్ సమీక్ష



జగదాంబ,జూలై 1, ప్రభాతవార్త

అక్షయపాత్ర సంస్థ ద్వారా విశాఖ నగరంలో ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సంస్థ అధికారులు, జిల్లా విద్యాశాఖాధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులతో కప్పరాడలోని అక్షయ పాత్ర కార్యాలయ ఆవరణలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎపిఎస్‌సి ఆర్‌పిసి) సమావేశం నిర్వహించింది. ముందుగా వంట తయారుకేంద్రాన్ని పరిశీలించారు. పరిశుభ్రవాతా వరణానికి చేపడుతున్న చర్యలపై ఆరాతీశారు.అనంతరం అధికారులతో జరిగిన సమీక్షలో సభ్యులు గొండుసీతారాం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిసున్న పదార్థాలు తయారుచేట ప్పుడు పరిశీలనా విధిగా విద్యాశాఖాధికారులు ఎప్పుడెప్పుడు హాజరౌతున్నారు. వాటి రికార్డులున్నాయా అని ప్రశ్నించారు.ఎంత మంది విద్యార్థులకు, ఎన్ని స్కూళ్ళకు ఈ భోజనం సరఫరా చేస్తున్నారు వంటి వివిధ ప్రశ్నలను అడిగారు.సివిల్ సప్లై కార్పొరేషన్ నుండి సరఫరా చేసే బియ్యం ప్పు దినుసులపై ఆరా తీశారు.బాలల హక్కుల పరిరక్షణలో భాగంగానూటికి నూరుశాతంమంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు.ఈ సమీక్షలో ఈ సమీక్షజిల్లా పౌర సరఫరా కార్పొరేషన్ డిఎంఐ రాజేశ్వరి, అక్షయపాత్ర మేనేజర్ వి.రామ్మోహన్, మండల విద్యాశాఖాధికారులు ఎ.సోమేశ్వర రావు, డి.దివాకర్, కెఎ.బాలామణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం : గంటా

భీమిలి, జూలై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరు గంటల నుంచే పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక పరిస్దితి బాగోకపోయినా పింఛన్లు పంపీణీ చేయడం జరిగింది. మొత్తం 28 కేటగిరీలో ఈ పింఛన్లు పంపిణీ చేశామని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. పెనుమాకలో సీఎం చంద్రబాబు లోకేష్, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పింఛన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక మొదటిగా డీఎస్సీపై సంతకం చేశారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం యువతను ఉద్యోగాలు పురిట మోసం చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75నుంచి 200రూపాయలు పెంచితే చాలా గొప్పగా చెప్పుకున్నారు. గత ముఖ్యమంత్రి 3వేలు పెన్షన్ పెంచడానికి 5సంవత్సరాలు పట్టింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద కూడా సీఎం చంద్రబాబు సంతకం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం మొన్న ప్రజలు ఇచ్చిన తీర్పు ఎవ్వరూ మర్చిపోలేరు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అత్యధిక మెజారిటీతో గెలవడం జరిగింది. జనసేన నుంచి 21 స్థానాల్లో పోటీ చేసుకుంటే ఈ తీర్పును చూసి జగన్మోహన్‌రెడ్డి నేను హిమాలయాలుకు వెళ్ళిపోత అని ఆయన స్వయంగా అనడం మనం చూశాం స్వయంగా సిఎం పాల్గొనడం చాలా ఆనందంగా వుందన్నారు. అధకారులు ఈ కార్యక్రమాన్ని తూతూమంత్రంగా కాకుండా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అర్హత ఉన్న కొత్త పింఛన్లు పెట్టుకున్నట్లు అయితే వారికి కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

# వైజాగ్ వారియర్స్ ఘన విజయం

విశాఖపట్నం,జూలై1, ప్రభాతవార్త:

పిఎంపాలెంలోని డా.వైఎస్ఆర్ ఏసీఏ-ఏడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన ఏపీఎల్-3 రెండో మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్, బెజవాడ టైగర్స్ జట్లు తలపడ్డాయి. ఇందులో వైజాగ్ వారియర్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్‌లో తొలుత టాస్‌గెలిచిన వైజాగ్ వారియర్స్ బౌలింగ్ ఎంచుకొని బరిలోకి దిగింది. బ్యాటింగ్ బరిలోకి దిగిన బెజవాడ టైగర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోగా 143 పరుగులు చేశారు. ఓపెనర్ బ్యాట్స్‌మెన్లు ఎం.అభినవ్,కె.మహీప్‌కుమార్ మొదట్లోనే ఓటమి పాలయ్యారు. అలాగే ఎస్.ధరువ కుమార్‌రెడ్డి కెప్టెన్ రిక్కీభుయ్ కూడా అంతగా రాణించలేక స్వల్ప పరుగులలోనే ఔటయ్యారు. అనంతరం మిడిల్ అర్డర్‌లో దిగిన గొలమారు మనీష్ 37 బంతుల్లో 44 పరుగులు చేశారు. పి.అవినాష్ కె.పి సాయి రాహుల్ 10 బంతుల్లో 30 పరుగులు చేసి స్కోరును ముందుకు తీసుకు వెళ్లారు. బ్యాటింగ్ బరిలోకి దిగిన వైజాగ్ వారియర్స్ 19.1 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ బ్యాట్స్‌మెన్లు బండారు సుజాన్, కె.అశ్విన్ హెబ్బర్ ఇద్దరి పార్ట్నర్‌షిప్‌లో 62 పరుగులు చేసి అవుటయ్యారు. తర్వాత దిగిన కెప్టెన్ కె.శ్రీకర్ భరత్ వీరోచిత ప్రదర్శనతో మూడు సిక్స్‌లు, మూడు ఫోర్లతో 23 బంతుల్లో 46 పరుగులు చేసి నాట్ అవుట్‌గా నిలిచారు. మిడిల్ ఆర్డర్లో దిగిన ముమ్వల యువన్ 20 పరుగులు చేసి చివరి వరకు బరిలో నిలిచి విజయం అందించారు.



పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మీడియా కో-ఆర్డినేటర్ కె.గోపాల్ రెడ్డి

# ఎముకలు,కీళ్ళ వైద్యనిపుణులు రవిచంద్రకు ఘన సత్కారం

జగదాంబ, జూలై 1, ప్రభాతవార్త



జిల్లాపరిషత్ దరిలో గల ఎముకలు, కీళ్ళ వైద్యనిపుణులు రవిచంద్రకు ఆయన కార్యాలయంలో ప్రపంచవైద్యుల దినోత్సవం సందర్భంగా శ్రీహరి సంకీర్తనా సేవా సంస్థ అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శిప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వారి వైద్యసేవలను కొనియాడారు. వీరితోపాటు ప్రముఖ సంఘ సేవకులు కె.రామ్‌కుమార్ పాల్గొన్నారు. డాక్టర్ వి.రవిచంద్ర ఇరువురికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్షన్ల పంపిణీతో లబ్ధిదారుల్లో పట్టలేని ఆనందం

## పంచాయితీల పరిధిలో కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం





చింతూరు, జూన్ 01, ప్రభాతవార్త

ఇచ్చి వాగ్దానాన్ని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవటం,ఇచ్చిన మాట ప్రకారం జూలై మొదటి తేదినాడే దాదాపు నూరుశాతం ఫెంక్షన్ల పంపిణి పూర్తి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్ళారు.దాంతో వాడవాడల ఫెంక్షన్ల పంపిణి కార్యక్రమము పండగ వాతావరణాన్ని తలపించింది. పెంచిన ఫెంక్షన్‌తో లబ్దిదారుల్లో పట్టలేని ఆనందం వెల్లివిరిసింది.అన్ని పంచాయితీల పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, పురధరేశ్వరి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. చింతూరులో జరిగిన ఫెంక్షన్ల కార్యక్రమములో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, సురేష్, శీలం తమ్మయ్య, నర్సింహారావు ఓబిళనేని,మల్లెల వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు ఓబిళనేని రామారావు, పొదిలి రామారావు, చిన్న ముత్తయ్య, శ్రీరామమూర్తి, బిజెపి నాయకులు రమణారెడ్డి (చిట్టిబాబు), జనసేన నాయకులు మడివి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చట్టి సచివాలయం పరిధిలో పింఛన్ల పంపిణీలో టిడిపి మాజీ అధ్యక్షులు

## ఉలూమూరు పంచాయతీలో 100 శాతం పూర్తి

చింతూరు జూన్ 01 ప్రభాతవార్త





రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఫెంక్షన్ల పంపిణి సోమవారం ప్రారంభమైంది.చట్టి పంచాయితీ పరిధిలోని చట్టి,వీరాపురం గ్రామాల్లో లబ్దిదారులకు పెంక్షన్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమములో మాజీ టిడిపి మండల అధ్యక్షులు యండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. ఎజి కొడేరు పంచాయితీ పరిధిలో కాస్త ఆలస్యంగా ఫెంక్షన్ల కార్యక్రమము ప్రారంభమైంది. నెట్ వర్క్ మొరాయించటంతో కాస్త ఆలస్యమైనా పంచాయితీ పరిధిలోఉన్న సిబ్బంది,కార్యదర్శి ఆధ్వర్యంలో మొత్తం 416 మందికి ఎజి కొడేరు,ఉలుమూరు,మల్లేతోట గ్రామాల్లో ఫెంక్షన్ పంపిణి పూర్తి చేశారు.

# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్లు



విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

సంపత్ వినాయక టెంపుల్ ఆటో స్టాండ్ చెందిన ఆటో డ్రైవర్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని సంకల్పంతో శ్రీ దుర్గా గణపతి ఆటో యూనియన్ సంఘం సభ్యులు, తమ సభ్యుల నుంచి నారాయణ స్కూల్ ఆటో డ్రైవర్లు, స్నేహితులు, స్కూల్ పిల్లల కుటుంబ సభ్యులు వద్దనుంచి కూడా విరాళాలు సేకరించి మృతి చెందిన ఆగో డ్రైవర్ శ్రీనివాస్ కుటుంబానికి శ్రీ దుర్గా గణపతి ఆటో యూనియన్ సంఘ సభ్యులు బాదిత కుటుంబానికి 70వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని బాధిత కుటుంబ సభ్యులు అన్నారు.

# ఆర్టీసీలో సంస్కరణలు తీసుకొస్తాం ...లాభాల బాటలో నడిపిస్తాం

## కార్మికుల అభినందన సభలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి -విశాఖ సిటీడిపో నుంచి మూడు సూపర్‌లగ్జరీ అంతర్‌జిల్లాల సర్వీసులు ప్రారంభం

విశాఖపట్నం, జూన్1 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అవసరమైన మేరకు సంస్కరణలు తీసుకొస్తామని లాభాల బాటలో నడిసిస్తామని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కార్మికులు,ప్రయాణికులు సంస్థకు రెండు కళ్లలాంటి వారని అన్నారు. కార్మికులకు వైద్య భీమా కల్పిస్తామని ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తామని ఉద్ఘాటించారు. మద్దిలపాలెం సిటీ బస్టాండ్ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన ఆదర్శ ఉదో ్యగుల అభినందన సభలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ క్రమంలో రూ1.20 కోట్ల తో ఇటీవల కొనుగోలు చేసిన మూడు ఆర్టీసీ సూపర్ లగ్జరీ అంతర్ జిల్లాల సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అదే ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంరతం ఆదర్శ ఉదో ్యగుల అభినందన సభలో పాల్గొని ఉద్యోగులను సత్కరించారు. డ్రైవర్లు, కండక్టర్లు,విజిలెన్స్ సెక్యూరిటీ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 20 మందికి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో తూర్పు నియోజవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అప్పలరాజు, ఇతర అధికారులు కార్మికులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీతో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన రాయలసీమ కింగ్స్

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త

వైజాగ్‌లోని ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియం వేదికగా గత సీజన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్స్ అయినటువంటి రాయలసీమ కింగ్స్ కోస్టల్ రైడర్స్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదటగా కోస్టల్ రైడర్స్ తమ నిర్ణీత 20 ఓవర్లలో 149బై7 స్కోరుతో 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. కెప్టెన్ షేక్ రషీద్ అజయంగా కొట్టిన 87 పరుగులతో టీం 125 పరుగుల మార్కును అధిగమించింది. మిగిలిన జట్టు అంతగా రాణించలేకపోయింది. రాయలసీమ కింగ్స్ తరుపున సత్యనారాయణరాజు, బోధల వినయ్‌కుమార్ చెరో 2 వికెట్లు తీయగా, షేక్ మహ్మద్ రఫీ, అంజనేయులు, షేక్ కమరుద్దీన్ తలో వికెట్ తీశారు. బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ కింగ్స్ కెహెచ్ వీరారెడ్డి, వైస్ కెప్టెన్ డిబి ప్రశాంత్ కుమార్ ఘనమైన ఆరంభాన్ని అందించారు. ఓపెనర్లు వరుసగా 23,38 పరుగులకు ఔట్ అయినప్పటికీ రోషన్‌కుమార్ 24 బంతుల్లో 47 పరుగులు చేయ డంతో మ్యాచ్ ఊపందుకుంది. వంశీకృష్ణ, సాయిశ్రవణ్ చివరికి 5 ఓవర్లు మిగిలి ఉండగానే తమ జట్టు విజయాన్ని సొంతం చేశారు. కెప్టెన్ గిరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మ్యాచ్‌ను విజయంతో ప్రారంభించి నందుకు ఆనందంగా ఉందని, కోస్టల్ స్కోరును 150 కంటే తక్కువకే పరిమితం చేయాలనే మా వ్యూహాన్ని మా బౌలర్లు సరిగ్గా అమలు చేశా రన్నారు. తదుపరి పోరును వైజాగ్ వారియర్స్‌తో జూన్ 2న మధ్యాహ్నం 2 గంటల నుంచి అదే వేదికపై ఆడనున్నారు.

# వైజాగ్ వారియర్స్ టైటిల్ స్పాన్సర్‌గా ఫన్ 88 న్యూస్ ఒప్పందం

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త

ఆరిలోవ, ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) ప్రస్తుత సీజన్ కోసం తమ అధికారిక టైటిల్ స్పాన్సర్‌గా ఫన్ 88 న్యూస్‌తో వైజాగ్ వారియర్స్ జట్టు తమ స్పాన్సర్‌షిప్ ఒప్పందాన్ని ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలపారు. వైజాగ్ వారియర్స్ జట్టు సహా యజమాని డాక్టర్ నరేంద్రరామ్ చేసిన ఈ ప్రకటన, ఎ పి ఎల్ -2024 కోసం సన్నద్ధమవుతున్న జట్టుకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. వైజాగ్ వారియర్స్ జట్టు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా చేత గుర్తించబడిన ఎపిఎల్ లోని అగ్ర పోటీ జట్లలో ఒకటి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ద్వారా 2022లో ఏపిఎల్‌లో అడుగు పెట్టినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ఐపిఎల్ లేదా జాతీయ జట్టుకు చేరుకునే సామర్థ్యంతో ఆటగాళ్లకు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికను అందించడంతో పాటు యువ ప్రతిభను పెంపొందించడం ఈ లీగ్ యొక్క లక్ష్యమన్నారు. మేనేజ్‌మెంట్, పబ్లిక్ రిలేషన్స్, లాలో నేపథ్యం ఉన్న మంచి క్రీడాకారుడు డాక్టర్ నరేంద్ర రామ్ వైజాగ్ వారియర్స్‌కు బలమైన శక్తిగా ఉన్నారన్నారు.

## అతిసార సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి



**వైద్యాధికారి గంగునాయుడు**

ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త

వర్షాకాలం ప్రారంభం కావడంతో కలుషిత నీటి వలన అతిసార ప్రభలే అవకాశం ఉన్నందున అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం గంగునాయుడు చెప్పారు. ప్రభుత్వ ఆదేశం మేరకు వేములవలసలో సోమవారం స్టాఫ్ డయేరియా కార్యక్రమంలో భాగంగా చైతన్య ర్యాలీ నిర్వహించారు. గంగునాయుడు మాట్లాడుతూ మంచినీటి పథకాలు బోర్లు, నివాసప్రాంతాలు వద్ద వాడుక నీరు నిల్వ ఉంటే నీరు కలుషితం కావడంతోపాటు దోమలు ఈగలు వృద్ధిచెంది అతిసార ప్రభలడానికి ఎక్కువ అవకాశం ఉంద న్నారు. ఐదేళ్ళలోపు పిల్లలకు అతిసార సోకే అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లకు ముందుస్తుగా రెండు ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లను అందజేస్తున్నామన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యుల ను సంప్రదించాని చెప్పారు. వైద్యాధికారి షహనాజ్ సాదియా, సామాజిక ఆరోగ్యాధికారి పి.సాంబ మూర్తి పర్యవేక్షకులు కృష్ణమోహన్ పార్వతమ్మ హైమావతి, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త



రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని శిర్లపాలెంలో ఆయన సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ కూటమి నాయకులు రూపొందించిన ఉమ్మడి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీఎం చంద్రబాబునాయుడు పింఛన్లు మొత్తాలను పెంచి అనుకున్న విధంగా జూలై 1న లబ్ధిదారులకు అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా 65లక్షల మంది పింఛన్ల పంపిణీ జరిగింది. దీంతో అవ్వ తాతలకు దివ్యాంగులకు చంద్రబాబు పెద్ద కొడుకుగా నిలబడ్డారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మొట్టమొదటి హామీ అయిన మెగా డీఎస్సీని చంద్రబాబు 16వేల పోస్టులతో ప్రకటించడంతో నిరుద్యోగులకు ఎంతో బాసటగా నిలిస్తుందన్నారు. సంక్షేమ పథకాలను అందించడానికి అర్హులైనర వారిని త్వరలోనే గుర్తించడం జరుగుతుందని వివరించారు. గ్రామాల అభివృద్ధికి కోసం ప్రభుత్వ కట్టుబడి ఉందని ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. ఎంపీడీవో అప్పల నాయుడు, నాయకులుకోరాడ రాజబాబు, బిఆర్ బి.నాయుడు, తాట్రాజు అప్పారావు శిర్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జట్లమ్మ కొండపై అక్రమణలను నిరోధించాలి

ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో ఎంతో విలువైన జట్లమ్మ కొండ ప్రాంతం అక్రమణలకు గురవుతోందని వాటిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి నిరోధించాలని స్థానిక కాలనీ వాసులు కోరుతున్నారు. ఆ కొండపై ఇప్పటికే గత ప్రభుత్వం జగనన్న కాలనీ కోసం కొంత ప్రాంతం కేటాయించగా అక్కడ ఖాళీగా ఉన్న ప్రాంతం పై కొంతమంది స్థానికులు కన్నుపడి అక్రమిస్తున్నారు. అక్కడ ఉన్న బాలికల వసతి గృహం ప్రహరీకి అనుకొని ఉన్న స్థలాన్ని అక్రమించి పశువులపాకలను ఏర్పాటు చేస్తున్నారని దీనివలన జంగాల కాలనీకి వెళ్లే మార్గం మూసుకు పోవడంతో ఆ కాలనీవాసులు కిలోమీటర్ దూరం తిరిగి ఆనందపురం జంక్షన్‌కు చేరుకోవలసి వస్తోందని వాపోతున్నారు. వసతి గృహం ప్రహరీకి అనుకొని ఉన్న స్థలాన్ని అక్రమించి పశువులపాకలను ఏర్పాటు చేస్తున్నారని దీనివలన జంగాల కాలనీ కి వెళ్లే మార్గం మూసుకు పోవడంతో ఆ కాలనీవాసులు కిలోమీటర్ దూరం తిరిగి ఆనందపురం జంక్షన్‌కు చేరుకోవలసివస్తోందని వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ షెడ్లు నిర్మాణం సాగించి గతంలో జూనియర్ కళాశాల కోసం కేటాయించిన స్థలాన్ని కూడా అక్రమిస్తున్నట్లు తెలుపుతున్నారు. ఎప్పటికైనా రెవెన్యూ అధికారులు దృషి సారించి అక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త తోనంగి నరసింహారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు దీంతో అతనిది నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు. ఈమేరకు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గొలగాని గోవింద్‌బాబు నాయులు బాలు, సర్దార్ రెడ్డి తదితరులు కలిసి రూ.50వలే నగదును ఆర్థిక సాయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, కార్యదర్శి నాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజగన్నాథస్వామి ప్రచార రథం ప్రారంభం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



విశాఖ నగరం టౌన్ కొత్త రోడ్డులో వేంచేసియున్న శ్రీ జగన్నాధస్వామి దేవస్థానం వారి రథయాత్ర మహోత్సవములు సందర్బంగా దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ చే జగన్నాధ స్వామి వారి ప్రచార రథం ప్రారంబించ బడింది. శాసనసభ్యులకు ఆలయ కార్య నిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు జగన్నాధ ఆచార్యులు ఆహ్వాన పత్రిక అందించి సతీసమేతంగా మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారిసేవలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జన్యుసవరణలో భారతశాస్త్రవేత్తల కీలక పురోగతి

**జన్యువ్యాధుల చికిత్సకు ఆశాజనకం**

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



భారత శాస్త్రవేత్తలు జన్య సవరణ రంగంలో చేసిన ఒక ముఖ్యమైన పురోగతి, జన్య వ్యాధు లకు కొత్త చికిత్సలను అందించే మార్గాన్ని సగమం చేయనుంది. న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్- ఇన్స్టిట్యూట్ ఆఫ్ జీనోమిక్స్ అండ్ ఇంటిగ్రేటివ్ బయాలజీ మరియు హైదరాబాద్‌లోని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ పరిశోధకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక తలకంటే మరింత ఆధునిక, సమర్ధవంతమైన జన్య సవరణ సాధన్నా అభివృద్ధి చేసి పరీక్షించారు. సిఎస్ఐఆర్ -ఐజీఐబిలోని డాక్టర్ దేబోజ్యోతి చక్రవర్తి నేతృత్వంలోని బృందం సిఆర్ఐఎస్‌పిఆర్ జన్య పరిష్కరణ వ్యవస్థలో ఉపయోగించే కేష్9 ప్రోటీన్‌ను మెరుగుపరచడంపై దృష్టి సారించి, వారు ఫ్రాన్సిసెల్లా నోవిసిడా అనే బ్యాక్టీరియా నుండి ఒక కేష్9 ప్రోటీన్ మెరుగుపరచి, ఈఎన్ఎఫ్ఎన్‌కేష్9 అనే మరింత సమర్ధవంతమైన వేరియంటును పొందారు. చిన్న వయస్సులోనే తీవ్రమైన దృష్టిలోపానికి దారితీసే లెబెర్స్ కాంటినీటల్ అమౌరోసిస్ టైప్2 అన అరుదైన జన్యుపర కంటివ్యాధి ఉన్న రోగి నుండి తీసుకున్న కణాలలో పరీక్షించారు. ఎల్వీపిఇఐ బృందం రోగి చర్మ కణాలను తీసుకొని, అదే జన్య పరివర్తనాన్ని కలిగి ఉన్న స్టెమ్ సెల్స్‌గా వాటిని పునర్వ్యవస్థీకరించారు. ఈ స్టెమ్ సెల్స్‌లో పరివర్తనాన్ని సరిచేసేందుకు ఈఎన్ఎఫ్ఎన్ కేష్9 సాధనాన్ని ఉపయోగించి, సరిచేసిన కణాలను పరివర్తనం విజయవంతంగా పరిష్కరించబడిందని నిరూపిస్తూ, మళ్లీ సాధారణ ప్రోటీన్ ఉత్పత్తి చేయగలిగాయి.

## డాక్టర్స్ డే సందర్భంగా హెచ్‌సిజిలో ఫిట్నెస్ ప్రోగ్రామ్స్

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త




జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా విశాఖ హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్‌లో తమ వైద్యుల కోసం కర్కే బాతో డాక్టర్ సాబ్ అనే వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిట్నెస్ చాలెంజ్ ని నిర్వహించారు. ఈ ఏడాది డాక్టర్స్ డే థీమ్‌గా వింగ్స్ అండ్ స్టెతస్కోప్స్ హేలర్స్ ఆఫ్ హోప్ ను ఎంచుకున్నారు. ఈ నినాదం వైద్య ప్రక్రియను రోగులకు సౌకర్యవంతం చేయడంలో వైద్యుల నిస్వార్ధ కృషిని సూచిస్తోంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా క్యాన్సర్ సెంటర్‌లో డాక్టర్స్‌డే పురస్కరించుకుని వివిధ రకాల వినోదాత్మక ఫిట్నెస్ కార్యకలాపాలలో వివిధ విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ తమ ఆరోగ్య రహస్యాలను వెల్లడించడంతో పాటు, ఓ మంచి పనికి సమయాన్ని కేటాయించడానికి ముందు రావడం విశేషం.

## ఘనంగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు జన్మదిన వేడుకలు



పాడేరు, జూలై 1, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు జన్మదిన వేడుకలు పాడేరులో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు జన్మదినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఎమ్మెల్యేదర్శించుకున్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పేరిట ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించి తీర్థప్రసాదాన్ని అందజేసారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పాడేరు నవజీవన్ అనాధ ఆశ్రయానికి వెళ్లి అక్కడ అనాద పిల్లల మధ్య బర్త్‌డే వేడుకలను జరుపుకున్నారు. కేకును కట్ చేసి అనాధ పిల్లలకు ఎమ్మెల్యే తినిపించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి 20 రోజులకు సరిపడే నిత్యవసర సరుకులను పంపిణీ చేసారు. అలాగే పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఉద్యోగులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఆలయకమిటీ చైర్మన్‌గా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, ప్రధానకార్యదర్శిగా కిల్లు కోటిబాబునాయుడు

పాడేరు, జూలై 1, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు కాగా ఆలయ ప్రధాన కార్యదర్శిగా కిల్లుకోటిబాబు నాయుడును ఆలయ కమిటీ చైర్మన్ హోదాలో ప్రకటించారు. పూర్తిస్థాయి పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఖటలయ కమిటీని త్వరలో సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించనున్నారు.

## పాడేరులో ఘనంగా జనసేనపార్టీ ఇన్‌చార్జి డా.గంగులయ్య జన్మదిన వేడుకలు



పాడేరు, జూలై 1, ప్రభాతవార్త

జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి, పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జనసేన ఇన్‌చార్జి గంగులయ్య జన్మదినోత్సవం సందర్భంగా పాడేరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సైనికులు భారీ కేకును ఏర్పాటు చేయగా ఆ కేకునుకట్ చేసి గంగులయ్య అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి గంగులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రావడానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కూటమి ప్రభుత్వం గిరిజనాభివృద్ధి చెందనుందని గంగులయ్య అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో ఏజెన్సీ నలుమూలల నుంచి జనసైనికులు హాజరయ్యారు.

## పింఛన్ల పెంపుదలను అమలు చేసిన చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు : ఎమ్మెల్యే శిరీషాదేవి



రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు పించను రూ.3వేలు నుండి రూ.4వేలు పెంచుతానని చెప్పి ముఖ్య మంత్రిగా పదవి చేపట్టిన వెంటనే పించను పెంపుదలపై మొదటి సంతకం చేసి అమలు చేసిన చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు పడు తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అద్యక్షులు విజయ్‌బాస్కర్‌లు అన్నారు. జూలై ఒకటోతేదీ ఉదయాన్నే ఎన్టీఆర్ బరోసా పించన్లు పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో మొదటిగా రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో కూటమి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే శిరీషాదేవి ప్రారంబించారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.ఏడువేలు నగదుని అందించి పించన్లు వివరాలను ఎమ్మెల్యే వివరించారు. ఇక నుండి ప్రతీ నెలా ఇంటి వద్ధకే వచ్చి నెలకు రూ.4వేలు ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఇంటింటికీ పించన్ల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే శిరీషాదేవి తెలిపారు. లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, తంటికొండ, జెడ్డంగి గ్రామాల్లో ఎన్టీఆర్‌బరోసా పించన్లు పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, తెలుగు యువత అద్యక్షులు విజయ్‌బాస్కర్, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, లబ్బర్తి సర్పంచ్ మిరియాల సత్యవతి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు, మాజీ సొసైటీ అద్యక్షులు గణజాల తాతారావు, ముప్పన సావిత్రి, జెట్టి మధు, వాశంశెట్టి గంగాధర్, చెక్కా పండు, బారంగి అనుదీప్, పులిమెట్ల వెంకటరమణ, కోపూరి రత్నం, తెడ్ల రాంబాబు, పోకల మల్లికాసులు, పంచాయతీ కార్యదర్శులు వంశీ, మల్లేశ్వరరావు, శ్రీనివాస సుబ్రమణ్యం, బాలురెడ్డి, పావని, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ వార్డులో పింఛన్ల పంపిణీ

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతులు మీదుగా లబ్ధిదారులు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా విడిచిపెట్ట కుండా, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజల గుండెల్లో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ గుర్తుండిపోతారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన ఏడు వేల రూపాయలను అందచేస్తూ లబ్ధిదారుల కళ్ళలో ఆనందం నింపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు, వార్డు మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి, వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగనపూడి సెంటర్‌లో ఘనంగా కళాజాతర

అగనంపూడి, జూలై 1, ప్రభాతవార్త



అగనంపూడి బీసీ కాలనీ అంగన్వాడి సెంటర్‌లో ఘనంగా కళాజాతర కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్వాడీలో పిల్లలకు విద్య బోధనపై ఆరోగ్యపరమైన విషయాలపై, గర్భిణీలకు బాలింతలకు అందించే కోసం వివరించారు. ఈకార్యక్రమంలో అగనంపూడి సూపర్‌వైజర్ సాయి సరస్వతి తులసి గంగాదేవి, 86వ వార్డ టీడీపీ మహిళా అధ్యక్షురాలు గీత, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**జిల్లాలో పింఛన్ల పంపిణీలో మండలం ఆదర్శం -తొలిరోజు 99శాతం పింఛన్ల పంపిణ : ఎంపిడీఓ ప్రేమ్‌సాగర్**

కూనవరం, జూలై 1, ప్రభాతవార్త



కూనవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అల్లూరిజిల్లాలోని 22 మండలాలలో తొలిరోజు అత్యధికంగా 99శాతం పింఛన్లను సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం వృద్ధాప్య, వితంతు పింఛన్లు 3999 కాగా సాయంత్రం 6గంటలకు 3823 పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని స్థానిక ఎంపిడీఓ ప్రేమ్‌సాగర్ తెలిపారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు. ఏప్రియల్ నెల నుండి జూన్ నెల వరకు 3నెలు పెరిగిన సొమ్ము రూ.3వేల రూపాయలు కలిపి మొత్తంగా రూ. 7వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. దేశ చరిత్రలోనే వృద్దుల పింఛన్లు రూ.4వేల రూపాయలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని తెలుగుదేశం కూటమి నాయకులు ప్రసంగాలతో అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బరపాటి ప్రకాష్, చలకాని ఉమ, మాజీ జడ్పిటిసి కన్యకా పరమేశ్వరి, ఎచ్చు రాము, మాజీ పార్లమెంట్ సభ్యుడు సోడి రామయ్య, సోమక సత్యనారాయణ, గడేసుల రంజిత్, గడ్డిపాటి ప్రసాద్, తుంగల కన్నారావు, అచ్చ సత్యనారాయణ, జనసేన నాయకులు బండారు సాంబశివరావు, స్థానిక సర్పంచ్ హేమంత్, దాసరి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

**-సత్వరమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర వ్యాప్తంగా వినతులు -13న మహో జనసభలు -కార్యవర్గ సమావేశంలో జాతీయ జర్నలిస్టల సంఘం కార్యదర్శి గంట్ల**

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ద్వారానే జర్నలిస్టుల సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ అధ్యక్షులు పి నారాయణలు అన్నారు సోమవారం ఇక్కడ డైమండ్ పార్క్ సమీపంలో ఉన్నఒక హోటల్ ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్స్ ఏపీ బ్రాండ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులంతా చర్చించారు. అనంతరం శ్రీనుబాబు, నారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల కళ చివరికి కలగానే మిగిలిపోయిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ జర్నలిస్టులకు టిడ్కో ఇల్లు కేటాయిస్తామని ప్రకటించిన వెంటనే అందుకు సంబందించిన దరఖాస్తులను కూడా అప్పట్లోనో జర్నలిస్టులు జిల్లా పౌరుసంబంధాల శాఖ కార్యాయాలల్లో అందజేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల అక్రడికేషన్ లతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. 13న అర్బన్ యూనిట్ కార్యవర్గ ఎన్నికలు బ్రాడ్ కాస్ట్ ఎన్నికలు మహాజనసభలతో పాటు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు త్వరలో ఇక్కడే నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు ఏపిబిజెఏ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు ఏపీడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు బి శివప్రసాద్, పితాని ప్రసాదరావు, ఎన్ రామకృష్ణ, ఏపిడబ్ల్యుజెఎఫ్ నిర్వాహక కార్యదర్శి ఎ సాంబరావు ఏపిడబ్ల్యుజెఎఫ్ ప్రతినిధులు కె ఎస్ శర్మ బి ఆనంద్ టి కృష్ణమూర్తి పి నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో ఘనంగా జరిగిన జాతీయ డాక్టర్స్ డే

అగనంపూడి , జూలై 1, ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కరణం సత్యారావు ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ జే భారతిని దుస్సాలువతో సన్మానించి ఆమె చే కేక్ కటింగ్ చేపించి స్థానిక డాక్టర్స్‌కి స్టాఫ్ నర్స్‌కి పంపిణీ చేశారు డాక్టర్ జి.భారతి మాట్లాడుతూ వైద్య వృత్తిలో రోగులకు విశిష్ట సేవలు అందించిన డాక్టర్ రాయ్ వైద్యులకు అదర్శంగా నిలబడి మంచి గుర్తింపు తెచ్చారని ఆయన జన్మదినం నాడు జాతీయ డాక్టర్స్‌డేగా చయడం జరుగుతుందని త్వరలో 100పడకల ఆసుపత్రి విశాఖ జిల్లాలో ప్రాముఖ్యత ఉంటుందని అన్ని జబ్బులకు సంబంధించిన వైద్యులు మన ఆసుపత్రిలో ఉన్నారని అన్నారు. స్థానికపెద్దలు డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కొర్రాయి జగదీష్ మాట్లాడుతూ వైద్య నారాయణహో హరి భగవంతుని ప్రతిరూపంగా వైద్య వృత్తిని చేస్తూ ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్స్ సేవలు ఎనలేనివి అని అన్నారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కార్యక్రమంలో ఆర్ఎంఒ డాక్టర్ పి.ఉష డాక్టర్స్ గోపికృష్ణ భక్త వాత్సల్యం ప్రత్యూష నర్సింగ్ సూపర్డెంట్ హేమ లక్ష్మీ స్థానిక టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు, దొక్కా రమేష్ పివి రమణ, పలకా అచ్యుత్ మేడిశెట్టి కోట శ్రీధర్, దేగల నరసింహారావు కసిపల్లి శ్రీనివాసరావు బండారు చందు రమేష్ ఎలమంచిలి రమణ అమర పిన్ని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో అధికారులు వింత పోకడలు

**చెత్త డబ్బాలు పక్కనే పెరిగిపోతున్న వ్యర్థాలు -వ్యాధుల సీజన్‌లో అదికారుల వింత చర్యలు**

ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త



ఎలమంచిలి మున్సిపాలిటీలో ప్రజారోగ్య శాఖ అధికారుల వింత పోకడలు ఫలితంగా పట్టణ రొడ్ల పక్కనే చెత్త పేరుకు పోతుంది. అసలే వర్షాకాల సీజన్...ఆపై వాధ్యులు వ్యాపించే రోజులు... ఇటు వంటి సమయంలో అధికారులు ఇటువంటి వింత పోకడలు తగునా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. పట్టణ ప్రజారోగ్యాన్ని అనునిత్యం పరిరక్షిం చాల్సిన అధికారులు నిర్లక్ష్య వైఖరి చర్యలు కారణంగా ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది. కేవలం ప్రతి ఇంటి నుంచి తడి పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు ప్రతిరోజు వీధుల్లో పేరుకుపోతున్న చెత్త తరలింపుపై అంతగా దృష్టి సారించడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల పట్టణ రోడ్లపై వర్షపు నీరు నలిచిపోతుండడంతో సమీప డ్రైనేజీల్లో సిల్టు తొలగింపు చర్యలు చేపట్టారు. కాలువల్లో మురుగు సిల్టు తొలగించిన అదికారులు ఈ ప్రధేశాల్లో వ్యాధులు ప్రబలకు ఒడా కనీసం బ్లీచింగ్ పిచికారి చేసే పనులు కూడా చేప్టకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం అని చెప్పవచ్చు వేలాది రూపాయలు ఇంటి పన్నుల రూపంలో పసూలు చేపట్టాలి కానీ పాలకులు పర్యటనల సమయంలో మాత్రమే బ్లీచింగ్ పిచికారి చేస్తుడడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో పలుచోట్ల చెత్త వేసేందుకు ఇనుప డంపర్ బిన్నులను అధికారులు ఏర్పాటు చేశారు. పారిశుధ్య సిబ్బంది ఇంటింటా సేకరిం చిన చెత్తను తీసుకువచ్చి ఈ బంపర్‌బిన్నలో వేసేవారు ఈ డంపర్ బిన్నులలోని చెత్తను ప్రత్యేక వాహనాలలో వేసి డంపింగ్ యార్డ్‌కు తరలించేవారు. కానీ ఇటీవల ఈ ఆటోలు రావడంతో వీధుల్లో ఉన్న చెత్త డంపర్ బిన్ లను చెత్త వేయ కుండా ఉండేలా నిరుపయోగంగా తిరగేశారు. పారిశుధ్యం సిబ్బంది ఇంటింటా సేకరించిన చెత్తను ఈ ఆటోల ద్వారా డంపింగ్ యార్డ్‌లలకు తరలిస్తున్నారు. కానీ వీధుల్లో ఏర్పాటుచేసిన చెత్త డంపర్ బిన్నుల వద్ద రోజుల తరబడి చెత్త పేరుకు పోయి తీవ్ర దుర్వాసన వస్తుండడంతో స్థానికలతో పాటు రోడ్డు మార్గా న ప్రయాణించేవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అసలే వర్షకాల సీజను వ్యాధులు ప్రభలే ఈ రోజుల లో అధికారుల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. చెత్త డంపర్ బిన్లను ఉపయోగంలోకి తీసుకువచ్చి వీధుల్లో చెత్త పెరుకు పోకుండా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఓ.ఎ. నెం.2012 యొక్క 72 లోని ఆర్.పి.నెం.2022 యొక్క 259

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం

వర్సస్

మెస్సర్స్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ & ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ జి. శ్రీనివాస రెడ్డి, తండ్రి : జి. సత్యనారాయణ మూర్తి, డి.నెం.9-29-15/7, ఫ్లాట్ నెం.4ఎ, 4వ ఫ్లోర్, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్డు, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం - 530003.

(సిడి-2) మెస్సర్స్ యశ్వంత్ ఎంటర్‌ప్రైజెస్, భాగస్వామ్య సంస్థ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గొలుగూరి శ్రీనివాస రెడ్డి, డి.నెం.9-29-15/7, ఫ్లాట్ నెం.4ఎ, 4వ ఫ్లోర్, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్డు, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం.

(సిడి-3) శ్రీ గొలుగూరి శ్రీనివాస రెడ్డి, తండ్రి : జి. సత్యనారాయణ మూర్తి, డి.నెం. 9-29-15/7, ఫ్లాట్ నెం.4ఎ, 4వ ఫ్లోర్, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్డు, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం- 530003.

(సిడి-4) శ్రీ గడి వెంకటరావు, తండ్రి : శ్రీరాములు (లేటు), డి.నెం. 9-29-15/7, ఫ్లాట్ నెం.4ఎ, 4వ ఫ్లోర్, పద్మావతి టవర్స్, సుజుకీ షోరూమ్ ప్రక్క లేన్, విఐపి రోడ్డు, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం.

(సిడి-5) శ్రీ ఉప్పులూరి రాంబాబు, తండ్రి : సూర్య నారాయణ (లేటు), డి.నెం. 3-24, ఎండాడ, గీతం కాలేజ్ పోస్ట్, విశాఖపట్నం.

(సిడి-6) శ్రీ ఉప్పులూరి శ్రీనివాసరావు, తండ్రి : లేటు సూర్య నారాయణ, డి.నెం. 3-24, ఎండాడ, గీతం కాలేజ్ పోస్ట్, విశాఖపట్నం.

(సిడి-7) శ్రీమతి యు. సావిత్రమ్మ, భర్త : లేటు సూర్య నారాయణ, డి.నెం. 3-24, ఎండాడ, గీతం కాలేజ్ పోస్ట్, విశాఖపట్నం.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.72/2012లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి @ 14% నెలసరి వడ్డీతో కలిపి రూ.7,69,91,842/- అనగా ప్రతివాదులు 1,3 మరియు 4 వారి నుండి రావలసినది ఓఎ తేదీ నుండి @ 14% నెలసరి వడ్డీతో కలిపి రూ.2,21,42,173/- మరియు క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 30991211680 ప్రకారం @ 14% నెలసరి వడ్డీతో కలిపి రూ.4,06,49,669/- మరియు ప్రతివాదులు 1 నుండి 5 వారి నుండి ఉమ్మడిగా మరియు విడిగా రావలసినది ఓఎ తేదీ నుండి @ 14% నెలసరి వడ్డీతో కలిపి రూ.1,42,00,000/-. ప్రతివాది నెం.1, ప్రతివాది నెం.6 మరియు 7 వారు వారి ఆస్తులను దరఖాస్తుదారు బ్యాంకుకు తనఖా ఉంచినారు, పైన పేర్కొన్న మొత్తాలను తేది.23.02.2019 నుండి @ 14% నెలసరి వడ్డీతో కలిపి ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)

2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.

3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు

4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 05-08-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.

5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.

ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;

బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 01వ రోజు జూలై 2024న జారీచేయబడినది).

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 2 జూలై, 2024




# చింతకాయల విజయ్ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ

- నర్సీపట్నంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

8లో







ఎస్.రాయవరం మండలం గుమ్మలూరులో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని వృద్ధులకు డబ్బులను అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. తర్వాత నియోజకవర్గంలోని పలు అంశాలపై మాట్లాడారు. - నక్కపల్లి, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణంలోని పాత వీధిలో సిఎం చంద్రబాబు నాయుడు అమలు చేసిన ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, టిడిపి నేతలు, తదితరులు ఉన్నారు.
- ఎలమంచిలి, ప్రభాతవార్త

# అవినీతిని ఉపేక్షించం



- గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి
- ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డుప్రమాదాలపై స్పెషల్ ఫోకస్
- పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు
- ఏ సమస్య ఉన్నా 7995095799 నెంబర్‌కు సమాచారం ఇవ్వండి..పరిష్కరిస్తాం
- నూతన సిపి శంఖబ్రత బాగ్చీ బాధ్యతల స్వీకరణ

9లో

# బడుగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జి నాగేశ్వరరావు



9లో

# దక్షిణంలో పండగలా పింఛన్ల పంపిణీ

- వార్డుల్లోకి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



9లో

# విశాఖలో మరో ఘోరం

- బాలికపై 18 ఏళ్ల యువకుడి అత్యాచారం - నిందితుడి అరెస్టు



9లో

# ఏయు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తిరిగి విధుల్లోకి డా.లావణ్య

- గత వీసీ ప్రసాద్‌రెడ్డి హయాంలో కక్షపూరితంగా సస్పెన్షన్ వేటు



9లో

# ఇది ప్రజా ప్రభుత్వం : గంటా

- భీమిలిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



5లో

# వైజాగ్ వారియర్స్ ఘన విజయం

- ఏసీఏ-ఏడీసీఏ క్రికెట్ స్టేడియంలో కొనసాగుతున్న ఏపీఎల్-3







5లో

# ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

- పింఛన్ల పంపిణీలో టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



9లో

# పోలీస్ అధికారులకు నూతన సిపి దిశానిర్దేశం

- పోలీస్ టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం



9లో

# కేంద్ర ఉక్కు సహాయ మంత్రిని కలిసిన స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్

గాజువాక, జూలై 1, ప్రభాతవార్త

కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విషెస్ చెప్పి భవిష్యత్తులో వర్మ మరిన్ని పదవులు అధిరోహించాలని అతుల్ ఆకాంక్షించారు.



# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 50 ఫిర్యాదులు



9లో

## జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**అనకాపల్లి, జులై 01, ప్రభాతవార్త**

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. జిల్లాలో అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటి హాస్పటల్‌లో ఉచితంగా చేపడుతున్న వైద్య పరీక్షలను సోమవారం ఉదయం స్థానిక శాసన సభ్యులు కొణతాల రామక్రిష్ణతో కలసి జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి పర్యవేక్షించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు, ఉచిత వైద్య పరీక్షలు చేయించినందుక ఉషా ప్రైమ్ మల్టీ స్పెషాలిటి హాస్పటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఆసుపత్రి యం.డి. డాక్టరు అవినాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బాలాజి, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ రంజిత్, సీనియర్ పాత్రికేయులు వెంకట్, భీమరశెట్టి వెంకటేష్, మద్దాల సతీష్, నాగు, రాంబాబు, పి. జోగినాయుడు, భాషా, రామారావు, చంద్రశేఖర్, మళ్ల భాస్కర్, పి. శేఖర్, ఇతర అధికారులు, మీడియా ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 8న వైఎస్సార్ జయంతికి ఏర్పాట్లు : వైఎస్సార్సీపీ నేత వీసం



**నక్కపల్లి, జులై 01,, ప్రభాతవార్త**

ఈనెల 8న దివం గత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరక్టర్ వీసం రామకృష్ణ పిలుపు నిచ్చారు. పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి లను వీసం రామకృష్ణ కలిసిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు నాలుగు మండలాల్లో మహానేత జయంతిని ఘనంగా నిర్వహిస్తామ న్నారు. ఆదివారం వై.వి. సుబ్బారెడ్డిని కలవడం జరిగిందన్నారు. ఇక నుంచి పార్టీ తరపున కార్యక్ర మాలు నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సుబ్బా రెడ్డి సూచించారన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు జయప్రదం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మజ్జివలసలో పించన్లు పంపిణీ కార్యక్రమానికి గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం జులై 01,ప్రభాతవార్త**

భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అధ్యక్షతన సీనియర్ నాయకులు నీలాపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక మండలం మజ్జివలస గ్రామంలో లబ్ధిదారులకు నూతన పింఛనును అందజేశారు. భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు జడ్పిటిసి గాడు వెంటప్పుడు, సీనియర్ నాయకులు గాడు తాతినాయుడు, పార్టీ అధ్యక్షులు, బుజ్జిరాజు , మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, సీనియర్ నాయకులు అనిల్ ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ మండలనాయకులు, అదికారులు తెలుగుదేశం కూటమి నాయకులు మరియు సచివాలయం సిబ్బంది , కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం...



**నక్కపల్లి, జులై 01,, ప్రభాతవార్త**

అనుకున్న మాట ప్రకారం పింఛన్దారులకు పెంచిన సొమ్ముతో పింఛన్లు అందజేసిన సందర్భంగా మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిక్కి కొర్లయ్య ,పేర్ల శ్రీను, కొండ ఆదిరాజు, పిక్కి కోదండరావ్, జామి గోవిందు తదితరులు ఉన్నారు.

## కొప్పిశెట్టి పుట్టినరోజు వేడుకల్లో హెూం మంత్రి అనిత...



**నక్కపల్లి, జులై 01 , ప్రభాతవార్త**

నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా నక్కపల్లి లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని వెంకటేష్ చే కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ అన్న పార్టీ కోసం కష్టపడిన వ్యక్తిని భవిష్యత్తులో మంచి అవకాశాలు చూస్తాడని ఆమె శుభాకాంక్షలు చెప్పారు. నక్కపల్లిలో పెద్ద ఎత్తున వెంకటేష్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, వినోద్ రాజు, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ ,నానేపల్లి రాఘవులు ,దార్ల కృష్ణ, అయినంపూడి అప్పలరాజు, పొడగట్ల దివాణం, కల్లేపల్లి వెంకటపతి రాజు, గింజల లక్ష్మణరావు, కొండకాసులు, గింజల శ్రీనివాసరావు ,ఏడిద సత్యనారాయణ, పిక్కి గంగరాజు, కోదండరావ్, గుణగాల రామకృష్ణ, సురకాసుల పెద్ద గోవిందు రావు, ఎర్రిపల్లి అప్పలరాజు, మెరుగు నాగేశ్వరరావు, గోసల చిన్న తాతారావు, అల్లాడ తాతారావు , సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, మీసాల ఉమామహేశ్వరరావు, కర్రీ వెంకట సత్యనారాయణ, అడ్డూరి భూషణం, చిన్న, గిడుతూరి బాబ్జి, జి. జగన్నాథపురం నానాజీ ,డీలర్ల సంఘం నాయకుడు నల్లల ఈశ్వరరావు ,ఆకేటి శాంతి, తోపాటు టిడిపి ,జనసేన, బిజెపి కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామ గ్రామాన పింఛన్లు పండగ..

### రెట్టించిన పింఛన్ తో.. వృద్ధులు వికలాంగులు సంతోషం



**గొలుగొండ జులై 01, ప్రభాతవార్త**

గ్రామాల్లో పింఛన్ల పంపిణీ పండగలా సాగింది. గొలుగొండ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పింఛన్ పంపిణీ ప్రారంభించారు. ఎల్ వి పురం మేజర్ పంచాయతీలో మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, కొత్త మల్లంపేటలో సీనియర్ నాయకులు చిటికెల సొంబాబు, కొత్త ఎల్లవరంలో మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, గొలుగొండ లో మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు తో పాటు 27 గ్రామపంచాయతీల్లో టీడీపీ మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, ఎంపీటీసీలు చింతల సూర్యకాంతం,రుత్తల రామకృష్ణ తోపాటు మాజీ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు, పింఛను పంపిణీకి నియమించిన ప్రభుత్వ సిబ్బంది తో కలిసి పింఛన్ ను లబ్ది దారుడు కు అందజేశారు. మండలంలో 8715 అన్ని అర్హత పింఛన్లు ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఒకటవ తేదీ సాయంత్రం నాటికి 86. 43% పింఛన్లు పంపిణీ జరిగిందన్నారు.

## తోటాడ,ఉమ్మలాడ గ్రామాలలో పెన్షన్ల పంపిణీ ప్రారంభించిన సుందరపు



**మునగపాక జులై 01, ప్రభాతవార్త**

:పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. మునగపాక మండలంలో తోటాడ గ్రామం నుండి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశు రామ్,పోలమరశెట్టి మురళి, మాజీ సర్పంచ్ మహాలక్ష్మి నాయుడు, దొడ్డి రమేష్, మొల్లేటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా నిరోధ పోస్టర్ ఆవిష్కరణ



**ఎస్.రాయవరం జులై 01, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డయేరియా నిరోధ కార్యక్రమం పోస్టర్ ను గ్రామసర్పంచ్ గణేష్ ఆవిష్కరించారు. సోమవారం ఉదయం సర్వసిద్ధి ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. బాలాజీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు, ర్యాలీలు స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం తో నిర్వహించామని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ ఎన్ వి శ్రీ ప్రియ మరియు డాక్టర్ ఎన్ వసంతి తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎస్.వి.ఎస్.ప్రసాద్ పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు, పి.హెచ్.ఎన్.ఎం.రత్న సఖి,హెల్త్ సూపర్ వైజర్ ఎస్ ఎస్ వి ప్రకాష్, 'హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు జి.కొండలబాబు, దాసరి రామ లక్ష్మి, ఎల్.వీణ వాహిని , (శ్రావణి ఎఫ్.డి.పి.క్లస్టర్ పర్యవేక్షకులు బి.ప్రేమ్ కుమార్,హెల్త్ సెక్రటరీలు,గ్రామ పెద్దలు, యువకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటిరోజు 90 శాతం పింఛన్లు పంపిణీ



**దుంబ్రిగుడ, జులై 01, ప్రభాతవార్త**

మండలంలోని 18 పంచాయతీల్లో గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా అవ్వ తాతలకు సోమవారం ఉదయం 6 గంటల నుండి ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు పెంచిన పింఛను రూ. 7000 చొప్పున పింఛన్లు అందజేశారు. ఎంపీడీవో ఉమా విజయ, ఎంపీటీసీ గీత, వెలుగు ఏపిఎం సూరిబాబు చేతుల మీదుగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా బట్టలు విక్తగా మొదటి రోజు 90 శాతం పింఛన్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్వామి, దసిరావు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.



**ఎస్.రాయవరం జులై 01, ప్రభాతవార్త**

అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కోరారు. సోమవారం ఉదయం పెదగుమ్ములూరు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో ఆమె పాల్గొని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం కావించారు. లబ్ధిదారులకు పెన్షన్లను లాంఛనంగా పంపిణీ చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొచ్చెర్ల నాగరత్నం, మాజీ ఎంపిపి వినోద్ రాజు, టిడిపి మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, నాయకులు యేజర్ల నవీన్ రాజు, నల్లపరాజు వెంకటరాజు, తుంపాల నాగేశ్వరావు, తన్నీరు ఎరకయ్య, పెదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి. స్పందనలో ఫిర్యాదు



**భీమునిపట్నం జులై 01,ప్రభాతవార్త**

భీమిలి మండలంలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై సోమవారం స్పందనలో మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం.గోపాలరావు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంగీవలస రెవెన్యూ పరిధిలో ఉన్న బిల్లల మెట్టలో సర్వేనెంబర్ 167లో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కర్రి సీతారాం 1044 ఇండ్లను లబ్ధిదారులకు ఎంపిక చేశారు.అందులో మొదటి విడతగా 642 మందికి పట్టాలు అందజేశారు. రెండో విడతగా 230 మందిని అస్సైన్ చేశారు. వీటిని పేదలకు కానీ పేదలకు పంచుతున్నారని తెలిపారు.ఈ ఫ్లాట్ లిస్టులో అప్పటి కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత వైసిపి నాయకులుగా ఉన్న నలుగురు వ్యక్తులతో పాటు ఆర్టీసీ ఉద్యోగి కలిసి మొత్తం ఫ్లాట్లు అమ్మి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అక్కడ ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను బిట్లుగా వేసి అమ్మి భారీ మొత్తం సొమ్మును అర్జిస్తున్నారన్నారు. ఇంకా 172 ప్లాట్ల అస్సైన్ కాలేదని తెలిపారు.వీటిపై వెంటనే చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడమని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశానన్నారు. అంతేకాకుండా కొత్తవలస గ్రామ సర్వేనెంబర్ 87లో గత వైసిపి ప్రభుత్వం సరస్వతి పీఠాధిపతి స్వామి స్వరూప నందకి 15 ఎకరాలు భూమిని ఇచ్చింది.కోట్ల విలువ చేసే భూమిని తక్కువ ధర కి స్వామీజీకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పేదవాళ్ళు సెంటు స్థలాన్ని ఆక్రమిస్తే వెంటనే చర్య తీసుకునే మీరు 15 ఎకరాలు ఎలా ఇస్తారనిప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్వామీజీకి ఇచ్చిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గుడివాడ శివ, బోని ఆదిరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మరింత ఆరోగ్యం



**అనకాపల్లి, జులై 01, ప్రభాతవార్త**

రక్త దానంతో దాతలు మరింత ఆరోగ్యంగా తయారు అవుతారని, దీనిపై అపోహలు కూడదని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మురళీకృష్ణ అన్నారు. సోమవారం అనకాపల్లి రోటరీ మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రోటరీ బ్లడ్ బ్యాంకు వారు డోనర్స్ దగ్గర నుంచి 43 యూనిట్ల బ్లడ్ సేహకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ సెక్రెటరీ అనిల్ , కోశాధికారి సత్యంద్ర ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయనగరం డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో జరిగింది. 2425 యూనిట్లు సెలెక్ట్ చేయడం టార్గెట్ అని తెలిపారు . డిస్ట్రిక్ట్ లో 84 క్లబ్స్ ఈ కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 ఫిర్యాదులు



**అనకాపల్లి, జులై 01, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 22 ఫిర్యాదులు వచ్చాయని, తెలిపారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై సావిత్రి పాల్గొన్నారు.

## అడ్డతీగల పింఛన్లు పంపిణీ చేసిన మిరియాల శిరీషా దేవి



**అడ్డతీగల, జులై 01, ప్రభాతవార్త**

రంపచోడవరం నియోజక వర్గం అడ్డతీగల మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఆరు గంటల నుండి పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి పాల్గొన్నారు. టీడీపీ పార్టీ అడ్డతీగల మండల అధ్యక్షుడు జర్తా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.స్థానిక సీతారామరాజు కాలనీ లో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. రంపచోడవరం నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయ భాస్కర్, ,అడ్డతీగల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జర్తా వెంకటరమణారెడ్డి, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు యడ్ల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ పుడిగి ఆదిలక్ష్మి,యూత్ అధ్యక్షులు చదువుల రామకృష్ణ ఉపాధ్యక్షులు మేడిశెట్టి శ్రీను, యూనిట్ ఇంచార్జ్ కామన బుజ్జి గ్రామ సెక్రెటరీ గండేపల్లి రామకృష్ణ, నెంబర్ అప్పారావు, అడ్డతీగల మండల జనసేన నాయకులు కుప్పాల జయరాం, తాటికొండ రాజేంద్ర చోళ్ళ క్రిష్ణ రెడ్డి,అంజి,చెక్క వీరలక్ష్మి,ముర్ల సత్యవతి, సత్తి సత్తిరెడ్డి. బాపనమ్మ ,జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో పింఛన్ల పండగ.... పాలాభిషేకాలు



**అరకులోయ, జులై 01, ప్రభాతవార్త**

అరకులోయ మండలంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో పండగ వాతావరణం నెలకొంది.అరకులోయ మండలం పద్మాపురం పంచాయితీ లో అరకు పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్, అరకు అసెంబ్లీ తెదేపా ఇంఛార్జ్ దొన్నుదొర లు నాయకులతో కలిసి పింఛను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు నాయకులు కిడారి శ్రావణ్ కుమార్, సివేరి దొన్ను దొర లు ఇతర మండల నాయకులు కార్యకర్తలతో కలిసి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. మండలంలో 6598 పింఛన్లకు రూ.4.60 కోట్లు మంజూరైనట్టు ఎంపిడిఓ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లోకోయి మహాదేవ్, పొద్దు అమ్మన్న , కూన రమేష్, కె సాయిరాం , రమేష్, కిల్లో ముక్త, కళావతి, ద్రౌపతి, నూక రత్నం, రాజు, కామేష్, రాము, ప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## పండుగల ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం



**గూడెం కొత్తవీధి, జులై 01, ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రన్న ప్రభుత్వం పని చేస్తుందని జీకేవీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కలి రమేష్ అన్నారు. సోమవారం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పండుగల దిగ్విజయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంటానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి రామకృష్ణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్జుల పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేసిన వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు



**ముంచంగిపుట్టు, జులై 01, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయితీలో సోమవారం స్థానిక సర్పంచ్ భర్త వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ పాంగి పద్మారావు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పెన్షన్ కానుకను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు...

## పెన్షన్ మొదలుపెట్టిందే టీడీపీ : టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి, పాండురంగ స్వామి



**ముంచంగిపుట్టు, జులై 01, ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రతి గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంల సర్పంచ్ తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ే పంచాయితీ సిబ్బందితోపాటు జనసేన నాయకులు పలాసి నాగేశ్వరరావు టిడిపి నాయకులు తాంగుల మాణిక్యం శెట్టి దాసరది గోపాల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ల దినోత్సవం



**దుంబ్రిగుడ రూరల్ జులై 01, ప్రభాతవార్త**

మండలంలోని కిలోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి నజీబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా డాక్టర్ల దినోత్సవం జరుపుకున్నారు. వైద్యులందరికీ జాతీయ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జానకమ్మ, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటిరోజు 93.87శాతం మందికి పింఛన్లు పంపిణీ



**ఆనందపురం, జులై 1, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలో 18 సచివాలయాల పరిధిలో మొదటి రోజైన సోమవారం 93.87 శాతం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసినట్లు ఎంపీడీవో ఎం.అప్పల నాయుడు తెలిపారు. 8821 మంది లబ్ధి దారులకు గాను 8280మందికి ఉదయం 6గం టల నుంచే పంపిణీ ప్రారంభించి లబ్ధిదారులకు సిబ్బంది అందజేశారన్నారు. కుశలవాడ సచివదాలయం పరిధిలో 98.82శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసి రామవరం సచివాలయం అఖరి స్థానంలోనూ ఉంది రెండో రోజైన మండళవారం శత శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తామని ఎంపీడీవో అప్పలనాయుడు వెల్లడించారు.

## అదనపు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఎలమంచిలి,జులై 01, ప్రభాతవార్త**

అచ్చుతాపురం కస్తూరి బాయ్ పాఠశాలలోనే అదనపు భవన నిర్మాణ శంకుస్థాపన సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పాల్గొని శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూరిబాయ్ భవన నిర్మాణానికి ఎకోమా కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ తో నిర్మించడం జరుగుతుందని అన్నారు ప్రాంత అభివృద్ధికి కంపెనీ అందిస్తున్న సహాయ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పన కోసం ఇలా ప్రైవేట్ పరిశ్రమల ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలోని కంపెనీ ప్రతినిధులు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారు



**ఎలమంచిలి,జులై 01, ప్రభాతవార్త**

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బోద్దపుశ్రీను తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మన్యం కవి నూనే రమేష్‌కు పొరుగు రాష్ట్రంలో ఘన సత్కారం



**వి.ఆర్.పురం, జులై 01, ప్రభాతవార్త**

మన్యం కవి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, వి.ఆర్.పురం వాసి నూనె రమేష్ కు తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేటలో ఘన సత్కారం వరించింది. జిల్లా కేంద్రం సూర్యాపేటలో శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట శాఖ వారి ఆధ్వర్యంలో కొల్లు రామావతి నేత్రుత్వంలో 136.వ జాతీయ స్థాయి కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో నూనే రమేష్ కన్నవారు కానివారా అనే కవితా గానం ప్రదర్శించారు. దేశం లోని వివిధ రాష్ట్రాల నుండి 150 మందికి పైగా కవులు పాల్గొని తమ తమ కవితా గనాలు వినిపించగా, నూనె రమేష్ ఆలపించిన గానం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మెన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షులు చిట్టె లలిత, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యాదర్శి ఈశ్వరి భూషణలు మన్యం కవి రమేష్ ను ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందించి, ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా, వి.ఆర్.పురం మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన నూనె అజరయ్య శాంతి దంపతుల కుమారుడైన నూనె రమేష్, సాహిత్యం లో అంచలంచాలుగా ఎదుగుతు, సత్కారాలు పొందుతుండటాన్ని మండల ప్రజలు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త చట్టాల అమలుకు వ్యవధి కోరుతూ న్యాయవాదుల నిరసన



**భీమునిపట్నం జులై 01,ప్రభాతవార్త**

ప్రస్తుతం మన చట్టాలను మారుస్తూ కొత్త చట్టాలు రూపుదిద్దుకోవడం అందరికీ తెలిసిన విషయమే.ఇదివరలో కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (Cr.P.C)ను భారతీయ నాగరిక సురక్ష సంహిత (BNSS)గా మార్చి చట్టాలలో అద్భుతమైనటువంటి మార్పులు తెచ్చినారు. ఈ చట్టాలపై న్యాయవాదులు అవగాహన చేసుకుని అమల ఎపరచటానికి కాస్త సమయం కావాలని భీమునిపట్నం న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాదా వెంకట పార్వతీశం,కార్యదర్శి కే ఎస్ ఎం సుధాకర్ కోశాధికారి ముమ్మిడిశెట్టి సునీల్ మరియు సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, జులై 01, ప్రభాతవార్త**

నూతన ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ప్రజా సమస్యలను త్వరితగతిన అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 136 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందులో రెవెన్యు (సిసిఎల్ఎ) సంబంధించి 82 ఫిర్యాదులు, సర్వే లాండ్స్ కు సంబంధించి 10 దరఖాస్తులు, పోలీసు శాఖకు సంబంధించి 9 దరఖాస్తులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 4 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిని ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియాపై అవగాహన



**మధురవాడ, జులై 01, ప్రభాతవార్త**

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు అధ్యక్షతన పట్టణ ఆరోగ్య కేంద్రం కొబ్బరితోటటఎస్త్రను డయేరియాపై అవగాహన కల్పించారు. కార్పొరేటర్లు కె.పద్మావతి, శ్రీ కె.నాగరాజు, శ్రీనివాస్ హాజరు కాగా డా.నరేష్ కుమార్, CMOH, GVMC, ICDS డిపార్టుమెంటు తరపున ACDPO జి.శ్రీలత హాజరయ్యారు. డా.పి.జగదీశ్వర రావు డయేరియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.జీవన రాణి, DIO, డా.బి.ఉమావతి, DPMO, బి.నాగేశ్వర రావు, డెమో, శశిభూషణ్, DPO, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు శ్రీ నాగభూషణం, MPHEO పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..



**ఎలమంచిలి,జులై 01, ప్రభాతవార్త**

సోమవారం మున్సిపాలిటీ పరిధి, మండల, పట్టణంలోని పాత వీధిలోని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు ఆయన వెంట సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ప్రభాకర్ రావు, ఎన్డీఏ కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అయ్యన్న తనయుడు విజయ్ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ.

**నర్సీపట్నం,జులై 01, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న తనయుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా లబ్ధిదారులకు 7000 పెన్షన్ అందించడం ఇదే తొలిసారన్నారు. .అనంతరం లబ్ధిదారులతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 28 వార్డుల్లో 85 శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ కమిషనర్ పి రవిబాబు తెలిపారు.28 వార్డు లో 7214 మంది పించన్లు గాను 4 కోట్ల 95 లక్షల 89500 రుపాయలు రావడం జరిగిందని,మున్సిపాలిటీ పనిచేస్తున్న 214 మంది సిబ్బందితో ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం శరవేగంగా జరిగిందన్నారు.మిగిలిన వారు రేపు ఉదయం తమ సిబ్బంది మీ ఇళ్లకు వచ్చి ఇవ్వడం జరుగుతుందని ఎవరు ఆందోళన అవసరం లేదని తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే..డయేరియా నిర్మూలన..



**గొలుగొండ,జులై 01, ప్రభాతవార్త**

డయేరియా వారోత్సవాల్లో భాగంగా గొలుగొండ పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గొలుగొండలో చేపట్టిన ఈ ర్యాలీలో డయేరియా నిర్మూలన తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనల ను డాక్టర్ శ్యామ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గంలో పండుగలా పింఛన్ల పంపిణీ



**విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త**

దక్షిణ నియోజకవర్గంలో పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. నియోజకవర్గం పరిధిలో వున్న అన్ని వార్డులలో స్వయంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చడంతో కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ప్రనజల వద్దకే పాలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. ఉదయం 6గంటల నుంచి 14వ వార్డులలో పింఛన్లు కార్యక్రమం నిర్వహించారు. దక్షిణం లో ఎమ్మెల్యే తో పాటు విశాఖ నగర కమిషనర్ జోనల్ కమిషనర్ ప్రభుత్వ సిబ్బంది పాల్గొనడంతో వాడవాడలా పండుగ వాతావరణం నెలకోంది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్ని వార్డులను సందర్శించి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి జేజేలు పలుకుతూ పండు గలా పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా వార్డుల ప్రజలు కూటమి శ్రేణులు పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌టిఆర్ భరోసా పేరుతో పేదల బతుకుల్లో పండుగ తెచ్చింది అని అన్నారు. 27వ వార్డు దొండపర్తి రామాలయం,29వ వార్డు రామజోగిపేట, సచివాలయం , 30వ వార్డు తాడి వీధి, 37వ వార్డు అంబేద్కర్ విగ్రహం 36వ వార్డు ఏవిఎన్ కాలేజీ గేట్ ఎదురుగా గల ప్రాంతంలో 38వ వార్డు విశ్వబ్రహ్మణ కమ్యూనిటీ హాల్ లో 39వ వార్డు అంబుసారంగా కాలనీ సచివాలయంలో 35వ వార్డు ప్రసాద్ గార్డెన్స్ సచివాయం 34వ వార్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద, 32వ వార్డు వెంకటేశ్వరమెట్ట వద్ద, 31వ వార్డు ద్వాక్రా బజార్ వద్ద 41వ వార్డుజ్ఞానాపురం లో 32వ వార్డు దొండపర్తి, పించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జూలై 1 వచ్చింది. ఎన్‌టీఆర్ భరోసా పేరుతో పదల బ్రతుకుల్లో పండుగ తెచ్చింది సచివాలయం సిబ్బంది వార్డు పరిధిలో గల లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఫంచన్ల 7 అందజేశారు. వృద్ధులు వితంతువులు దివాయంగులకు దీర్ఘకాలిక వ్యాధులున్న వారు ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పేరుతో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల కూటమి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని ఉపేక్షించను

**విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త**

అవినీతి జరిగితే అస్సలు ఉపేక్షించేది లేదని విశాఖ నగర నూతన పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ అన్నారు. సోమవారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించారు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరూ అదికారులు సిబ్బంది నియాజయితిలతో పనిచేయాలని అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి డ్రగ్స్ నియంత్రణ కు కృషి చేస్తామన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ కూడా కొనసాగుతుందన్నారు. వైజాగ్ సిటీ నుంచి గా గంజాయి తరలింపు జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి గంజాయి వస్తుంది. వాటిని అరికడతాం అన్నారు. ఇప్పటికే తమ శాఖ చేపట్టిన ఆపరేషన్ పరివర్తన చాలా బాగా సక్సెస్ అయిందని చెప్పారు పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు గానీ సిబ్బందికి గానీ ఎటువంటి సమస్యలు ఉన్నా 7995095799 ఫోన్ నెంబరుకు వీడియో, ఆడియో ఫోటో మెసేజ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ తామంతా ప్రజా సేవ చేస్తున్నామని ఎవరైనా పోలీస్ స్టేషన్ కి వస్తే మర్యాదగా వ్యవహరించాలని అమర్యాదగా వ్యవహరించవద్దని అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విశాఖలో పనిచేయటం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. వైజాగ్ లో పని చెయ్యి డానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖతో తనకు అనుబంధం ఉందన్నారు. పెళ్లి అయ్యాక హనిమూన్ ఎక్కడ చేసుకోవాలి అని మాటలు వచ్చాయని అందరూ సిర్లో గ్యాంగ్ అన్నారని కానీ డబ్బులు లేకపోవడంతో అప్పుడు విశాఖ ని ఎంచుకున్నానన్నారు. హిల్ స్టేషన్ సముద్రం రెండు ఉన్న ప్లేస్ కి తీసుకొని వెళ్లాని నా భార్యకు కి మాట ఇచ్చానన్నారు. ఆ రకంగా తనకు విశాఖతో పరిచయం ఉందన్నారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జన్మదినాన్ని స్మరించుకుంటూ భారతదేశం జరుపుకుంటూ జాతీయ వైద్యుల దినోత్సవం రోజు బాధ్యతలు తీసుకోవడం ఒక వైద్యుడు గా చాలా సంతోషంగా ఉందన్నారు. విశాఖ నగరంలో నేను చాల ఎక్కి నుంచి మంచి అనుబంధం ఉందన్నారు. విధుల రీత్యా పలుమార్లు విశాఖ నగరానికి రావడం జరిగిందని తెలిపారు.

## బడుగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త :**

బడుగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెద్దపల్లిలో పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పెన్షన్లు 4వేలుగా ఇస్తానని మూడు నెలలు కలిపి మొత్తం 7వేల లబ్ధిదారులకు అందజేస్తామని తెలియజేశారు. వికలాంగులకు పదివేల రూపాయలు పెన్షన్లు అందజేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తారని తెలియజేశారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ మరో ఘోరం..బాలికపై అత్యాచారం

**విశాఖక్రైమ్, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో మరో ఘోరం జరిగింది. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్‌బాలిక అత్యాచారానికి గురైంది. ఎదురింట్లో ఉండే బాలిక తన ఇంట్లోకి వచ్చిన సమయంలో ఓ యువకుడు (18) అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. బాలిక ఎదురింట్లో నుంచి ఏడుస్తూ రావడాన్ని గమనించిన తల్లిదండ్రులు విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నార్త్ ఇంచార్జ్ ఏసీపీ రాంబాబు పీఎంపాలెం సీఐ రామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధిత బాలికను చికిత్స కోసం కేజీహెచ్ కు తరలించారు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితుడ్ని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు విషయంపై మహిళా పోలీసు స్టేషన్ (దిశ) ఏసీపీ వివేకానంద మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి నమోదయ్యే కేసుల్లో కొత్త నేర న్యాయ చట్టం ప్రకారం శిక్షలు పడతాయని తెలిపారు. పీఎం పాలెం పోలీస్‌స్టేషన్ లో నమోదైన కేసు ఘటన ఆదివారం జరగడంతో పాత చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దర్యాప్తు తొందరగా పూర్తిచేసి నిందితుడికి తగిన జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే అత్యాచార కేసుల్లో అనేక మందికి శిక్షలు పడేలా చేశామని మహిళలకు నిత్యం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 50 ఫిర్యాదులు

**విశాఖక్రైమ్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం వేదికకు 50 ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలోని జాయింట్ కమిషనర్ కే ఫక్కిరప్ప, ఏడిసిపి (అడ్మిన్) ఎంఆర్ కే రాజు నగర సబ్ డివిజన్ ఏసీపీలు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈకార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 50ఫిర్యాదులు వచ్చాయి పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ఏయు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తిరిగి విధుల్లోకి డా.లావణ్య

**విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త:**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా తిరిగి విధుల్లో డాక్టర్ లావణ్య చేరారు. గత వీసీ ప్రసాదరెడ్డి హయాంలో కక్షపూరితంగా డాక్టర్ లావణ్యను సస్పెన్షన్ చేశారు. ఆమెపై సస్పెన్షన్ వేటు సరికాదని ప్రభుత్వం మారడంతో దిద్దుబాటు చేశారు.సోమవారం ఏయూలో విధుల్లో చేరిన ఆమను అభినందనలు తెలిపిన సిబ్బంది విద్యార్థులు సీనియర్ ప్రొఫెసర్లు గాజువాక ఎమ్మెల్యే తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సతీమణి డాక్టర్ లావణ్య ఎన్నికల సమయంలో సెలవు లో ఉన్న ఆమె. విశ్వవిద్యాలయ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారంటూ కక్షపూరితంగా సస్పెండ్ అప్పటి ఏయూ వీసీ చేశారని ఆరోపించారు.

## ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ అన్నారు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో 49వ వార్డు వైఎస్ఆర్ నగర్‌లో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు మాట ఇచ్చిన ప్రకారం పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. ప్రజల జీవితాల్లో వెలుగులు చూడటమే నిజమైన సంక్షేమం అని పేర్కొన్నారు. ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా ఆరవై లక్షల మందికి పైగా ఒక వెయ్యి మందికి నలభై నాలుగు వేల ఎనిమిది కోట్ల రూపాయలు పంపిణీ చేసి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చరిత్ర సృష్టించారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకుగా నిలిచి మీ జీవితాల్లో మార్పులు తెస్తారని చెప్పారు. ప్రజల జీవనప్రమాణాలు మార్పే దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి వెల్లంకి భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అట్టహాసంగా పింఛన్లు పంపిణీ...





**నక్కపల్లి, జులై 01,, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేపట్టిన ఎన్టీఆర్ పింఛన్ పథకాన్ని గ్రామాల్లో అట్టహాసంగా టిడిపి ,జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు నిర్వహించారు .ఈ మేరకు ఉపమాకతో పాటు వేంపాడు ,డి ఎల్ పురం, పెద్దదీనార్ల ,గుడ్డి చెర్ల ,ఉద్దండపురం, వెదుళ్ళ పాలెం, బంగారమ్మపేట ,గుల్లిపాడు తదితర ప్రాంతాల్లో ఆయా సచివాలయ సిబ్బంది సమక్షంలో పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు ,మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు ,)వేంపాడు ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు, టిడిపి నాయకులు పల్లా రాంబాబు ,నాగరాజు ,బుజ్జి, కల్లేపల్లి వరహాల రాజు, వెంకటపతిరాజు అయినంపూడి రవిరాజు, శీను, రాజు, గింజల లక్ష్మణరావు, కొండ్రకాసులు, గింజల శ్రీనివాసరావు, ఏడిద సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ ,మెరుగు నాగేశ్వరరావు ,గోసల చిన్న తాతారావు ,గోసల శ్రీకాంత్ ,వెదుళ్ళ పాపారావు, గుల్లిపాడు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పండగే ..పండగ ఘనంగా పింఛన్లు.. పంపిణీ

**నక్కపల్లి, జులై 01 , ప్రభాతవార్త**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమం తో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. ఉదయం ఆరు గంటలకే టిడిపి జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పింఛన్లు పంపిణీ సంబంధించి పింఛన్దారుల ఇళ్లకు చేరుకొని అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఎండిఓ వి. శ్రీనివాసరావు ,ఏవో దెందుకూరు సీతారామరాజు, ఈవో ఆర్ డి సత్యనారాయణ తదితరుల సూచనల మేరకు సచివాలయ సిబ్బంది సమక్షంలో పంపిణీ చేశారు. కొద్ది సమయం సర్వర్లు ఇబ్బంది పెట్టినా సరిచేసి పింఛన్ దారులకు సొమ్మును అందజేశారు. పింఛన్దారులు సమక్షంలో కూటమినాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, మాజీ దేవస్థానం చైర్మన్ సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు ),మీగడ సత్యనారాయణమూర్తి, టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు అడ్దూరి లోవరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), కోసూరు నాని బాబు, పెద్దిరెడ్డి రమేష్, మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు ,సన్యాసిరావు, రాము, దేవవరపు లోవరాజు ,కొత్త శ్రీను, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## రహదారులు నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత:
### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



**పాడేరు, జులై 01, ప్రభాతవార్త**

రహదారుల నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. జిల్లాలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులపై గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పి వేయు, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమీక్షించారు. రంపచోడవరం,చింతూరు డివిజన్ల అధికారులతో వర్చువల్ విధానంలో సమావేశ మయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మంజూరు చేసిన పనులు ఎన్ని? ఎన్ని పనులు పూర్తి చేసారు ? ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, రంపచోడవరం పి ఓ సూరజ్ గనోరీ, చింతూరు పి. ఓ చైతన్య, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి. వి. ఆర్. ఎం రాజు, కె. వేణుగోపాల్, పంచాయతీ రాజ్ కొండయ్య పడాల్, పి. ఐ.యు 1 ఇ శ్రీనివాసరావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, డి. ఇఇ, ఎ ఇఇ తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్‌గా మత్స్యరాస విశ్వేశ్వర రాజు బాధ్యతల స్వీకరణ

**పాడేరు, జులై 01, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం నూతన కమిటీ చైర్మన్ గా పాడేరు మత్స్యరాస విశ్వేశ్వర రాజు భాధ్యతలు స్వీకరించారు .చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అధ్యక్షతన,కమిటీ చైర్పర్సన్, తాజా మాజీ ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ గా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు భాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే చైర్మన్ విశ్వేశ్వరరాజు కు మాజీ ఎమ్మెల్యేలు,ఆలయ సభ్యులు,గ్రామ పెద్దలు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు కమిటీని ప్రకటిస్తుండగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అభ్యంతరం చెప్పడంతో కొంత గందరగోళం నెలకొంది.అయితే ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాత్రం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పాతపాడేరుకు చెందిన కిల్లు కోటిబాబునాయుడును అధికారికంగా ప్రకటిస్తూ ఆలయంలో నుంచి ఎమ్మెల్యే ,చైర్మన్ విశ్వేశ్వర రాజు వెళ్ళిపోయారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎవరుంటే వారే కమిటీ వేసుకుంటూ వస్తున్నారని ఈ సాంప్రదాయం గత కొంత కాలంగా వస్తు ఉందని ఎమ్మెల్యే వర్గం చెబుతున్నారు.మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాత్రం ఆలయ కమిటీ చైర్మన్ అంగీకరిస్తామని ప్రధాన కార్యదర్శిని అంగీకరించమని అధికార పార్టీ కి ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ వ్యవహారం సి ఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్సులు బొర్రా నాగరాజు, కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు వెంకట రమేష్ నాయుడు,మాజీ సర్పంచ్ కిల్లు వెంకట రత్నం,పలాసి కృష్ణారావు, కె.గంగన్న పడాల్,ఈశ్వరమ్మ,కురుసా ఉమామహేశ్వరరావు, కురుసా పార్వతమ్మ, సల్ల రామకృష్ణ,ఆలయకమిటే సభ్యులు కొట్టగుల్లి రామారావు ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉద్యోగ సంఘ నాయకులు, వర్తక సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అయితే ఆలయ కమిటీ పూర్తి స్థాయిలో త్వరలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

## కూటమి పాలన తీరు - ఆంధ్ర ప్రజల్లో ఒకటే హుషారు



**భీమునిపట్నం జులై 01,ప్రభాతవార్త**

భీమునిపట్నం మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరి రెడ్డి చేతులమీదు తాళ్లవలస, రేఖవానిపాలెంలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ,సచివాలయ సిబ్బంది , గ్రామ నాయకులు పాల్గొన్నారు. అలాగే తాటితూరు పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం యస్సి సెల్ కార్యదర్శి (పంచాయతీ 12వ వార్డు సభ్యులు) పారుపల్లి సంతోష్ కుమార్ పెన్సన్ దారులకు అందించడం జరిగింది ఈ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ రెవెన్యూ అధికారి అనూష పాల్గోవడం జరిగింది

## ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**పాడేరు, జులై 01, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసారు. స్థానిక సంద్రుపుట్టు కాలనీలో సోమవారం చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసారు. పోతల కొండమ్మ అనే వృద్ధురాలుకు రూ.7 వేలు స్వాముల మణి కంఠ అనే దివ్యాంగునికి రూ. 6 వేలు పింఛను నగదు పంపిణీ చేసారు. పింఛను ఎంత వచ్చిందని లబ్ధిదారులను ప్రశించారు. రేషన్ అందుతోందా ? ఎన్ని కిలోలు బియ్యం ఇస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది, పిల్లలు ఎక్కడ ఉంటారని వృద్ధురాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. డి. ఏ, పి.డి. వి.మురళి, ఎం.పి.డి. ఓ, సాయి నవీన్, ఇ ఓ పి ఆర్ డి రమేష్, సచివాయలం సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో అవకతవకలకు తావు ఇవ్వవద్దు : ఎంపిపి కారం లక్ష్మి,సర్పంచ్ సరోజిని



**వి.ఆర్.పురం, జులై 01, ప్రభాతవార్త**

అర్హులైన లబ్ధిదారుల పింఛన్ల పంపిణీలో అవకతవకలకు తావులేకుండా, నూటికి నూరుశాతం మంది లబ్ధిదారులకు పింఛన్లను అందించాలని ఎంపిపి కారం లక్ష్మి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని లు సూచించారు. సోమవారం రామవరం, రేఖపల్లి గ్రామ పంచాయతీల్లో జరిగిన ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమాల్లో ఎంపిపి లక్ష్మి పాల్గొని,లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, కారం సుందరరామయ్య, తదితర నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పండగలా ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**పాడేరు, జులై 01, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆర్ధిక కష్టాలు చూసి రూ.3 వేల పింఛను రూ.4 వేలకు పెంపు చేయడమే కాకుండా గత మూడు నెలలు వెయ్యి అదనంగా చేర్చుతూ రూ.7 వేలు అందించడంతో పండగ వాతావరణం నెలకొంది. సోమవారం ఉదయం 6.00 గంటలకే పండవాతావరణంలో ప్రారంభమైన పింఛన్ల పంపిణీజిల్లాలో మొదటి రోజు 90.17 శాతం పంపిణీని పూర్తి చేసారు. రంపచోడవరం 96.96 శాతం, హుకుంపేట 96.71, కూనవరం 96.4, ఎటపాక 95.36, అరకువ్యాలీ 94.26, అడ్డతీగల 92.66, ముంచంగిపుట్టు 92.57, గంగవరం 91.62, డుంబ్రిగుడ 91.2, చింతపల్లి 91.00, చింతూరు 90.83, కొయ్యూరు 90.64, జి.మాడుగుల 90.51 అనంతగిరి 90.08, 2. వి.ఆర్ పురం 88.68, పాడేరు 87.85, మారేడు మిల్లి 87.59, పెదబయలు 86.45, రాజవొమ్మంగి 83.9, దేవీ పట్నం 83.1, వై.రామవరం 82.41, జికె. వీధి 80.63, మొత్తం 90.16 శాతం పింఛన్ల పంపిణీ జరిగింది

## రాష్ట్రంలో సంక్షేమ పాలన : టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు

**అరకులోయ, జులై 01, ప్రభాతవార్త**



అరకులోయ మండలం కొత్త బళ్ళుగుడ పంచాయితీ పరిధిలో సోమవారం టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణం లో జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయన్నారు. దీనిలో భాగంగా పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పండగ వాతావరణం లో అందజేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం ఏర్పడిందని, అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకులు కూటమి నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రాధిక, బిజెపి మండల నాయకుడు రాం చందర్ , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమం...



రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు తెల్లి పాక గ్రామంలో పంపిణీ చేశారు. కూటమి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో కొర్శ భద్రమ్మ జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర రావు, తెలుగు యువత నాయకులు నల జాల శ్రీకాంత్ ముప్పాళ్ళ వీర వెంకయ్య ,జనసేనా ఉపాధ్యక్షుడు మందా సుబ్రమణ్యం,బీజేపీ నాయకులు శ్యామ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరి వెంకన్న మానికాల వీర స్వామి,రెడ్డి రామకృష్ణ ,వీర్ల శ్రీకాంత్, హేమంత్, గుర్రం నిషాంత్, ,దుద్దుకూరి నాగు, ఎర్ర మహేశ్వర రావు, మద్దాజు శ్రీధర్, సతీష్, గొర్రుముచ్చి రాము,గొడ్ల శ్రీను,నూకల దివ్య,చింత నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు

## కొత్త సీపీ శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం





**విశాఖ క్రైమ్, జులై 01, ప్రభాతవార్త**

విశాఖ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు డా.శంఖబ్రాత బాగ్చి బిజీ బిజీగా పరిపాలన సాగించారు.. పోలీసు టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్.ఐ నుండి పై స్థాయి అధికారులు అందరితో మొదటి సారిగా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో సిపి అధికారులకు పలు విషయాలపై చర్చించి పలు విషయాలలో దిశా నిర్దేశం చేశారు, ముఖ్యముగా నగరం మీదుగా గంజాయి రవాణా పూర్తిగా నిర్వీర్యం అయ్యేలా డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాట్ల పై ,రవాణా అయ్యే వీలు గల స్టేషన్ల పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాట్లపై, డాగ్ స్క్వాడ్లను మరింత బలపరిచే దిశగా చర్చించారు. అదేవిధముగా నగరంలో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టేలా తగు కార్యాచరణపై చర్చించి నగర వ్యాప్తంగా ఓ వైపు అవగాహనా కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని ఆదేశించారు, యు. ఐ కేసులు తగ్గించే విధముగా చర్యలు తీసుకోవాలనీ, రౌడీ షీటర్స్ పై తెరచిన షీట్స్ ను పునసమీక్షించాలని తెలిపారు అదేవిధముగా పోక్సో కేసులలో ప్రమేయం ఉన్న వారిపై రౌడీ షీట్ తెరిచేలా తగు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నగరంలో క్రైమ్ రేట్ పూర్తిగా అదుపులో ఉండేలా పలు ఆదేశాలను జారీచేసిన సీపీ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ పై నగర ప్రజలకు మరింత అవగాహనా కలిగిస్తూ ఎల్.హెచ్.ఎం.ఎస్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు వెల్ఫేర్ పూర్తిగా అందాలని తెలిపారు, ప్రధానముగా పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఏ సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు తాను సిద్ధముగా ఉన్నానని తెలిపారు , సిపి ఉన్న సమావేశమందిరం వద్దకు కొందరు పోలీసు సిబ్బంది వచ్చి విన్నవించుకొన్న వారి సమస్యలను అధికారులతో మాట్లాడి, పరిష్కరించారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ కొన్ని వెల్ఫేర్ కార్యక్రమాలు అమలుపై కసరత్తు చేపట్టారు,నగర పోలీసు సిబ్బంది వెల్ఫేర్ కు పెద్దపీట వేస్తూ వారు ఎటువంటి అవినీతికి పాల్పడకుండా నగర ప్రజల భద్రత మరియు శ్రేయస్సు కొరకు 24/7 విధులు నిర్వహించేలా చేయడం తమ బాధ్యత అని అధికారులకు ఈ సందర్భముగా తెలియజేశారు.7995095799 నెంబరును సద్వినియోగం చేసుకుంటూ ప్రజలతో పాటుగా నగర పోలీసు శాఖ సిబ్బంది తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నగర సిపి తో పాటుగా, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్. కే.ఫక్కిరప్ప, డి.సి.పి-2 ఎం.సత్తిబాబు , డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకట రత్నం , నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పింఛనుదారులకు పంపిన సందేశాన్ని వినిపించిన అధికారులు



**నక్కపల్లి, జులై 01 , ప్రభాతవార్త**

మండలం లోని రాజయ్యపేట గ్రామ సచివాలయ సిబ్బంది పరివేక్షణలో పెన్షన్ దారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపించిన సందేశాన్ని పింఛనుదారులకు చదివి వినిపించారు. అనంతరం రాజయ్యపేట, బోయపాడు గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని పెన్షన్ దారులకి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిక్కి అప్పలనర్స, జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, ఐ టి డి పి సభ్యులు మడదా రాంబాబు, బొంది బాబురావు, ఐటీడీపీ ఇంచార్జ్ కారే తాతజీ, మైలపల్లి మహేష్ బాబు, దైలపల్లి శ్రీను, రమణ, బొంది బాబురావు, వాసపల్లి రాము, పిక్కి చిన్నారి, పిక్కి కిరణ్, మైలపల్లి ప్రసాద్, బొందలపు అప్పలరాజు, మాజీ సర్పంచ్ పిక్కి సత్యారావు, ఎరిపల్లి బంగారి, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ




**ముంచంగి పుట్టు జులై 01, ప్రభాతవార్త**

సీతరామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం ఏనుగురై పంచాయితీలలో గాదెలాబూరుగు, నడుమూరు ఏనుగురై, కొండపడ, జంగంసరియా గ్రామంలో పింఛన్ లబ్దిదారులను సచివాలయం సిబ్బందితో కలసి వనభాసింగి సర్పంచ్ వి.లక్ష్మణ్, క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని బాబు,జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ ముకుంద్ పడల్, బూత్ ఇన్చార్జి గబుడు తిరుపతిరావు,మఠం ప్రమోద్ పడల్ లివారి ఆధ్వర్యాన పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ ముంచంగిపుట్ మండలం వనాభాసింగి సర్పంచ్ వి లక్ష్మణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు,గ్రామ ప్రజలు,యువత పాల్గొన్నారు.

## 69వ వార్డ్ లో పింఛన్లు పంపిణీ

**గాజువాక, జులై 01, ప్రభాతవార్త**



జీవీఎంసీ 69 వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడి, వార్డు పెద్దలు నావణా సింహాచలం , నావాణా అప్పారావు , పెట్లీ అర్జున రావు,విరితి భవాని శంకర్ ,బల్లంకి అప్పారావు , కొన హరి,కెజిఆర్ యువసేన సభ్యులు,సచివాలయంసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పుట్టినరోజు వేడుకలు

**గూడెంకొత్తవీధి జులై 01, ప్రభాతవార్త**

పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పుట్టినరోజు వేడుకలను జీకేవీధిలో ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ మనసున్న మంచి మనిషి పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేవుడు, అల్లూరి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్,పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, ఎంపీటీసీలు పూజరిపాకలు పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాడంగిలో పెన్షన్ పంపిణీ



బాడంగి, జూలై 1 ప్రభాతవార్త :
మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే బేబినాయన చేతుల మీదుగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కండి రమేష్, ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు, అంబటి తవిటినాయుడు, గుణుపూరు స్వామినాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వేడుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్

భోగాపురం, జూలై 1 ప్రభాతవార్త :



మండలంలోని సవరవిల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం వేడుకగా జరిగింది. భోగాపురం ఎమ్మెల్యే లోకం మాధవి, కర్రోతు బంగార్రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేతలు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి పెన్షన్ ఇవ్వడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ యా నేతలతో పాటు టీడీపీ, జనసేన కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి నుంచి పిల్లలని రక్షించుకోండి :ఎంపిపి



కొత్తవలస, జూలై 1 ప్రభాతవార్త :
సచివాలయంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో జూలై 1 నుంచి ఆగస్టు 30 వరకు జరిగే అతిసార నివారణ కార్యక్రమాన్ని కొత్తవలస మండల పరిషత్ అధ్యక్షుడు నీలంశెట్టి గోపమ్మ, సర్పంచ్ పులిబంటి రాము లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఐదు సంవత్సరాల వరకు నీళ్ల విరోచనాలు ఆవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశు మరణాలు జరగకుండా చూడాలన్నారు. ఎ.ఎన్.ఎం, ఆశవర్కర్, అంగన్వాడీ వర్కర్స్ ఇంటింటికి వస్తారని, ఐదు సంవత్సరాల పిల్లల్లో ఎవరికైనా నీళ్ల విరోచనాలు అయితే ఓఆర్ఎస్, జింకు మాత్రలు ఇస్తారని తెలిపారు. ఆగస్టు 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎస్ జగదాంబ, ఈవో నరసింహరావు, హెచ్.వి పద్మావతి, ఎస.ఈశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎస్.ఎన్.ఎం భవానీ, ఆశ వర్కర్ వరలక్ష్మి తదితరులు కూడా పాల్గొన్నారు.

# పండుగలా పింఛన్ల పంపిణీ : మంత్రి సంధ్యారాణి

సాలూరు, జూలై 1 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలోని 21వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధా ్యరాణి చేతుల మీదుగా ఈ కార ్యక్రమం జరిగింది. లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి పింఛన్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం అక్కడికి చేరుకున్న మంత్రి సంధ్యారాణికి వార్డు ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె టీడీపీ శ్రేణులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తరువాత అర్హులైన వృద్దులకు పింఛన్ ఏడు వేల రూపాయలు స్వయంగా మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్‌లో భాగంగా పెన్షన్ నాలుగు వేలకు పెంచుతూ రాష్ట్రవ్యాప్తంగా 65,18,396 మంది లబ్దిదారులకు రూ.4.408 కోట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందించడం దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, బందాపు సీతమ్మ, వైదేహి, సతీష్, గంగరాజు తదితరులు కూడా ఈ కార ్యక్రమంలో పాల్గొనా ్నరు.

# పెన్షన్ల పంపిణీలో గిరిజన సర్పంచ్‌కు అవమానం



శృంగవరపుకోట, జూలై 1 ప్రభాతవార్త
పెన్షన్లు పంపిణీలో మండలంలోని మూలబొడ్డవర గిరిజన పంచాయతీ సర్పంచ్ దేవాపురపు మీనకు అవమానం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం బొడ్డవర పంచాయతీకు సంబంధించి పెన్షన్లు కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోమవారం ముందుగా పంచాయతీలోని అమ్మపాలెం గ్రామంలో ఉదయం ఆరు గంటలకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నప్పటికీ ముందుగా వేరొక వ్యక్తులతో పింఛన్లు పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె వాపోయారు. సచివాలయ సిబ్బందిని బెదిరించి ఇతర వ్యక్తులతో పెన్షన్ల పంపిణీ చేయడం ఎంతవరకు న్యాయమని ఆమె ప్రశ్నించారు. ఒక గిరిజన మహిళా సర్పంచ్ అయినందున తనను చిన్నచూపు చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధికారులకు జిల్లా కలెక్టర్‌కు ఈ విషయం తెలియజేస్తానని పేర్కొన్నారు.

# వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలి

దత్తిరాజేరు, జూలై 1 ప్రభాతవార్త :



రోగాలు దరిచేరకుండా ఉండాలం టే ఇంటిని పరిశుభ్రంగా ఉంచు కోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సతీష్‌కుమార్ సూచించారు. మండల కేంద్రమైన దత్తిరాజేరు గ్రామంలో మలేరియా వ్యతిరేక మాసోత్స వం కార్యక్రమాన్ని సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పరిశుభ్రమైన మంచినీటిని వేడి చేసి చల్లార్చిన తరువాత తాగాలని మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు భోజనం తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. వైద్యాధికారి సతీష్ మాట్లాడుతూ బలమైన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఒకరి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ళ

కొత్తవలస, జూలై 1 ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి చేతుల మీదుగా జరిగింది.ఈ సందర్భంగా నేతలు, ప్రజా ప్రతినిధులు చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. అనంతరం గ్రామ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఇంటింటికి వెళ్ళి పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. పింఛన్లు ఒకేసారి పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆమె అన్నారు.కొత్తవలస మండల తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వేడుకగా పింఛన్లు పంపిణీ

రామభద్రపురం, జూలై 1 ప్రభాతవార్త :



మండలంలోని ఆరికతోట, కొట్టక్కి గ్రామాల్లో ఎన్టీర్ భరోసా పింఛన్ల కార్యక్రమం వేడుకగా జరిగింది. ఎమ్మెల్యే బేబినాయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు వృద్దులకు ఏడు వేలు చొప్పున కొత్త పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు.ఇచ్చిన హామీని అమలు చేసి నిరుపేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండలాధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, టీడీపీ నాయకులు చంద్రరావు, స్వామినాయుడు, కనిమెరక శంకరరావు, కర్రోతు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళా వెంకట్రావు జన్మదిన వేడుకలు

చీపురుపల్లి, జూలై 1 ప్రభాతవార్త :



మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు జన్మదినాన్ని పురస్కరించుకుని చీపురుపల్లిలోని ఎం.డి.ఒ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ పార్టీ, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కళావెంకటరావు చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. మిఠాయిలను పంచుకుని ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరా ంధ్రా విద్యార్ధి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ మాజీ మంత్రి కిమిడి కళా వెంక ట్రావు ఉత్తరాంధ్ర జిల్లాలు గర్వించదగ్గ మహానేత అని కొనియాడారు. ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేసే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే కళా వెంకటరావుకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా చీపురుపల్లి మండలం గొల్లల ములగాంలో తెలుగుదేశం పార్టీనాయకులు జి.సన్యాసప్పలనాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి కళా వెంకట్రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా పింఛన్లు పంపిణీ

బలిజిపేట, జూలై 1 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకు ప్రారంభించి నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి పింఛన్ పంపిణీ చేశారు. మండల పరిధిలో 90 శాతం మేరకు పింఛన్లను పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి రమేష్‌నాయుడు తెలిపారు. కాగా పెద్దింపేట సచివాలయ పరిధిలో పెన్షన్లు పంపిణీ జరుగుతున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర పింఛన్ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ జరుగుతున్న తీరుపై హర్షం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బందితోపాటు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ

కురుపాం, జూలై 1 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో టీడీపీ నాయకుల సమక్షంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. సోమవారం కురుపాం మండలం కురుపాం పంచాయతీ మంతినవలసలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర ్బంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లను ప్రభుత్వం పెంచిందని అన్నారు. వృద్దులకు ఒకేసారి వేయి రూపాయలు పెంచి ప్రతి నెల నాలుగు వేల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పారావు, చంద్రశేఖర్ చేతన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపిపి రమణమూర్తి, అరకు పార్లమెంటు ఎస్టి సెల్ అద్యక్షుడు కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - మంత్రి సంధ్యారాణి

మక్కువ, జూలై 1 ప్రభాతవార్త :




ఎన్నికల హామీలలో ఒకటైన పింఛన్ పెంపుపై అన్న మాట ప్రకారం ఒకటో తేదీన ఏడు వేల రూపాయలు ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని గిరిజన, స్త్రీ,శిశు శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. తన స్వగ్రామమైన కవిరిపల్లిలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పింఛన్ల మొత్తాన్ని పెంచే విషయంలో గత ప్రభుత్వం నాన్చుడి ధోరణి అవలంబించిందని విమర్శించారు. కానీ పింఛన్ల మొత్తాన్ని ఒకేసారి మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయలు పెంచడం అనేది చంద్రబాబునాయుడు అవ్వ తాతలకు ఇచ్చే వరమని అన్నారు. వికలాంగులకు మూడు వేల నుంచి ఆరు వేల రూపాయలకు, దీర్ఘకాలిక రోగాలు వారికి ఐదు వేల నుంచి పది వేల రూపాలు, మంచానికి పరిమితమైన రోగులకు పది వేల నుంచి 15 వేల రూపాయల వరకూ పెంచిన ఘనత చంద్రబాబునాయుడిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.వేణుగోపాల్, మండల టీడీపీ నాయకులు, ఎంపిడిఒ దేవకుమార్, తహశీల్దార్ ఆనంద్‌కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటుతో గెలిపించారు....

## మాట మీద నిలబడతా... -కిమిడి కళా వెంకట్రావు

చీపురుపల్లి, జూలై 1 ప్రభాతవార్త :



అమూల్యమైన ఓటుతో తిరుగులేని మెజారిటీనీ అందించి గెలిపించినందుకు మాటమీద నిలబడి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చీపురుపలి ్ల ఎమ్మెల్యే కిమిడి వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం చీపురుపల్లిలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కళా వెంకట్రావు జన్మదిన కార్యక్రమంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. కాగా కళా వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గద్దెబాబూరావు, కె.త్రిమూర్తులరాజు, రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# పెంచిన పింఛన్లు పంపిణీతో అవ్వతాతలు ఆనందం

## ఎంటీఆర్ భరోసాతో పెన్షన్లు



బొబ్బిలి, జూలై1ప్రభాతవార్త
కొత్తప్రభుత్వం ఇచ్చినహామీలను ఒక్కటొక్కటి నెరవేర్చడంతో ప్రజలలో ఆనందోత్సా హాలు వెల్లువిరుస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా 281713మందికి పించన్ల పంపిణీ చేయవలసి ఉంది శతశాతం సాధనంకు అదికార్లు సిబ్బంది ఫించను దారునివెంట వెంటాడి మరి శతశాతం సాధనతో అందరి కృషితో ప్రభుత్వ హామీ నెరవేర బోతుంది. 250రూ:తీసుకొన్న ఒకవ్యక్తి ఒకే సారి 4వేలు తీసుకోవడంతో వారి ఆనందంకు అవదులు లేకున్నాయి.నేడు జిల్లాలో 281713 పించన్లు పంపినీచేయాలి దీనిని 90శాతం పూర్తిచేయడంతో అధికార్లు ప్రజాప్రతినిధులు ఊపిరి పీల్చుకొన్నారు.నేడు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) నియోజకవర్గంలో పించన్లుపంపిణీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈలా పించన్లు పంపిణీ నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాహాయాంలో కంటే తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దతో ఇంటి వద్దకే పించన్లు పంపిణీ చేసి ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకొన్నారు.మున్సిపాలిటీలో95శాతం పంపిణీజరిగినందుకు ఎమ్మెల్యే బేబినాయనతోపాటు ప్రతీ కార్యకర్త, అధికార్లు అనదికార్లు ప్రత్యేక శ్రద్దతీసుకొనుటుచేత ఈ మహత్తర కార్యాన్ని అవలీలగా చేయగలిగామని అన్నారు.ఎంపిడిఓ రవికుమార్, ఇఒఆర్‌డి అల్లు బాస్కరారావు, మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి, తన సిబ్బంది , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అవ్వాతాతల జీవితాల్లో వెలుగు నింపిన చంద్రబాబు



గరివిడి, జూలై 1 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ పైకం పెంచి అవ్వాతాతాల బతుకుల్లో వెలుగు నింపారని గరివిడి మండల మాజీ అధ్యక్షుడు పైల బలరాం అన్నారు. మండలంలోని ఐతంవలస, చిన ఐతంవలస గ్రామాల్లో పింఛన్ల కార్యక్రమాల్లో పాల్గొన్న బలరాం మాట్లాడుతూ ఒకేసారి ఏడు వేల పించన్ ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమ న్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు పాలాబిషేకం చేసి అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో దేశం నాయకులు దిండి రమేష్, మీసాల సూరప్పడు, బోర బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా నడిపేన పేటలో టీడీపీ నాయకులు యజ్జిపురపు సత్యం ఆధ్వర్యంలో పించన్లు పంపిణీ జరిగింది. అలాగే అర్తమూరు, రేగిటి ఆగ్రహం, కొండపాలెం, పంచాయతీల్లో మహంతి రమణమూర్తి, సారిపాక సరేష్, గొట్టిముక్కల సత్తిరాజు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చినగుడిపాల పాలకేంద్రం అధ్యక్షులుగా కోట

వేపాడ, జూలై 1 ప్రభాతవార్త :



మండలంలోని చినగుడిపాల పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడుగా కోట అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వేపాడ బీసీసీ సూపర్‌వైజర్ ఎం.నాయుడుబాబు సోమవారం తెలిపారు. ఏడు సంవత్సరాలుగా ఈ పాల సొసైటీకి అధ్యక్ష ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిదారులంతా సమావేశమై ఇరువర్గాలు ఏకాభిప్రాయానికి వచ్చి అధ్యక్షుడిని ఎన్నుకోవడం శుభ పరిణామమన్నారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సాలూరు బ్రాంచ్ (00914), మెయిన్ రోడ్డు, సాలూరు, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్

**స్వాధీనత ప్రకటన** (రూల్ 8(1))(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సాలూరు బ్రాంచ్ (కోడ్-00914)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు): 1. శ్రీ ఉప్పల సోమ శేఖరరావు,** తండ్రి : లేటు వెంకట సీతారామయ్య, డి.నెం.17-76, మేడారి వీధి, కొలకొట్ల వీధి దగ్గర, సాలూరు, విజయనగరం - 535591. **2. శ్రీమతి ఉప్పల సూర్య కుమారి,** భర్త : ఉప్పల సోమ శేఖరరావు, డి.నెం.17-76, మేడారి వీధి, కొలకొట్ల వీధి దగ్గర, సాలూరు, విజయనగరం - 535591 **(ఖాతా నెం.లు: HYP: 11370900778, GECL-39413770790)** వారు **తేది.29-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.13,55,590/-** (అక్షరాల పదమూడు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) + **తేది.30-03-2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 12-04-2024న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్థిని **తేది.26-06-2024న నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.29-03-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.13,55,590/-** (అక్షరాల పదమూడు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల తొంభై రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సాలూరు బ్రాంచ్ (కోడ్ - 00914)** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా, సాలూరు, సాలూరు ఎస్ఆర్ఓ, సాలూరు మున్సిపాలిటీ, కొత్త వార్డు నెం.23, పాత వార్డు నెం.9, ఎస్.నెం.159/2 పార్ట్, కొత్త డి.నెం.17-3-98, పాత డి.నెం.17-76 లోని 89.33 చ॥గ॥లు (73.99 + 10.00 చ॥గ॥లు) లేదా 74.69 చ॥మీ॥లలో నిర్మించిన క్రింది అంతస్తు నందు 659 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో గల నివాస భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.1245/1999, తేది.16.06.1999 ప్రకారం శ్రీమతి ఉప్పల సూర్య కుమారి, భర్త. వి. సోమ శేఖరరావు గారి పేరున కలదు. **79.33 చ॥గ॥లకు హద్దులు : తూర్పు** : యడ్ల చిన్నం నాయుడు గారి ఉమ్మడి గోడ, **దక్షిణం** : బవిన్ బాలాజీ రావు గారి ఇల్లు, **పడమర** : పేర్ల సోమేశ్వరరావు గారి ఇల్లు, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు. **10.00 చ॥గ॥లకు హద్దులు : తూర్పు** : పిల్లి సోములు గారి స్థలంలో యడ్ల రాములు గారు నిర్మించిన ఇల్లు, **దక్షిణం** : మున్సిపల్ రోడ్డు, **పడమర** : పేర్ల విశ్వేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం** : పిల్లి సోములు గారికి చెందిన స్థలం.

తేది : 26-06-2024
ప్రదేశం : సాలూరు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సాలూరు బ్రాంచ్

# అట్టహాసంగా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

రణస్థలం, జూలై 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండలంలో సోమవారం అట్టహాసంగా జరిగింది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఉదయం 6గంటలకే గ్రామాలకు చేరుకొని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లను అందజేశారు. ప్రభుత్వం ఏర్పడి తొలిసారి అధిక మొత్తంలో పింఛన్లు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

### జెఆర్‌పురంలో

మండల కేంద్రం జెఆర్‌పురంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల లబ్ధిదారులంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తన్న పింఛన్ల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎంపీపీ డీజీఎం ఆనందరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్ రామారావు, విఆర్‌ఓ లుకలాపు అప్పలనాయుడు, నాయకులు దెయ్యం శ్రీనివాసరావు, దెయ్యం ఉదయ్, దన్నాన రాజేంద్ర, దన్నాన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### కొండములగాంలో

మండలంలోని కొండములగాంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి తొలివిడతగా లబ్ధిదారులకు రూ.7వేలు పింఛన్ అందజేస్తుందన్నారు. అలాగే ప్రతీనెలా రూ.4వేలు చొప్పున లబ్ధిదారులకు పింఛన్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దన్నాన సత్తిబాబు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### కోష్టలో

మండలంలోని కోష్ట, పల్లెపేట, పైడిపేట, దువ్వానిపేట గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను తెదేపా సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇచ్చిన హామీకి కట్టుబడి పింఛన్లను అందజేసిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పిషిణి అసిరినాయుడు, నాయకులు పైడి అప్పడుదొర, పిషిణి లక్ష్మణరావు, పిషిణి హరికృష్ణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లు పంపిణీ

సంతకవిటి, జూలై 1 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుకున్నట్టు మూడు నెలలకి 1000 రూపాయలు చొప్పున కొత్త పెన్షన్ 4000 పెంపు మొత్తం కలిపి 7000 పెన్షన్‌దారులకు సోమవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండలంలో రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ పెన్షన్‌దారులకు పెన ్షన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈరోజంతా పండగ వాతావరణం నెలకొందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భానుబాబు, రఘుబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు. సోమన్నపేట గ్రామంలో సోమవారం పెన్షన్‌దారులందరూ పెన్షన్ ఒక్కసారి 7వేలు అందుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు పాలాభిషేకం చేయడం జరిగింది.

# పండగలా పింఛను పంపిణీ : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూలై 1 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కష్టాలు చూసి రూ.3వేల పింఛను రూ.4వేలకు పెంపుదల చేయడం కాకుండా గత మూడు నెలలుగా వెయ్యి అదనంగా చేర్చుతూ రూ.7వలే అందించడంతో పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకే ఇంటి వద్దకే పెన్షన్ కార్యక్రమాన్ని మెట్టెక్కివలసలో చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు వేలుకు ఐదు సంవత్సరాల్లో అందించారని, నేడు ముఖ్యమంత్రి ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4వేలు రూపాయలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని అన్నారు. ఇక నుంచి అవ్వతాతలు బ్యాంకుల చుట్టూ గాని, సచివాలయం చుట్టూ గాని తిరగనవసరం లేదని అన్నారు. నేరుగా మీ ఇంటి వద్దకే సచివాలయం సిబ్బంది పంపిణీ చేస్తారని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందని వివరించారు. టీడీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ప్రజల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. అనంతరం కొర్లకోట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తొగరం గ్రామంలో మండల పార్టీ నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కనుగులవలస గ్రామంలో సర్పంచ్ నూకరాజు పింఛన్లు పంపిణీ చేశారు. బొబ్బిలిపేట గ్రామంలో సర్పంచ్ గొండు రమణమూర్తి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చీమలవలస గ్రామంలో సర్పంచ్ సనపల చెల్లమ్మనాయుడు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. వంజంగి గ్రామంలో ఎండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పింఛన్లు కార్యక్రమం చేపట్టారు. అక్కివరం, తోటాడ గ్రామంలో బెండి రాము, బుడుమూరు సీతారం, తాండ్ర హరి ఆధ్వర్యంలో పింఛన్ల కార్యక్రమం సచివాలయంలో చేపట్టారు. కొత్తవలస పంచాయతీలో గురుగుబెల్లి మోహనరావు ఆధ్వర్యంలో పింఛన్ల కార్యక్రమం చేపట్టారు. కె.మునగవలస గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు బగాది రామినాయుడు ఆధ్వర్యంలో పింఛన్ల కార్యక్రమం చేపట్టారు. పురపాలక సంఘంలో మాజీ సర్పంచ్ చైర్‌పర ్సన్ తమ్మినేని గీత ఆధ్వర్యంలో 13వ వార్డులో పింఛన్ల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, సనపల ఢిల్లీశ్వరరావు, అప్పలనాయుడు, నాగళ్ల మురళి, సంపదరావు మురళీరావు, మొదలవలస రమేష్, బత్తుల బుజ్జి, శెట్టి పద్మ, దానమ్మ, సూర్యం, ఎడ్ల బాలకృష్ణ, చిట్టివలస లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా పింఛన్ల పంపిణీ

ఇచ్ఛాపురం, జూలై 1 ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగలా సాగింది. మూడు నెలలకు గాను వెయ్యి రూపాయలు చొప్పున నాలుగు వేలు పింఛనుతో కలిపి 7వేల రూపాయలు, దివ్యాంగులకు 6వేల రూపాయలు పింఛన్లు పంపిణీ చేశారు. కేశుపురం, సన్యాసిపుట్టుగ గ్రామాల్లో ఎమ్మెల్యే బెందాళం అశోక్ సతీమణి బెందాళం నీలోత్పల పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు పాల్గొన్నారు. 9వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ బత్తిన కృష్ణయ్య ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. జనసేన నాయకులు దాసరి రాజు, తెలుకల శ్రీనివాస్‌సాహులు సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వార్డు సెక్రటరీ ప్రవల్లిక ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్, ప్రసాద్ ఆచారి పాల్గొన్నారు. బెల్లుపడ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కొండ శంకర్‌రెడ్డి, ఆశి చిరంజీవులురెడ్డి, గిన్ని చిన్నారెడ్డి, గిరీష్, సత్యం, తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు. 21వ వార్డులో తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, కాళ్ల జయదేవ్ యాదవ్‌లు ఫించన్లు పంపిణీ చేశారు. మండలం బొడ్డఖాళి గ్రామంలో బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, సుశీల, బచ్చు మోహనరావు, అప్పన్నరెడ్డి, వెంకటరావు, శ్రీను, లెనిన్‌ల ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ జరిగింది. 22వ వార్డులో కౌన్సిలర్ కాళ్ల దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాంతికుమారి, కనకరత్నం, జ్యోతి, సురేఖ, సుమిత్ర పాల్గొన్నారు. ఈదుపురంలో సర్పంచ్ నర్తు ప్రసాద్, పింఛన్లు పంపిణీ చేశారు. 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ నాగరాజుపాత్రో పింఛన్లు పంపిణీ చేశారు. పలాస ఆర్డీఓ భరత్‌నాయక్, బాలకృష్ణాపురం, భిర్లంగి, బొడ్డబడ, మశాఖపురంలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలించారు. 7, 8 వార్డులలో రంగాల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. 11వవార్డులో కౌన్సిలర్ ఆశి లీలారాణి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఊరు వాడ పెన్షన్ పండుగ

కంచిలి, జూలై 1 ప్రభాతవార్త



కంచిలి మండలంలో గ్రామ గ్రామాన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండగలా జరిగింది. ఎన్నికల ముందు కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి కలిసి ప్రకటించిన నాయకులు ఇచ్చిన హామీల ప్రకారంగా అధికారం చేపట్టిన వెంటనే హామీలు ప్రకారం సామాజిక పెన్షన్ 7000, వికలాంగుల పెన్షన్ 6000, వేకువజామున 5.30 గంటలకే పెన్షన్ పంపిణీ చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అయితే రాష్ట్రంలో కొంత మంది వాలంటీర్లు అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకురాజీనామా చేయడంతో వాలంటీర్లు లేకుండా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరగదని, వైకాపా నాయకులు పేర్కొన్నారు. అయితే అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈసారి పెన్షన్ పంపిణీ కార్యక్రమం పట్టుబట్టి ఎలాగైనా ఇంటింటికి అందించాలనే ఉద్దేశ్యంతో అధికారులు సహకారంతో వేకువజాము నుండే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టి సాయంత్రానికి అనుకున్న విధంగా సాధించారు. గొల్లకంచిలి గ్రామంలో బంగారు కురయ్య, శ్రీరాంపురం గ్రామంలో మాదిన రామారావు, కంచిలిలో జగదీష్ పట్నాయక్, మకరాంపురం పంచాయతీలో తమరాల శోభన్‌బాబు, పురుషోత్తపురం పంచాయతీలో పైల పురుషోత్తమరరెడ్డి, డిజిపురంలో పూర్ణ సాహు, తలతంపరలో మ్రిపాటి పూర్ణ, జాడుపూడిలో పిలక చిన్నబాబు, తదితరులు లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. పద్మతుల గ్రామంలో కంచిలి మండల కార్యదర్శి రామారావు చేతుల మీదుగా పెన ్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్రాయి కురయ్య, మద్దిల భాస్కరరావు, మురళీమోహన్ పట్నాయక్, వూన రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ ఒక పండుగ వాతావరణం కనిపిస్తోంది : ఎమ్మెల్యే గౌతు శిరీష

శ్రీకాకుళం, జూలై 1 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పలాస నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. తొలుత పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వార్డులలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే గౌతు శిరీష పింఛన్లు పంపిణీ చేశారు. వజ్రపుకొత్తూరు మండలం చినవంక, గునుపల్లి, పలాస రూరల్ మండలం గురుదాసుపురం, మందస మండలం మందస మేజర్ పంచాయతీ మరియు దున్నూరు గ్రామాలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, అధికారులు, తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. సీఎం చంద్రబాబు చిత్రపటానికి దున్నూరు గ్రామంలో లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు 7వేల రూపాయలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరి కళ్లల్లో ఇవాళ ఆనందం కనిపిస్తోందని అన్నారు. 35 రూపాయల నుంచి 4వేల వరకు పింఛన్లు తీసుకెళ్లింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. గత ప్రభుత్వంలో అర్హత లేకుండా చాలా మంది పింఛను తీసుకున్నారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను అందుతుందని శిరీష తెలిపారు.

# చిగిలిపల్లిలో సొంత ఖర్చుతో పొందూరు గొడగల కాలనీకు త్రాగునీరు

పొందూరు, జూలై 1 ప్రభాతవార్త



ప్రతి మనిషి జీవించాలంటే కనీస అవసరాలలో ముఖ్యమైన జీవనాధారం నీరు. ఈ నీటి కోసం పొందూరులోని కొన్ని కాలనీలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. ఈ సమస్యను గత ప్రభుత్వ పెద్దలకు అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసినా నీటి కష్టాలు తీరకపోవడంతో కొత్తగా ఏర్పడిన టీడీపీ ప్రభుత్వ మండల నాయకులు చిగిలిపల్లి రామ్మోహన్‌కు పొందూరు వాసులు విన్నవించుకోవడంతో ఆయన చొరవ తీసుకుని కూన రవికుమార్‌ని సంప్రదించి మీకు సమస్య తీరుస్తానని మాట ఇవ్వడంతో మాట ప్రకారం సోమవారం కూన రవికుమార్ ఆధ్వర్యంలో చిగిలిపల్లిలో తన సొంత ఖర్చులతో కాలనీ వాసులకు నీటి సమస్య తీర్చడంతో పొందూరు కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

# పోలీస్‌స్టేషన్‌లో చట్టాలపై అవగాహన సదస్సు

సంతకవిటి, జూలై 1 ప్రభాతవార్త



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ఎస్సై అప్పుడు బ్రిటిష్ వారు పెట్టిన చట్టాల్ని కొన్ని నిలిపి వేసి ఇప్పుడు కొత్తగా వచ్చిన చట్టాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈచట్టం అనేది ఈ రోజు నుంచి అమల్లోకి వస్తుందని ఎస్సై ఎస్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే జయక్రిష్ణ

సీతంపేట,జూలై 1 ప్రభాతవార్త



పార్టీలకు అతీతంగా ఎన్‌డిఏ ప్రభుత్వం అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు.ఎన్‌డిఏ ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పెన్షన్‌లను ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ పంపిణి చేసారు.సోమవారం మండలంలోని పెద్దూరు పంచాయతీ పరిధిలోని వలగెడ్డ గ్రామంలో అవ్వ,తాతలకు,వికలాంగులకు ఫించన్‌లను పంపిణి చేసారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో పెన్షన్‌ను ఏడాదికి అరకొరగా పెంచిందన్నారు.కానీ ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే ఏప్రిల్,మే,జూన్ నెలలకు కలిపి రూ.7వేలు ఫించన్‌ను అందించామన్నారు.అర్హులైన వారందరికి రూ.4వేల ఫించన్‌ను అందిస్తున్న ఘణత ఎన్‌డిఏ ప్రభుత్వానిదని అన్నారు.అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను తూచతప్పకుండా అమలుచేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో గీతాంజలి,టిడిపి నాయకులు హెచ్ ప్రసాద్,ఐటిడిపి కోఆర్డినేటర్ పవన్,మాజీ సర్పంచ్ దుర్గారావు,కుమార్,రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# వైటీసిలో జాబ్‌మేళా..

సీతంపేట,జూలై 1 ప్రభాతవార్త



ఐటిడిఎ పరిధిలోని వైటీసి కేంద్రంలో మినీ జాబ్‌మేళా నిర్వహించారు.ఐటిడిఎ పీవో ఆదేశాల మేరకు సోమవారం స్థానిక వైటీసి కేంద్రంలో నిర్వహించిన జాబ్‌మేళాకు 69మంది నిరుద్యోగులు హాజరుకాగా వీరిలో 44మందిని ఎంపిక చేసారు.ఈ జాబ్‌మేళాలో జిఎంఆర్ రక్షా సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని ఎంపిక చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ప్లేస్‌మెంట్స్ ఇన్‌చార్జ్ హనుమంతురావు,ఐటిడిఎ ఏపీవో వెంకటగణేష్,వైటీసి మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 14వినతులు

సీతంపేట,జూలై 1 ప్రభాతవార్త



స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఏపీవో వెంకటగణేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి 14వినతులు వచ్చాయి.సవరభాషా వాలంటీర్‌లను రెన్యువల్ చేయాలని భాషా వాలంటీర్‌లు కోరారు.గూడగుడ్డి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని బిడ్డిక ఆనందరావు కోరారు.పవర్‌టిల్లర్ మంజూరు చేయాలని కూరంగి రామారావు కోరారు.ఉన్నత చదువులు చదుకునేందుకు ఆర్థికసహాయం అందజేయాలని ఆరికజ్యోతి కోరారు.ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతు గిరిజనులు ప్రజాపరిష్కార కార్యక్రమాన్ని ఆశ్రయించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీవో వెంకటగణేష్,డిడి అన్నదొర,స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్‌దయానంద్ పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం వార్త



# వంశధార కాలువలో పూడికతీత పనులకు భూమిపూజ

సంతబొమ్మాళి, జూలై 1 ప్రభాతవార్త



సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలో రైతులకు సాగునీరు అందించేందుకు కాలువలో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక 13 ఎల్ కాలువ గుర్రపుడెక్కతో నిండిపోయి సాగునీటి ప్రవహానికి అడ్డంకిగా మారింది. ఈ విషయం పలువురు రైతులు స్థానిక నాయకులు దృష్టిలో పెట్టగా మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. మంత్రి స్పందిస్తూ వెంటనే కాలువ పూడిక తీత పనులు జరిపించాలని ఆదేశించారు. ఈ మేరకు స్థానిక నాయకులు పొక్లయిన్ తెప్పించి కాలువ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూచెట్టి కాంతారావు, అల్లు రమేష్, చల్ల జగ్గారావు, పప్పు కృష్ణారావు, పేరిశెట్టి దశరథరావు, సాదు గణపతి, కల్లాడ శివ, అల్లు భాస్కరరావు, పలువురు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంజీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'ఫ్రీజర్ బాక్స్' కోసం ట్రస్ట్‌కు ఆర్థికసాయం

కొత్తూరు, జూలై 1 ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పుట్టినరోజు సందర్భంగా కొత్తూరు మండలం ఓంద్రుజోల గ్రామానికి చెందిన తెలుగుదేశం నేత సోమవారం బామిడి రాజు ప్రజల అవసరార్థం మరణించిన వారి కోసం బాడీ ఫ్రీజర్ నిమిత్తం తన సొంత నిధులను కొత్తూరుకు చెందిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్‌కు రూ.50వేల రూపాయలు నగదును ఆర్థిక సాయం కింద అందించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల్లో ఒకరైన సంతోష్‌కుమార్ సంత్రో మాట్లాడుతూ ట్రస్ట్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాల పట్ల విశ్వాసంతో సమాజ సేవ చేయాలన్న సంకల్పం ఉన్న బామిడి రాజును ట్రస్ట్ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. సేవా కార్యక్రమాలు చేయాలన్న సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరూ బామిడి రాజును ఆదర్శంగా తీసుకుని స్పందించాలని కోరారు. మరణించిన వారి కోసం ఆయా కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ట్రస్ట్ సభ్యులు మరో ప్రకటనలో కోరారు. కార్యక్రమంలో మెట్టూరు బిట్ 3 సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు, బామిడి సుందరరావు, నిమ్మగడ్డ కోటేశ్వరరావు, నారాయణ, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి చంద్రబాబునాయుడు : మాజీ మంత్రి కోండ్రు

రేగిడి, జూలై 1 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని మాజీ మంత్రి రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళీమోహన్ కొనియాడారు. సోమవారం రేగిడి మండలం కాగితాపల్లి, ఉనుకూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వెంటనే వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడంతో పాటు మూడు వేలు అదనంగా ఇవ్వడం హర్షనీయమని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం గతంలో రెండు వందలు ఉన్న సామాజిక పెన్షన్‌ను చంద్రబాబునాయుడు వెయ్యి రూపాయలకు, తర్వాత రెండు వేలకు పెన్షన్ పెంచారన్నారు. నేడు మూడు వేలు ఉన్న పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచి పేదల బంధువుగా నిలిచారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. రాబోవు రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. మండలంలో గ్రామాల్లో సమస్యలు గుర్తించి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి మాజీ వైస్ చైర్మన్ దూబ ధర్మారావు, మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్‌కుమార్, కడగల నాగరాజు, దుప్పలపూడి శ్రీనివాసరావు, గురువాన నారాయణరావు, పొట్నూరు లక్ష్మణరావు, నరేంద్రనాయుడు, ఎంపీడీఓ శ్యామలకుమారి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పలాస మెయిన్ బ్రాంచ్ (కోడ్ : 01006), పలాస, శ్రీకాకుళం జిల్లా.

**స్వాధీనత నోటీసు** (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస మెయిన్ బ్రాంచ్ (కోడ్ : 01006), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ క్రాంతి కమ్యూనికేషన్, ప్రొప్రయిటర్ : శ్రీ సీపాన గోవింద రావు, తండ్రి. వెంకన్న**, డి.నెం.1-432, మెయిన్ రోడ్డు, పూండి ఆర్ ఎస్, గోవిందపురం, వజ్రపుకొత్తూరు, శ్రీకాకుళం జిల్లా. **2) మెస్సర్స్ క్రాంతి కమ్యూనికేషన్, ప్రొప్రయిటర్ : శ్రీ సీపాన గోవింద రావు, తండ్రి. వెంకన్న**, షాప్ కమ్ రెసిడెన్షియల్ బిల్డింగ్, డి.నెం.1-756 (పాత డి.నెం.1-182), పూండి ఆర్ ఎస్, గోవిందపురం గ్రామం మరియు పంచాయితీ, 1వ వార్డు, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా **(Account No : MC-OD-SBF-SBI Asset Backed LOA-36113952694)** వారు **తేది.01.04.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.5,74,554/- (అక్షరాల ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఐదు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.02.04.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.03.04.2024 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.26.06.2024** న దిగువ పేర్కొన్న ఆస్తులను **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.01.04.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.5,74,554/- (అక్షరాల ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఐదు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.02.04.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస మెయిన్ బ్రాంచ్ (కోడ్ : 01006), శ్రీకాకుళం జిల్లా** వారి చార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**భాగం-1 :** బ్యాంకుకు హైపోథికేటెడ్ చేయబడిన అన్ని నిల్వలు మరియు రావలసిన బకాయిలు.

**భాగం-2**
**స్థిరాస్తి వివరములు**

శ్రీకాకుళం జిల్లా, వజ్రపు కొత్తూరు మండలం, కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్, పూండి ఆర్ ఎస్, గోవిందపురం గ్రామం మరియు పంచాయితీ, 1వ వార్డు, సర్వే నెం॥.10/2 & 10/3, అసెస్‌మెంట్ నెం.411 (కొత్త), పాత అసెస్‌మెంట్ నెం.296, ఇప్పటికే ఉన్న ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ షాప్ కమ్ నివాసయోగ్యమైన భవనం డి.నెం.1-756 (పాత డి.నెం.1-182) లోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1252.5 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 1080 చ॥అ॥లు మరియు ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ బాత్‌రూమ్ ప్లింత్ ఏరియా 150 చ॥అ॥లు మరియు 58 చ॥అ॥లుతో ప్రహరీ గోడ, స్థలం విస్తీర్ణం 208.33 చ॥గ॥లు లేదా 174.197 చ॥మీ॥లులోని నిర్మించబడిన భవనం **రిజిష్టర్డ్ విభజన డీడ్ నెం.645/1997, తేది.18.03.1997** ప్రకారం **శ్రీ సీపాన గోవింద రావు, తండ్రి. వెంకన్న గారి** పేరున కలదు. **ఆస్తి హద్దులు : తూర్పు :** నౌపడ - కవిటి రోడ్డు యొక్క మార్జిన్ రోడ్డు, **పడమర :** గనియ బండ ట్యాంక్, **దక్షిణం :** చల్లా జగన్నాధం గారి ఆర్‌సిసి ఇల్లు, **ఉత్తరం :** జామి భారతి గారి స్థలం.

తేది : 26.06.2024
ప్రదేశం : పలాస

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పలాస బ్రాంచ్

2-7pg10exHMNWJQE.qxd:2-7pg10exHMNWJQE.qxd 1/1/02 8:08 AM Page 1



# వరల్డ్‌కప్ ఆఫ్ ది టోర్నీగా 12మంది

## అత్యధికంగా భారత్ నుండి ఆరుగురికి స్థానం

### అఫ్ఘానిస్థాన్ నుండి ముగ్గురు ఎంపిక



**ఢిల్లీ:** ఇటీవల దిగ్విజయంగా ముగిసిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రటించింది. ఈ ఎడిషన్‌లో వివిధ దేశాలకు చెందిన జట్లు నుండి టీ 20 వలర్డ్ కప్ టోర్నీలో ప్రతిభ కనపరచిన మొత్తం 12 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఇందులో అత్యధికంగా టీమిండియాకు చెందిన ఆరుగురు ప్లేయర్లు ఉండటం విశేషం. తర్వాత ఆఫ్గనిస్థాన్ జట్టు నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఇంకా వెస్టిండీస్, ఆస్ట్రేలియా,దక్షిణాఫ్రికా నుండి ఒక్కొక్కరు ఉన్నారు. టీమిండియా నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్య, అక్షర పటేల్, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్‌కు టోర్నీ ఆఫ్ ది టీమ్‌లో స్థానం దక్కిందిన వీరితో పాటు రషీద్ ఖాన్, ఫజల్లా ఫరూకీ, అన్రీచ్ నోకియా, మార్కస్ స్టోయినిస్, నికోలస్ పూరన్, రహ్మనుల్లా గుర్బాజ్ ఉన్నారు. కాగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ టోర్నీలో అదరగొట్టాడు. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ టోర్నీలో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 157.70 స్ట్రైక్ రేట్‌తో 257 పరుగులు చేశాడు. అందేలో 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా సూపర్-8లో ఆస్ట్రేలియాపై ఆడిన మ్యాచ్‌లో 41 బంతల్లో 92 పరుగులతో ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలెట్‌గా నిలిచింది. టిమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఫైనల్ మ్యాచ్‌లో ఏకంగా హీరో అయ్యాడు. ఈ టోర్నీలో ఆల్ రౌండర్‌గా తన పాత్ర అద్భుతంగా పోషించాడు. 144 పరుగులు బాదాడు. అంతే కాకుండా బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ టోర్నీలో 100+పరుగులు, 10+వికెట్లు తీసిన ఏకైక భారత్ ప్లేయర్‌గా పాంద్య నిలిచాడు. అలాగే ఆఫ్గనిస్థాన్ ప్లేయర్ రహనుల్లా గుర్బాజ్ ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆఫ్గనిస్థాన్‌కు శుభారంభాలు అందిసూన మంచి స్కోర్లు నమోదు చేశాడు. ఆఫ్గన్ ఆడిన 8 మ్యాచ్‌ల్లో 281 పరుగులు చేసి టాప్‌లో నిలిచాడు. వెస్టిండీస్‌కు చెందిన నికోలస్ పూరన్ ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు తమ జట్టు సెమీస్‌కు చేరకపోయినా, గ్రూప్ దశలో పూరన్ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. ఈ టోర్నీలో 228 పరుగులతో రాణించాడు. ఆఫ్గనిస్థాన్‌పై 98 పరుగులు ఇన్నింగ్నే ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా ఉంది. భారత్ కు చెందిన మిస్టర్ 360 ప్లేయర్ సూర్య కుమార్ యాదవ్ టీమిండియాకు మిడిలార్డర్‌లో కీలకంగా మారాడు. ఈ టోర్నీలో 199 పరుగులతో రాణించాడు. ముఖ్యంగా సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 47 పరుగుల ఇన్నింగ్స్ జట్టుకు ఎంతో ఉపయోగపడింది. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ బ్యాట్, బంతితో ఆకట్టుకున్నాడు. ఏకంగా 164 స్ట్రైక్ రేట్‌తో 169 పరుగులు చేశాడు. ఇటు బౌలింగ్ లోనూ స్టోయినిస్ తన మార్క్ చూపించాడు. బంతితో రాణిస్తూ 10 వికెట్లు పడగొట్టాడు. భారత్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ కీలకమైన మ్యాచ్‌ల్లో జట్టును ఆదుకున్నాడు. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 3 వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టిన అక్షర్, ఫైనల్‌లో జట్టు ఆపదలో ఉన్నప్పుడు బ్యాటింగ్‌కు దిగాడు. ఈ మ్యాచ్‌లో 47 పరుగులు బాది జట్టు మంచి స్కోర్ సాధించడంలో కీలకమయ్యాడు. మొత్తంగా 92 పరుగులు, 9 వికెట్లు పడగొట్టాడు. ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నేతృత్వంలోని జట్టు ఈ టోర్నీలో అద్భుతాలు సృష్టించింది. కెప్టెన్సీలో ఆకట్టుకున్న రషీద్ బౌలర్‌గానూ తన కర్తవ్యం నిర్వర్తించాడు. ఈ టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. టీమిండియా ఛాంపియన్‌గా నిలవడంలో జస్ప్రిత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. జట్టుకు అవసరమైనప్పుడల్లా నేనున్నా అంటూ బ్రేక్ ఇచ్చాడు. ఈ టోర్నీలో 4.17 ఎకనమీతో బౌలింగ్ చేసి 5 వికెట్లు నేలకూల్చాడు. దీంతో బుమ్రాకు మ్యాన్ ఆఫ్ టోర్నీ అవాడ్డు దక్కింది. భారత్‌కు చెందిన మరో పేసర్ గన్ అర్షదీప్ సింగ్ టీమిండియా తరపున ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. 7.16 ఎకనమీతో 17 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇక ఆఫ్గనిస్థాన్ బౌర్ ఫజల్లా ఫరూకీ టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా అర్షదీప్‌తో సమానంగా నిలిచాడు. ఫరూకీ ఈ టోర్నీలో 17 వికెట్లు పడగొట్టి ఆఫ్గనిస్థాన్ విజయాల్లో కీలకంగా మారాడు.

## రాయల్ ఛాలెంజర్స్ కోచ్‌గా దినేశ్ కార్తిక్



**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 కోసం తమ జట్టులోన మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తిక్‌ను రాయల్ ఛాలెంజర్స్ జట్టు బ్యాటింగ్ కోచ్‌గాను, మెంటార్‌గా నియమిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది. "మా కీపర్‌కు మళ్లీ జట్టులోకి స్వాగతం. దినేశ్‌ను ఇప్పటి నుండి కొత్త రోలలో చూడబోతున్నారు. క్రికెట్ నుండి మనిషిని దూరం చేయవచ్చు కానీ, మనిషి నుండి క్రికెట్‌ను కాదు. మా జట్టు బ్యాటింగ్ కోచ్, మెంటార్‌గా ఎంపికయ్యాడు. అతడు మా జట్టులో 12వ మెంబర్ష్ అని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం పేర్కొంది. కాగా దినేశ్ కార్తిక్ 2024 ఐపీఎల్ సీజన్‌లోనే ఆటకు రిటైర్మెంట్ ప్రకటించాడు.

## 6 నుండి జింబాబ్వేతో టి 20 సిరీస్

### టీమిండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసిన వారం రోజుల్లోనే టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కోసం భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వే పర్యటించనుంది. జింబాబ్వే క్రికెట్ జట్టుతో తలపడే టీమిండియాకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వ్యవహారించనున్నాడు. ఈ నెల 6వ తేదీ నుండి ఈ పర్యటన మొదలు కానుంది. జింబాబ్వేలోని హరారే వేదికగా ఈ నెల 6, 7, 10, 13, 14 తేదీల్లో ఆ దేశ జట్టుతో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీరిస్ కోసం సీనియర్లు హార్థిక్ పాండ్య, సూర్య కుమార్ యాదవ్, రుషిబ్ పంత్, అక్షర్ పటేల్‌కు విశ్రాంతి కల్పిస్తూ టీమిండియా జట్టు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో వారిని జింబాబ్వేతో తలపడే భారత్ జట్టులో పరిగణలోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో సీనియర్ల గైర్హాజరీతో శుభమన్ గిల్ టీమిండియా కెప్టెన్‌గా వ్యవహారించనున్నాడు. ఇక వరల్డ్ కప్ ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్లలోని రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్ ఈ సిరీస్‌కు ఎంపికయ్యారు. వరల్డ్ కప్ జట్టులోని సభ్యులు యశస్వి జైస్వాల్, శివమ్ దూబే, సంజు శాంసన్ కూడా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే క్తొగా జట్టులోకి వచ్చారు.

## భారత్ చేతికి టెస్ట్ ట్రోఫీ

### 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చిత్తు




**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. బెంగుళూరులోని చెపాక్ వేదికగా జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో చివరి రోజు సోమవారం దక్షిణాఫ్రికా విధించిన 37 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని భారత్ మహిళల జట్టు వికెట్ నష్టపోకుండా ఛేదింది. షెఫాలీ వర్మ 24 పరుగులు, సతీష్ 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచ మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి కంగా 603 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారత్ బ్యాటర్లలో షపాలీ వర్మ 205 పరులుగులతో డబుల్ సెంచరీ చేసి చెలరగగా, స్మృతి మంధాన 146 పరుగులు, రిచా ఘోష్ 86 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం దక్షిణాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకు ఆలౌట్ కావడంతో పాలోన్ గండం దాటలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహ్ రాణా 8 వికెట్లతో దెబ్బతీసింది. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో సునే లూస్ 109 పరుగులు, వోల్వార్ట్ 109 పరుగులుతో సెంచరీలు చేసి రాణించారు. భారత్ బౌలర్లలో దీప్తీ శర్మ, గైక్వాడ్, రాణా తలా రెండు వికెట్లు పడగొట్టగా, షఫాలీ వర్మ, హర్మాన్ ప్రీత్ కౌర్ తలా వికెట్ సాధించారు. ఈ క్రమంలో ఫాలో ఆడిన సఫారీలు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ స్వల్ప 37 పరుగుల లక్ష్యాన్ని ఊదిపడేసిన భారత్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో 10 వికెట్లతో సత్తా చాటిన స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

## అథ్లెటిక్స్ ఛాపియన్‌లో..

## స్వర్ణాలతో మురిసిన తెలుగు రాష్ట్రాలు

**ఢిల్లీ:** జాతీయ సీనియర్ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు తెలంగాణకు ఒక స్వర్ణం, ఆంధ్రప్రదేశ్‌కు ఒక స్వర్ణం, ఒక రజతం లభించాయి. హర్యానాలోని పంచ్‌కులాలో జరిగిన మహిళల విభాగంలో ఏడు క్రీడాంశాలైన 100 మీటర్ల హర్డిల్స్, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్లు, లాంగ్‌జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల సమాహారమైన హ ఎప్టాథ్లాన్‌లో తెలంగాణ క్రీడాకారిణి అగసార నందిని పసిడి పతకాన్ని దక్కించుకుంది. నందిని ఓవరాల్‌గా 5,806 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది.

మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో అంతర్జాతీయ అథ్లెట్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యర్రాజి జ్యోతి 100 మీటర్లు హర్డిల్స్ ఫైనల్ రేసును 13.06 సెకన్లలో ముగించి విజేతగా నిలిచింది. పురుషుల 200 మీటర్ల విభాగంలో ఆంధ్రప్రదేవ్‌కు చెందిన నలుబోతు షణ్ముగ శ్రీనివాస్ రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్లోన షణ్ముగ 20.95 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్తానాన్ని పొందాడు.

## మహీంద్రా అమ్మకాలు రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జులై 1:** దేశీయ దిగ్గజ వాహన తయారీ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ జూన్ 2024లో అమ్మకాల పరంగా బలమైన వృద్ధిని సాధించినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మొత్తం దాని వాహన అమ్మకాలు ఈ నెలలో 69,397 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇది ఎగు మతులతో సహా 11% వృద్ధిని సాధించింది. ముఖ్యంగా వీటిలో ఎస్‌యువి వాహనాల కొనుగోలుకు వినియోగదారులు ఆసక్తి చూపించ దంతో దేశీయ మార్కెట్లో ఈ విభాగంలో 40,022 వాహనాలను విక్రయించారు. అంటే ఇది దాదాపు 23%వృద్ధి చెందింది. అదే మొత్తంగా ఎగుమతులతో కలిపి చూసుకుంటే ఈ విభాగంలో 40,644 వాహనాలను విక్రయించారు. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, ఆటోమోటివ్ డివిజన్ ప్రెసిడెంట్ వీజయ్ నక్రా మాట్లా డుతూ, జూన్ చాలా ముఖ్యమైన నెల. గత యేడాది ఇదేనెలతో పోలిస్తే అమ్మకాలు 11% వృద్ధి చెందాయి. త్వరగా అన్ని కొత్త మోడల్‌లను వినియోగదారుల అభిరుచులకు అను గుణంగా విడుదల చేయడా నికి సిద్ధంగా ఉన్నాము. దేశంలో పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో అప్పటి వరకు కొత్త సాంకేతికతతో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని పలు మోడళ్లను తీసుకొస్తామనిచెప్పారు. ఇదిలా ఉండగా, అంతకుముందు మహీంద్రా గ్రూప్ ఎండి, సిఇఒ అనీష్ షా మాట్లాడుతూ, కంపెనీ తన ఎలక్ట్రిక్ వెహికిల్ ఆర్మ్ మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ లిస్టింగ్ కోసం 2030 టైమ్‌ఫ్రైమ్‌ను పరిశీలి స్తోందని చెప్పారు.

## తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**న్యూఢిల్లీ, జులై 1:** వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు ఊరటనిస్తూ చమురు మార్కెట్ కంపెనీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాయి. 19 కిలోల సిలిండర్ ధర గరిష్టంగా రూ.32 వరకు తగ్గింది. ఢిల్లీలో ప్రస్తుత ధర రూ.1,646కు దిగి వచ్చింది. కొత్త ధరలు సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ప్రధాన నగరాల్లో వాణిజ్య సిలిండర్ కొత్త ధరలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ లో రూ.1,872, విజయవాడలో రూ.1,832, విశాఖపట్నంలో రూ.1,704, ముంబైలో రూ.1,598, కోల్‌కతాలోరూ.1,756, చెన్నైలో రూ.1,809, బెంగళూరులో రూ.1,724, తిరువనంతపురం రూ.1,676గా ఉన్నాయి. కొన్ని నెలలుగా వాణిజ్య సిలిండర్ ధర తగ్గుతూ వస్తున్న విషయం విదితమే. జూన్ 19 కిలోల సిలిండర్ ధరను రూ.69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అధిక నిర్వహణ వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు సహా ఇతర వ్యాపారులకు దీంతో ఊరట



లభిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు, డిమాండ్-సరఫరా, పన్ను విధానాల ఆధారంగా గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతీ నెలా సవరిస్తుంటారు. తాజా తగ్గింపునకు గల కారణాలను మాత్రం కంపెనీలు ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్లో స్థిరత్వం కారణంగానే ధరలు దిగొస్తున్నాయని నిపుణులు విశ్లేషించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహవినియోగ సిలిండర్ ధరలను మాత్రం కంపెనీలు సవరించలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.855, విజయవాడలో రూ.844, విశాఖపట్నంలో రూ.811గా ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 112 పాయిం ట్లు పెరిగి 24, 123 పాయింట్ల వద్ద నిలివగా, బిఎస్ఇ సెన్సెక్స్ 443 పాయింట్లు పెరిగి 79,476 పాయింట్ల వద్ద నిలిచింది. డెరివేటివ్ మార్కెట్‌లో సుమారు 3.3 లక్షల లాంగ్ కాంట్రాక్ట్‌లు నమోదయ్యాయి. దాంతో మార్కెట్లు ఆల్‌టైమ్ హై చేరుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎఫ్ఐఐ, ఇతర పెద్ద ఇన్వెస్టరులన మార్కెట్లు మరింత పెరిగాక గరిష్టాల వద్ద అమ్మకాలకు సిద్ధమవుతారని చెబుతున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. టెక్ మహీంద్రా, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, టైటాన్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి కంపెనీల స్టాక్‌లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్‌బ్యాంకు, సన్‌ఫార్మా, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, డాక్టర్ రెడ్డీస్, ఒఎన్‌జిసి, హిండాల్కో, రిలయన్స్, సిప్లా వంటి కంపెనీల షేర్లు నష్టా ల్లోకి జారుకున్నాయి.

## సిల్వాన్ ఫైబోర్డ్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 1:** దేశీయ స్టాక్ మార్కెట్లో సిల్వాన్ ఫైబోర్డ్ కంపెనీ ఐపిఒకు వచ్చింది. కంపెనీ ఐపిఒ షేర్లు 20శాతం ప్రీమియం ధరతో ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇలో రూ.66 వద్ద మార్కెట్‌లో బంపర్ లిస్టింగ్ నమోదు చేశాయి. అలాగే లిస్టింగ్ జరిగిన కొద్దిసేపటికే కంపెనీ షేర్లు ఇంట్రాడేలో అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. వాస్తవా నికి కంపెనీ ఒక్కో షేరును గరిష్టంగా రూ.55 ధర వద్ద ఇష్యూ చేసింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 24 నుంచి జూన్ 26 వరకు తెరిచి ఉంచ బడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.28.05 కోట్లను సమీకరించింది. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత సిల్వాన్ ఫైబోర్డ్ షేర్లు దాదాపు 5శాతం పెరిగి రూ.69.20కి చేరుకున్నాయి. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తానినన కంపెనీ వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని నిర్ణయించిం ది. అలాగే ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 84.11 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇతర కేటగిరీలు 75.42శాతం సబ్‌స్క్రైబ్ అయ్యా యి. పెట్టుబడిదారుల కోసంలాట్ పరిమాణాన్ని కంపెనీ 2వేల షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1.10 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.